సామిల్ గత వారంపత్రికల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 15, పేజీలు : 12 వెల : 6.50

## ప్రపంచానికి 'మార్‌బర్గ్' వైరస్ ముప్పు

9లో

## పార్లమెంటు ఉభయ సభలు నెలరోజులు వాయిదా



మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు

# బడ్జెట్‌లో 20% అధికం

### 350 కి.మీ కొత్త రైల్వేలైన్ల ఏర్పాటు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రైల్వే ప్రాజెక్టుల కోసం గత బడ్జెట్‌లో కంటే తాజా ఆర్థిక ప్రణాళికలో 20శాతం అధికంగా నిధులు కేటాయించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.2004 నుంచి 2014 వరకు యుపిఏ హయంలో ఏపీలో 58 కిలో మీటర్లు మాత్రమే కొత్త రైల్వే లైన్లు వేసినట్లు తెలిపారు.మోడీ ప్రభుత్వ హయంలో 350కిలో మీటర్లు కొత్త లైన్లు వేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో రైల్వే విభాగానికి బడ్జెట్‌లోరూ.8600కోట్లు కేటాయించారని తెలిపారు. మచిలీపట్టణం వరకు పొడిగించిన ధర్మవరం - విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడలో జెండా ఊపి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. విజయవాడ విమానాశ్రయం మాదిరిగా రైల్వేస్టేషన్‌ను కూడా అభివృద్ధి చేస్తామన్నారు.డీపీఆర్ సిద్ధమయ్యాక పనులు చేపడతామని తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో కొత్త లైన్లు,విద్యుదీకరణ, ట్రిప్లింగ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. హైదారాబాద్ రైళ్ళలో వచ్చే ఏపీ ప్రజల సౌకర్యం కోసం నగరశివారుల్లోని చర్లపల్లి వద్ద న్యూ రైల్వే టెర్మినల్ కడతామన్నారు.విజయవాడ- హుబ్బళీ ఎక్స్‌ప్రెస్ నర్సాపురం వరకు, విజయవాడ-షిర్డీ ఎక్స్‌ప్రెస్ మచిలీపట్టణం వరకు,విశాఖ - కాచిగూడ రైలు మహబూబ్‌నగర్ వరకు,విశాఖ- విజయవాడ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు వరకు,నంద్యాల - కడప ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంట వరకు పొడిగిస్తామని తెలిపారు.సికింద్రాబాద్- తిరుపతి మధ్య త్వరలో వందేభారత్ రైలు వచ్చే అవకాశం ఉందన్నారు.రైల్వే వ్యవస్థలో ఆధునీత.ప్రయాణికులకు విశేష సదుపాయాల దిశలో రైల్వేస్ అడుగులు వేస్తుందన్నారు.అత్యంత ఆధునీకంగా పర్యాటక ఆకర్షణీయంగా విజయవాడ రైల్వే స్టేషన్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ రైల్వే రంగాన్ని పూర్తి ప్రాధాన్యత నివ్వడంతో పాటుగా అందుబాటులో ప్రయాణ రుసుము తీసుకుని వస్తున్నారన్నారు.వందేభారత్ ప్రధాని కలల పంటగా భావించాలన్నారు.విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ మేనేజర్ శివేంద్ర మోహన్ తదితరలు పాల్గొన్నారు.

# ఇక ప్రత్యేక పోలీసు స్టేషన్లు

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల్లో పర్యాటకులకు.భక్తులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను సంస్కరిస్తున్నామని తెలిపారు.ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 20కిపైగా ట్రాఫిక్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసారన్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందిరాకుండా సదుపాయాలు సహా భద్రత కల్పించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.20లోకేషన్లు గుర్తించి అక్కడ కియోస్క్‌లను స్థాపించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20కిపైగా టూరిస్ట్ పోలీసు స్టేషన్‌లను సీఎం జగన్ ప్రారంభించారు.తన మజిలీ కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో పర్యాటక జెండాను ఊపి ప్రారంభించారు.బీచ్‌లున్న చోట బీచ్‌పోలీ సింగ్‌ను తీర్చిదిద్దేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వ్యవస్థకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.పర్యాటకుల భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. పర్యాటక ప్రదేశాల్లో పర్యాటక పోలీసు స్టేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. విశాఖపట్టణం.విజయవాడ తదితర నగరాల్లో ఏర్పాటు చేసిన పోలీసు బూత్‌లను, ద్విచక్రవాహనాలు.పెట్రోలింగ్ వాహనాలను సీఎం జగన్ ఇదే సందర్భంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్లు,జిల్లా కలెక్టర్లు.ఎస్పీలతో సీఎం సమీక్షను నిర్వహించారు.సీఎం జగన్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇతరరాష్ట్రాల దృష్టిని ఆకర్షిస్తున్నాయన్నారు.మన రాష్ట్రంలో మరో మంచి సంస్కరణగా తెస్తున్న మంచి కార్యక్రమంగా పర్యాటక పోలీసు వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు. 20లోకేషనుల్లో ఈ కియోస్క్‌లన్ని పోలీసు స్టేషన్ అనుసంధానమై ఉంటాయన్నారు.ప్రతి కియోస్క్‌లోను దాదాపు ఆరుగురు సిబ్బంది రెండు షిఫ్ట్‌ల్లో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ తెలిపారు.దాదాపు ఆరుగురు సిబ్బంది ప్రతి రెండు షిఫ్ట్‌లలో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ వివరించారు.కియోస్క్‌లను ఎస్‌ఐ, ఎఎస్‌ఐ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారన్నారు. పోలీసుశాఖలో చేస్తున్న వాటిలో పర్యాటక పోలీసు స్టేషన్ కుడా గొప్ప సంస్కరణగా నిలబడుతుందన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసు కొచ్చా మన్నారు.18దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు ≫2



మంగళవారం వర్చువల్ విధానంలో పర్యాటక పోలీసు స్టేషన్లు జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఎం జగన్

పర్యాటక,ఆధ్యాత్మిక ప్రాంతాల్లో ఏర్పాటు

20సేషన్లు వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

మహిళా భద్రతకు ప్రాధాన్యం

### ఎయిర్‌బస్ నుంచి టాటాసన్స్

# 250 విమానాల కొనుగోలు

### ప్రాథమిక ఒప్పందంపై సంతకాలు

**బెంగళూరు,ఫిబ్రవరి 14:** టాటాల అధీనంలోని ఎయిర్ ఇండియా ఫ్రాన్స్ కేంద్రంగా ఉన్న విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌తో 250 విమానాల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది. టాటాసన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ మంగళవారం ఈ ఒప్పందం వివరాలుప్రకటించారు. వీటిలో 40 పెద్ద బాడీ ఎ350 విమానాలు, 210 చిన్న ఎయిర్‌బస్ విమానాలను కొనుగోలు చేయనున్నట్లు ఎయిర్‌బస్ ప్రకటించింది. ఎయిర్‌బస్‌తో మాకు మంచి సంబంధాలున్నాయని, ఈరోజే టాటాసన్స్ ఎయిర్‌బస్‌నుంచి 250 విమానాలు కొనుగోలుకు ప్రాథమిక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఈ ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎయిర్బస్‌సిఇఒ గ్యూల్యూమ్ ఫౌరీలు ఈ భాగస్వామ్య ఒప్పందంలో పాల్గొన్నారు. గత ఏడాదిజనవరిలోనే టాటాగ్రూప్ 18వేల కోట్లకు ఎయిర్‌ఇండియాను కొనుగోలు చేసింది. ఈక్రమంలోనే విస్తరణ ప్రణాళిక కింద విహాన్‌పేరిత ఎయిర్‌ఇండియావిస్తరణ ప్రణాళికను ప్రకటించింది. వచ్చే ఐదేళ్లలో తన మార్కెట్ వాటాను 30శాతానికి పెంచుకోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా గత నవంబరులోనే టాటా గ్రూప్ విస్తారా విమానసంస్థను విలీనం చేస్తున్నటు ప్రకటించింది. సింగపూర్‌ఎయిర్‌లైన్స్ వాటాను మొత్తం విలీనంచేసుకుంది. దీనితోఎయిర్‌ఇండియా అతిపెద్ద అంతర్జాతీయ విమానయానసంస్థగా నిలిచింది. అలాగే దేశంలో రెండో అతిపెద్ద క్యారియర్‌గా అవతరించింది. కాగా ఈకార్యక్రమంలో చంద్రశేఖరన్‌మాట్లాడుతూ వైడ్ బాడీ విమానాలను 16 గంటలకుపైగా ప్రయాణాలకు వినియోగించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వరంగానికి చెందిన ఎయిర్‌ఇండియాను కొనుగోలుచేసిన టాటాసన్స్ మొత్తం 470 విమానాలు కొనుగోలుచేయాలని నిర్ణయించిందన్నారు. ముందు ఎయిర్బస్‌కు తాజాగా ఆర్డర్ ఇచ్చింది.మిగిలిన విమానాలను అమెరికా సంస్థ బోయింగ్‌నుంచి కొనుగోలు చేసే అవకాశంఉంది. 17ఏళ్ల తర్వాత ఎయిరిం ≫2






### అతడిని గంటలోపే

# అరెస్టు చేశాం

### అంధయువతి హత్యకేసుపై రాష్ట్రహోంమంత్రి తానేటి వనిత

### రాజకీయం చేస్తున్న విపక్షం

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సున్నిత పరిస్థితులను సృష్టించేందుకు విపక్షం కుయుక్తులు పన్నుతూ, విష ప్రచారం చేస్తుందని ఏపీ హోంశాఖా మంత్రి తానేటి వనిత వ్యాఖ్యానించారు.తాడేపల్లిలో అంధయువతిని హత్య చేసిన ఘటన దురదృష్టకరమన్నారు.ఈ ఘటనకు బాధ్యుడైన యువకుడు మద్యం మత్తులో దుశ్చర్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారన్నారు. అతన్ని ఘటన జరిగిన గంటలోపే పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.అయితే ఇందుకు భిన్నంగా విపక్షం దుష్ప్రచారం సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులు పూర్తి అదుపులో ఉన్నాయన్నారు. మహిళకు వ్యతిరేకంగా జరిగే నేరాలను ప్రభుత్వం ఏమాత్రం క్షమించలేదన్నారు. మహిళలకు ఇబ్బందులు ≫2

# ఎబివి డిస్మిస్‌కు 'నో'

### ఆయనపై ఇతర చర్యలకు యుపిఎస్సీ అనుమతి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏపీ మాజీ ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుపై చర్యలకు యుపిఎస్సీ అనుమతిని ఇచ్చింది.ఆయనను డిస్మస్ చేయాలనే ప్రతిపాదనకు నో చెప్పింది. ఆయన అవసరాన్ని బట్టి విభాగపరమైన నిర్ణయాలను అనుసరించి చర్యలు తీసుకోవచ్చునన్నారు.ఆ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది.ఏపీ ప్రభుత్వ చర్యలను ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్ ఆశ్రయిస్తారని ఆయన అనుకూల వర్గాలు చెబుతున్నాయి. వెంకటేశ్వరరావు భద్రతా పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ ఆయన న్యాయస్థానాన్ని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్ విచారణ నుంచి హైకోర్టు జడ్జి జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు తప్పుకున్నారు. తగిన బెంచ్ ముందుకు ఈ పిటిషన్‌కు రావాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ ఫైల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ ముందు ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం ఈ కేసు ఇంకా విచారణకు రావాల్సివుంది. ఈ క్రమంలో సిఐడి నమోదు చేసిన కేసులో ఎబీవీపై డిస్మిస్ తప్ప ఇతర చర్యలకు యుపిఎస్సీ అనుమతినిచ్చింది.

## నెల్లూరులో మైనారిటీ నేతపై హత్యాయత్నం

### ఇరువర్గాల ఘర్షణ

**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జిల్లా కేంద్రంలో బారాషాహీద్ దర్గా వద్ద ముస్లిం నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా ఒకరిని కత్తితో పొడిచిన సంఘటన సంచలనమైంది. గత మూడు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సమీర్‌ఖాన్, జాతీయ స్థాయిలో పేరు పొందిన మరో ముస్లిం మైనారిటీల పార్టీ నాయకుడు మధ్య తీవ్ర స్థాయిలో సోషల్ మీడియాలో వాగ్వాదం జరుగుతుంది. సోషల్ మీడియాలో సవాళ్లు ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. అనేక అంశాలకు సంబంధించి విభిన్న వాదనలు, సవాళ్లు సోషల్ మీడియాలో వివాదం చిలికి చిలికి గాలివానగా మారి దాడులు చేసుకునే పరిస్థితి వచ్చింది. బారాషహీద్ దర్గా వద్ద తలపడిన ముస్లిం మైనారిటీల నేతలు గొడవల నేపథ్యంలో వైసీపీ నేత సమీర్‌ఖాన్‌కు రెండు కత్తిపోట్లు పడ్డాయి. సమీర్‌ఖాన్‌పై దాడి చేసి ఘటనలో సయ్యద్ సమినిని నాలుగో నగర పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కత్తిపోట్లకు గురైన సమీర్ ఖాన్‌ను ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం అపోలో ఆసుపత్రికి తరలించారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమీర్‌ఖాన్‌ను పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సమీర్ ఖాన్( ఫైల్)



## బిబిసి కార్యాలయాల్లో

# ఐటి సోదాలు

### వివాదాస్పదమైన బిబిసి డాక్యుమెంటరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** దేశంలోని బిబిసి కార్యాలయాల్లో ఆదాయపు పన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. బిబిసి రెండు భాగాల డాక్యుమెంటరీని ప్రదర్శించిన వెనువెంటనే వచ్చిన ఈ సోదాల వ్యవహారం ఇపుడు వివాదస్పదం కావడం తోపాటు ప్రతిపక్షాలకు బిజెపిపై విమర్శలు సంధించేందుకు అవకాశం చిక్కింది. న్యూఢిల్లీ, ముంబయి కార్యాలయాల్లో ప్రస్తుతం ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఉన్నారని బిబిసి ప్రతినిధి ధృవీకరించారు. మేం అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నామని, ఈపరిస్థితి సత్వరమే సద్దుమణుగుతుందని భావిస్తున్నామన్నారు. బిబిసి జర్నలిస్టు ఒకరు మాట్లాడుతూ ఆదాయపు పన్నుశాఖ అధికారులు అన్ని ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని విమ ర్శించారు. 2002 గుజరాత్ అల్లర్లపై బిబిసి ప్రసారంచేసిన రెండు భాగాల సీరియల్‌కు వెనువెంటనే ఈ దాడులు జరపడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది. ప్రధాని నరేంద్రమోడీపై బిబిసి ఇండియా ది మోడి క్వశ్చన్ అన్న పేరిట ఈ సిరీస్‌ను విడుదలచేస్తే ఈసిరీస్‌ను భారత్‌లో ప్రసారం కాకుండా కేంద్రం ఆంక్షలు ప్రకటించింది. కంపెనీ వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన డాక్యుమెంట్లకోసం ఐటి అధికారులు పదేపదే సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఐటిశాఖ కేవలం బిజినెస్ ఆవరణలు మాత్రమే సోదాచేసిందని వారా ప్రసార విభాగాల జోలికి వెళ్లలేదని ఐటిశాఖప్రతినిధులు చెపుతున్నారు. కేవలం కార్యాలయం వరకూ మాత్రమేనని ఎవరి ఇళ్లలోను, లేదా ప్రమోటర్లు, డైరెక్టర్ల నివాసాల్లో ఎక్కడా సోదాలు నిర్వహించలేదని తేలింది. ఈ దాడులను కాంగ్రెస్ పార్టీ భయాందోళనలకు గురిచేసే జిమ్మికులని ప్రకటించింది. ఆదాయపు పన్ను సర్వే ఆపరేషన్ బిబిసి కార్యాలయాల్లో జరుగుతున్న తీరును బట్టిచూస్తే మోడీ ప్రభుత్వం విమర్శలంటే ≫2

### రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే

# టిడిపికి ఓ ఛాన్స్ ఇవ్వండి

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్




మంగళవారం కీలపూడి సమీపంలో జరిగిన సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**పిచ్చాటూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి చెందాలంటే టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. కీలపూడి సమీపంలో మంగళవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ టిడిపి కంచుకోటగా ఉన్న సత్యవేడు నియోజకవర్గం ఓటమి ఎదుర్కొన్నాం. ఈ ఎన్నికల్లో టిడిపి నాయకులు ఏకతాటిపైకి నిలిచి టిడిపి పార్టీ విజయానికి కృషి చేసి మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. టిడిపి కంచుకోట చెక్కు చెదరలేదని నిరూపించాలని టిడిపి శ్రేణులుకు పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంథాను మారుస్తు వైకాపా ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ప్రభుత్వం ఘాటు వ్యాఖ్యలు చేస్తూ అడుగడుగునా నీరాజనాలు అందుకుంటూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా హామీలు ఇస్తు ఆప్యాయత పలకరిం పులతో ముందుకు సాగుతున్న లోకేష్ పాదయాత్రలో ప్రజల చేత నారా వారిఅబ్బాయి పాదయాత్రతో రాటు తేలేడు అంటూ మహిళలు హారతులు పడుతూ బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో పసుపు దళం నూతనోత్సాహంతో పాదయాత్రలో జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌తో ముందుకు కొన సాగుతున్నారు. నారాయణవనం మండలం నుంచి పిచ్చాటూరుమండలంలోని ప్రవేశించిన పాదయాత్ర సత్యవేడు టిడిపిపార్టీ ఇంచార్జి హెలెన్ స్థానిక టిడిపి నాయకులు గజమాలలతో స్వాగతం పలికారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ప్రకృతి వనరులు దోచుకున్నారంటూ మండిపడ్డారు.ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి 18నెలలుగా ఇసుకదోపిడి చేస్తూ ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇసుక అక్రమ రవాణా పై మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇసుక ట్రిప్పర్ 10వేలుకు దొరికితే నేడు వైకాపా ప్రభుత్వం హయాంలో లక్ష రూపాయలు విక్రయిస్తున్నారు. సామాన్యుడు ఇసుక కొనే పరిస్థితి లేదన్నారు. నాగలాపురం మండలం సురుటపల్లినందనం, బయటకొడియంబేడు వద్ద అక్రమఇసుకరవాణా చేస్తూ కోట్లు దోచుకుం ≫2

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ రద్దు

2లో



మంగళవారం వర్చువల్ విధానంలో బటన్ నొక్కి పర్యాటక పోలీసు స్టేషన్లు ప్రారంభిస్తున్న సీఎం జగన్

# ఇక ప్రత్యేక పోలీసు స్టేషన్లు

≫ చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉద్యోగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు,ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లును ఏర్పాటు చేసామన్నారు.పోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు.మహిళా సంరక్షణ దిశగా ఏర్పాటుచేసిన దిశ యాప్‌లను 1.20కోట్లు డౌన్‌లోడ్ చేయించామన్నారు.దీని ద్వారా 6వేలమందికిపైగా యాప్‌లద్వారా సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్ళి సహకరించామన్నారు.పోలీసులు దిశ యాప్ ద్వారా ఎస్ ఓఎస్ బటన్ నొక్కిన తరువాత క్షణం ఆలస్యం చేయకుండా రక్షణకు ఉపక్రమిస్తున్నారన్నారు .సమాచారం అందించిన వెంటనే స్పందిస్తున్నారు .అన్నలు,అక్కలు మాదిరిగా బాధితులకు సహకారం అందిస్తున్నారు. అందుకే ఈ యాప్‌లోడ్ చేసుకుంటే ఒక అన్న, తమ్ముడు,అక్క అందుబాటులో ఉన్నారను కొవచ్చునన్నారు.గతంలో ఎన్నడులేని విధంగా ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. పోలీసులు మీ స్నేహితులే అనే భావనను తీసుకుని రాగలిగామన్నారు.ఇంతకు ముందు జరగని రీతిలో పోలీస్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు.పోలీసు స్టేషనల్లో మహిళా కానిస్టేబుళ్ళను రిసెప్షనిస్టులుగా పెట్టి తోడుగా నిలిచే కార్యక్రమం చేపట్టామన్నారు.పర్యాటకులకు అన్ని విధాలుగా భద్రతను కల్పించేందు కోసమే ఈ పోలీసుస్టేషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. యాత్రికులు నిర్భయంగా పర్యాటక ప్రదేశాల్లో గడపేందుకు ఈ పోలీస్‌స్టేషన్లు ఉపయోగపడుతున్నాయన్నారు. ఇవన్ని పర్యాటకులు,భక్తులు కీలకంగా మహిళా భద్రతతో పాటుగా ఆ ప్రాంతంలో వారికి అసౌకర్యం కలుగకుండా చేసేందుకు చర్యలుగా చేపట్టామన్నారు.పర్యాటక పోలీసు స్టేషన్లుకు సంబంధించి ప్రత్యేకమై టెలిఫోన్ నెంబరు.రేడియో సెట్,ఫస్ట్ ఎయిడ్ బాక్స్,ఆ ప్రాంతానికి సం బంధించి మ్యాపు.అత్యవసర టెలిఫోన్ నెంబర్లు ఇచ్చి, ఆ ప్రాంతంలో ఉన్న పర్యాటకులు, యాత్రికులు నిర్భయంగా ఉండేం దుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తద్వారా పర్యాటక ప్రాంతాల్లోను, ఆధ్యాత్మిక ప్రాంతాల్లోను నిర్భయంగా గడిపెందుకు అవసరమైన భరోసా కల్పించే దిశగా ఇక మీదట ఈ పర్యాటక పోలీసు స్టేషన్లు పనిచేస్తాయన్నారు.ఇక ఈ స్టెషనల్లో సగం మంది మహిళా పోలీ సులుంటారన్నారు.వీరు మహిళా యాత్రికులు, భక్తులకు అండగా ఉంటారన్నారు.ఈ సదుపా యాలతో పర్యాటకులందరికి మంచి జరుగుతుం దన్నారు.ఈ స్టేషనుల్లో పనిచేసే సిబ్బంది అంకిత భావంతో వ్యవహరిం చాల న్నారు.ప్రభుత్వం తరపున,తన పక్షాన అందరికి పర్యాటక పోలీసుస్టే షన్లు ఏర్పాటు సందర్భంగా మంచి జరగాలనే కోరుతున్నారు.81వేల మంది ,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో హోంశాఖా మంత్రి తానేటి వనిత,డీజీపీ కేవీ రాజేంద్రనాద్‌రెడ్డి, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ రజత్‌భార్గవ్, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అతడిని గంటలోపే అరెస్టు చేశాం

≫ కలిగితే ప్రభుత్వం స్పందిస్తోందని తెలిపారు.మంగళవారం మంత్రి వనిత మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసారు.అంధ బాలిక హత్యకేసులో నిందితుడు గంజాయి తీసుకోలే దన్నారు. మద్యం సేవించాడన్నారు.నిందితుడు హతురాలు ఇరుగుపొరుగు వారని తెలిపారు. నిందితుడు వ్యక్తిగతకక్షతో ఈ ఘా తుకానికి పాల్పడినట్లు వివరించారు.అతన్ని కఠినంగా శిక్షిస్తామన్నారు.ముఖ్యమంత్రి జగన్ గంజాయిపై ఉక్కుపాదం మోపారన్నారు.గంజాయి తోటలు ధ్వంసం చేయించి,గిరిజన ప్రాంతాల్లోని ఈ సాగుదారులకు పరివర్తన కార్యక్రమం కింద ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు,సాగుపంటలను కల్పిస్తున్నారన్నారు.గతంలో టీడీపీ హయంలో అనేక అక్రమాలు,మహిళలకు వ్యతిరేకంగా నేరాలు జరిగితే ప్రభుత్వం నిందితుల పక్షాన నిలిచి రాజీలు చేసారన్నారు.పుష్కరాలల్లో తొక్కిసలాట జరిగి 29చనిపోతే చంద్రబాబు ఎందుకు రాజీనామా చేయలేదన్నారు.కందుకూరు,గుంటూర్లల్లో కలిసి చంద్రబాబు కార్యక్రమాల్లో 11 మంది చనిపోతే ఆయన ఎం దుకు ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేయలేదన్నారు.



నిందితుడిని మీడియాకు చూపిస్తున్న పోలీసులు

## అంధబాలిక హత్యకేసులో
# నిందితుడు రాజు అరెస్ట్

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లిలో అంధబాలిక ఏస్తేరు రాణి హత్య కేసులో నిందితుడు కుక్కల రాజును పోలీసులు అరెస్ట్ చేసారు.మంగళవారం అతన్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు.జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్ ఈ అంశంపై మాట్లాడుతూ నిందితుడు రాజు అసభ్యంగా ప్రవర్తించడాని ఆమె తల్లి మందలించింది. అది మనస్సులో పెట్టుకున్న అతను మరుసటి రోజు ఆమె గొంతుకోసి హత్యచేసాడు. మద్యం మత్తులోనే నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని గంజాయి తీసుకోలేదని పోలీసులు తెలిపారు.ఇప్పటి వరకు రాజుపై రౌడీషీట్ లేదని తెలిపారు. ఎస్టీఆర్ కట్టపై నివశించే హతురాలు ఏస్తేరుది అత్యంత పేద కుటుంబం.ఆమె తల్లి మనోహరమ్మ కూలీ పనులు చేస్తుంటుంది.తండ్రి గన్నవరం దగ్గర కూలీపనులు చేస్తుంటారు. రాణికి చిన్న వయస్సులోనే కంటి చూపు దెబ్బతింది.తల్లి ఆమెను ఇంటివద్దనే ఉంచి పనులకు వెళ్తు తుంది. ఈ క్రమంలోనే వారి ఇంటికి దగ్గరలో ఉంటే నగుపోగు దయానందరాజు అలియాస్ కుక్కల రాజు(30) గంజాయి తాగి ఆదివారం సాయంత్రం రాణి ఇంట్లో చొరబడ అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె ప్రతిఘటించింది. దాంతో వెళ్లిపోయాడు. మనోహరం ఇంటికి వచ్చిన తరువాత జరిగింది తల్లికి వివరించింది. ఆమె తన సోదరితో కలిసి రాజును నిలదీయగా అతను తప్పుయిందని చెప్పడంతో,పెద్ద మనుష్యుల జోక్యంతో మందలించి వచ్చారు.దీంతో కక్ష పెంచుకున్న రాజు ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఇంట్లోకి చొరబడ్డాడు. రాణిపై దాడి చేసాడు. నిందితుడు తనకు తానుగా పోలీసులకు లొంగిపోగా, అతన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు మీడియాకు తెలిపారు.

# బిబిసి కార్యాలయాల్లో ఐటి సోదాలు

≫ జడిసి పోతున్నదని తెలిపారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ తమ పార్టీ ఆదాని వ్యవహారంపై సంయుక్తపార్లమెంటరీ కమిటీ విచారణను డిమాండ్‌చేస్తోంటే ప్రభుత్వం బిబిసి వెంటపడుతోందని ఎద్దేవాచేసారు. కేంద్ర ప్రభుత్వం వినాశకాలే విపరీతబుద్ధే అన్నట్లు వ్యవహరిస్తోందని ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ మేం ఆదాని అంశంపై జెపిసి డిమాండ్‌చేస్తుంటే ప్రభుత్వం మాత్రం బిబిసి వెంటపడుతోందని విమర్శించారు. బిబిసి కార్యాలయాల్లో సోదాలకు సంబంధించి బిజెపి కూడా స్పందించింది. బిబిసి భారత్‌పై విషపూరిత ప్రచారంచేస్తోందని, ఈ ప్రచారానికి కాంగ్రెస్ అజెండా కూడా మద్దతుగా ఉన్నదని విమర్శించింది. ఈ ప్రచారం మొత్తం కాంగ్రెస్ మద్దతుతోనే జరుగుతోందని బిజెపి జాతీయ ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. ప్రపంచంలోనే బిబిసి అత్యంత అవినీతికరమైన సంస్థ అని విమర్శించిన బిజెపి ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ హయాంలో బిబిసిని భారత్‌లో నిషేధించిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానిమోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల్లో మంచి ప్రతిష్టతో ముందుకుపోతుంటే బిబిసి కావాలనే విషం చిమ్ముతోందని ఆయన విమర్శించారు. అదేసమయంలో రాహుల్ గాంధీ, ఆపార్టీ నాయకులు, ఇతర విపక్షాలు కూడా భారత్ అభివృద్ధి చెందడంపట్ల ఎంతో బాధపడుతున్నట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేసారు.

# 250 విమానాల కొనుగోలు

≫ డియా చేపట్టిన తొలి ఆర్డర్‌కాగా ఎయిర్‌ఇండియాను సాధించినతర్వాత చేపట్టిన తొలి ఆర్డర్‌కూడా ఇదే. 17 ఏళ్లక్రితం బోయింగ్‌నుంచి 68, ఎయిర్బస్ నుంచి 43విమానాలను ఎయిర్‌ఇండియా కొనుగోలు చేసింది. అంతేకాకుండా తాజాగా 250 ఎయిర్బస్, 220 బోయింగ్ విమానాల కొనుగోలు విలువ మొత్తం 150 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. వచ్చే ఎనిమిదేళ్లపాటు వీటిని తయారీ సంస్థలు డెలివరీచేస్తాయి.
ఎయిర్‌బస్‌తో ఎయిర్‌ఇండియా ఒప్పందంపై ప్రధానిమోడీ ప్రశంసలుకురిపించారు. ఈ ఒప్పందం కారణంగా భారత్‌ఫ్రాన్స్ మధ్య వ్యూహాత్మక బంధం మరింత బలోపేతం అవుతున్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మరింత వృద్ధిచెందాలన్న భారత ఆకాంక్షలను చేరుకోవడంలోనూ ఈ డీల్ ఉపయోగపడనుందన్నారు. గడచిన 8 ఏళ్లలో విమానాశ్రయాల సంఖ్య 74నుంచి 147కి పెరిగిందన్నారు. ఉడాన్ స్కీంద్వారా మారుమూల ప్రాంతాలకుసైతంవిమాన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజల సామాజిక ఆర్థిక అభివృద్ధికి దోహదంచేసిందని, రానున్న 15 ఏళ్లలో భారత్‌కు దాదాపు రెండువేల విమానాలు అవసరం ఉంటుందన్నారు. భారత్‌ఫ్రాన్స్ స్నేహపూర్వక బంధానికి ఈ ఒప్పందం మరోమైలురాయి అవుతుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు మ్యాక్రాన్ అన్నారు.

# టిడిపికి ఓ ఛాన్స్ ఇవ్వండి

≫టున్నారు. జిల్లా మంత్రి పెద్ది రెడ్డి కనుసన్నల్లోనే ఇసుక రవాణా చేస్తూ కోట్లు దోచుకుంటున్నారు. జిల్లా మంత్రి పెద్ది రెడ్డి కనుసన్నల్లోనే ఇసుక గ్రావెల్ దోపిడి జరుగుతుందని ఆరోపించారు. జగన్‌ది అధికార బలం అయితే మనది యువగళం అన్నారు. నాడు ఎన్నికల సమయంలో జగన్ రెడ్డి మద్యం నిషేదం దశలవారీగా అమలు చేసి అక్క చెల్లెమ్మలు వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతాను అన్నారు. నేడు ప్రభుత్వం దశల వారిగా మద్య దుకాణాలు పెంచుకుంటూ పోతున్నారని ఎద్దేవా చేసారు. టిడిపి పభుత్వం హయాంలో చెరుకు ప్యాక్టరీలు నాలుగు చెరుకు క్రషింగ్ చేస్తున్నాయి. నేడు ప్యాక్టరీలు మూతపడి రైతులకు బకాయిలు చెల్లించకుండా ప్యాక్టరీ యజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారు. ధర స్థిరీకరణ చేసి రైతులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరల ఇస్తున్నారన్నారు. నేడు రైతులకు ధరల పక్కన పెడితే కనీసం చెరుకు కటింగ్ చేసుకునే పరిస్థితులు లేవన్నారు.



బెంగళూరులో ఏరో ఇండియా సందర్భంగా నిర్వహించిన రక్షణమంత్రుల సదస్సులో రాజ్‌నాథ్ తదితరులు

```
SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:14/02/23

DAY - SINGAM SERIES  Dr No:174
1st Prize Rs.100000/- 764655
2nd Prize Rs.7000/- 72206
3rd Prize Rs.3500/-
16576 20667 34901 50292 51273
68919 86281 89232 95366 97338
4th Prize Rs.200/-
1686 1986 2902 3131 3527 4720 4772
5031 5226 6027
5th Prize Rs.100/-
3448 3927 4361 4544 6723 7485 8028
8378 9014 9939
6th Prize Rs.50/-
0096 1610 3318 4891 5844 7445 9227
0378 1634 3421 4899 6035 7663 9281
0642 1637 3453 4966 6242 7800 9436
0653 1785 3556 5001 6309 7836 9475
0698 1806 3726 5212 6432 7841 9496
0764 1917 3763 5283 6513 8241 9630
0790 1954 3986 5322 6618 8413 9668
0819 1997 4067 5420 6635 8474 9864
0821 2037 4156 5500 6697 8523 9910
0930 2092 4581 5532 6774 8593 9915
1004 2200 4714 5656 6896 8633
1190 2373 4788 5660 6901 8778
1302 2631 4826 5718 7014 8812
1439 2775 4857 5719 7030 9126
1501 2805 4889 5838 7304 9165

DAY - KUIL SERIES  Dr No:174
1st Prize Rs.100000/- 185167
2nd Prize Rs.7000/- 49014
3rd Prize Rs.3500/-
00343 01819 17534 31196 36672
45314 47843 50125 51063 81434
4th Prize Rs.200/-
0213 2180 4646 5072 5181 5579 6510
6775 7394 7854
5th Prize Rs.100/-
3727 3843 4323 4669 5482 6182 6656
8927 9767 9846
6th Prize Rs.50/-
0193 1280 3566 4588 5924 7296 8961
0254 1371 3600 4614 6076 7433 8971
0273 1845 3629 4663 6198 7584 9024
0391 1959 3640 4665 6324 7585 9043
0484 2081 3784 4781 6415 7643 9094
0716 2143 3815 4974 6442 7699 9256
0771 2187 3949 4987 6481 7732 9417
0854 2200 3963 5002 6691 7873 9769
0881 2432 4076 5010 6826 8166 9804
1007 2802 4090 5425 6892 8291 9968
1081 2829 4124 5432 6922 8420
1188 2896 4185 5751 6948 8545
1202 2929 4201 5824 6958 8561
1231 3016 4407 5916 7133 8562
1264 3087 4467 5919 7243 8800

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:14/02/23

DAY - ROSA SERIES  Dr No:174
1st Prize Rs.100000/- 691743
2nd Prize Rs.7000/- 13082
3rd Prize Rs.3500/-
04145 24893 32640 40082 41777
41892 47633 59690 80498 96933
4th Prize Rs.200/-
1166 1327 2320 2555 4368 4391 6089
7892 8554 8626
5th Prize Rs.100/-
0041 0056 2540 3974 4021 4563 5513
7024 7518 9024
6th Prize Rs.50/-
0021 1704 3023 4813 5946 7419 9358
0038 1744 3039 4830 6065 7587 9373
0296 1748 3070 4843 6357 7708 9424
0376 2054 3382 4851 6413 7785 9508
0490 2096 3423 4958 6488 7825 9589
0571 2110 3618 5082 6494 7912 9719
0653 2211 3621 5312 6495 8037 9776
0845 2249 3784 5375 6560 8198 9929
0919 2295 4050 5505 6619 8340 9951
0934 2583 4051 5585 6624 8401 9997
1351 2646 4064 5601 6661 8594
1526 2679 4102 5660 6673 8743
1677 2810 4119 5793 6832 9014
1681 2853 4485 5828 7112 9214
1683 2854 4567 5857 7391 9264

DAY - DEAR SERIES  Dr No:174
1st Prize Rs.100000/- 564469
2nd Prize Rs.7000/- 90179
3rd Prize Rs.3500/-
11621 20981 33968 37732 46939
48389 56176 61898 63497 87481
4th Prize Rs.200/-
0218 0663 1079 2120 5178 5670 7602
7972 8418 9817
5th Prize Rs.100/-
1291 3072 6152 6900 8184 8553 8766
9209 9226 9809
6th Prize Rs.50/-
0013 1651 4192 5620 7030 8068 9372
0256 1823 4199 5717 7046 8073 9606
0310 2030 4272 5933 7180 8219 9627
0345 2222 4312 5965 7232 8318 9638
0346 2248 4364 5974 7246 8337 9711
0428 2484 4382 5986 7318 8408 9798
0482 2661 4687 5990 7416 8497 9833
0672 2696 4776 6123 7427 8630 9890
0880 3084 4802 6162 7589 8882 9897
0898 3208 4930 6453 7812 8960 9917
1339 3302 5170 6456 7868 8973
1340 3311 5551 6639 7901 9094
1369 3485 5573 6839 7924 9192
1402 3561 5587 6913 7999 9236
1580 3882 5603 6965 8002 9342

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:14/02/23

DAY - THANGAM SERIES  Dr No:174
1st Prize Rs.100000/- 239128
2nd Prize Rs.7000/- 93910
3rd Prize Rs.3500/-
14482 15408 19823 22227 41745
56430 84843 85171 95581 97476
4th Prize Rs.200/-
0537 1505 2105 2367 4497 5014 5299
6239 8694 8725
5th Prize Rs.100/-
0600 4024 4415 5886 6124 6283 6345
7295 7334 9295
6th Prize Rs.50/-
0026 1275 2311 3969 5108 7550 8573
0044 1276 2381 4043 5250 7570 8839
0138 1329 2410 4099 5470 7580 8880
0308 1494 2710 4236 5696 7784 8896
0362 1526 2777 4278 5832 7788 8986
0369 1563 2857 4320 5870 7924 9049
0451 1658 2928 4371 5991 7991 9372
0596 1743 2975 4420 6253 8000 9850
0650 1842 2985 4596 6567 8110 9889
0706 1875 3112 4707 6568 8350 9890
0800 1906 3275 4875 6815 8368
0828 2168 3406 4885 6895 8420
1024 2209 3450 4988 7049 8495
1139 2242 3800 4995 7071 8496
1201 2301 3922 5030 7307 8562

DAY - VAIRAM SERIES  Dr No:33
1st Prize Rs.50000/- 328584
2nd Prize Rs.7000/- 06485
3rd Prize Rs.3500/-
11136 26144 26490 30508 35035
37104 61370 68927 73403 80346
4th Prize Rs.200/-
0486 0528 1076 2380 3154 4130 4262
4921 7202 9668
5th Prize Rs.100/-
0021 1354 1641 3030 3368 4355 5013
7975 8549 9404
6th Prize Rs.50/-
0120 1236 3769 5645 6544 7717 8725
0235 1244 4069 5649 6671 7908 8912
0316 1358 4127 5662 6735 8018 9243
0417 1457 4356 5836 6838 8022 9391
0461 1865 4466 5901 6868 8096 9423
0482 2045 4504 5949 7001 8119 9446
0625 2086 4543 5954 7169 8120 9496
0684 2095 4674 5967 7254 8154 9617
0798 2176 4824 6020 7306 8189 9640
0817 2197 4883 6071 7312 8359 9837
0819 2326 4979 6088 7343 8537
0829 2613 5187 6098 7523 8539
0894 2766 5252 6134 7525 8566
1105 3249 5311 6305 7633 8638
1227 3281 5626 6539 7690 8644

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:14/02/23

DAY - NALLANERAM SERIES  Dr No:174
1st Prize Rs.50000/- 542920
2nd Prize Rs.7000/- 91830
3rd Prize Rs.3500/-
08052 15107 16178 29373 44688
46844 52053 57333 75772 92837
4th Prize Rs.200/-
1277 1691 3887 4672 5186 5806 6311
7856 8092 9949
5th Prize Rs.100/-
1092 2568 3625 4253 4516 5204 5506
5749 6402 9956
6th Prize Rs.50/-
0014 1074 2126 3836 5338 7106 8720
0050 1098 2437 4113 5520 7116 8750
0311 1176 2481 4308 5585 7156 8781
0391 1280 2929 4310 5703 7206 8900
0408 1294 2983 4364 5867 7498 8904
0409 1332 3006 4417 6143 7862 8910
0448 1337 3037 4471 6184 7916 9347
0459 1412 3084 4472 6245 7985 9468
0552 1442 3189 4575 6404 8208 9598
0684 1479 3325 4591 6406 8259 9691
0790 1517 3394 4613 6430 8429
0808 1656 3525 4716 6617 8483
0962 1899 3599 4798 6877 8566
1005 2072 3793 4906 6929 8632
1068 2097 3800 5009 7035 8634

DAY - MANI SERIES  Dr No:33
1st Prize Rs.50000/- 941352
2nd Prize Rs.7000/- 46290
3rd Prize Rs.3500/-
06438 07603 24861 28466 36180
48291 71591 77822 83730 84552
4th Prize Rs.200/-
1707 2664 3031 5525 6568 7937 8193
8367 8608 9515
5th Prize Rs.100/-
0306 2085 3242 5940 6794 7175 7507
9136 9366 9437
6th Prize Rs.50/-
0081 1870 3493 4853 5905 7920 9067
0162 1881 3618 4929 6107 7996 9135
0203 1953 3769 5155 6312 8097 9308
0464 2024 3902 5251 6423 8155 9416
0469 2109 3978 5308 6739 8329 9463
0670 2139 4162 5317 6761 8376 9466
1055 2275 4252 5405 6922 8384 9469
1134 2367 4358 5406 7137 8694 9690
1227 2568 4413 5447 7214 8752 9942
1267 2634 4430 5516 7326 8776 9968
1275 2668 4473 5527 7359 8791
1337 2818 4553 5536 7406 8817
1513 3005 4636 5577 7491 8852
1643 3186 4638 5578 7757 8860
1747 3401 4739 5658 7826 9002

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:14/02/23

DAY - KUMARAN SERIES  Dr No:174
1st Prize Rs.50000/- 275845
2nd Prize Rs.7000/- 59181
3rd Prize Rs.3500/-
00068 08199 19316 21745 26153
28364 30398 36872 44594 68872
4th Prize Rs.200/-
0075 0680 2405 2656 3545 4367 5858
5986 6030 7733
5th Prize Rs.100/-
0732 1028 1049 3785 3854 4717 5107
6300 6532 7898
6th Prize Rs.50/-
0097 1791 3588 5780 7133 8379 9342
0159 2008 3829 5794 7148 8435 9345
0297 2185 4375 5927 7184 8504 9366
0521 2244 4390 5940 7187 8746 9441
0549 2303 4427 5966 7269 8797 9465
0630 2455 4790 5990 7277 8808 9519
0635 2490 4796 6026 7334 8819 9587
0755 2831 4848 6038 7374 8861 9615
0801 2835 4967 6116 7462 8882 9627
0894 2892 5081 6117 7540 8986 9809
1168 3052 5165 6130 7549 9025
1320 3098 5243 6402 7567 9081
1336 3376 5319 6486 7591 9204
1618 3525 5532 7053 7603 9295
1647 3575 5590 7123 7944 9319

DAY - VISHNU SERIES  Dr No:174
1st Prize Rs.50000/- 134817
2nd Prize Rs.7000/- 54409
3rd Prize Rs.3500/-
18022 18209 18923 21252 21811
31474 53269 66843 69574 73819
4th Prize Rs.200/-
1304 2064 3567 4421 4707 4974 7414
7467 8843 9046
5th Prize Rs.100/-
0702 0722 1522 2810 3195 4399 5281
6441 8735 8779
6th Prize Rs.50/-
0375 1801 3207 4627 6079 7473 9124
0387 1885 3289 4642 6138 7502 9279
0427 1893 3341 4772 6167 7629 9338
0509 1948 3515 4921 6338 7882 9466
0662 1970 3606 5115 6492 8024 9548
0769 1992 3676 5122 6539 8107 9566
0921 2168 3776 5191 6737 8173 9666
0987 2221 3936 5208 6806 8184 9748
1088 2250 4044 5318 6857 8400 9873
1258 2296 4121 5334 7018 8648 9890
1362 2332 4166 5416 7170 8728
1364 2508 4274 5435 7208 8802
1536 2817 4330 5731 7216 8808
1687 2858 4394 6031 7237 8825
1707 2919 4447 6037 7375 8986

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:14/02/23

SWARNALAXMI SERIES  Dr No:174
1st Prize Rs.50000/- 952147
2nd Prize Rs.7000/- 52968
3rd Prize Rs.3500/-
17219 17708 28631 39443 41636
52365 63801 74320 85229 96521
4th Prize Rs.200/-
0979 2901 4558 5514 6910 7502 7863
8028 8801 9736
5th Prize Rs.100/-
1890 2617 3539 5869 5879 7508 7669
8834 9052 9260
6th Prize Rs.50/-
0030 1036 2836 3750 5113 6152 8690
0056 1091 2859 3754 5198 6206 8731
0342 1094 2872 3950 5226 6509 8830
0343 1550 2911 3984 5361 6955 9061
0354 1796 3037 4026 5395 6996 9139
0518 1833 3173 4033 5462 7062 9414
0525 2034 3191 4140 5463 7097 9658
0618 2077 3216 4203 5504 7127 9794
0630 2232 3226 4450 5522 7487 9861
0691 2257 3283 4484 5625 7646 9926
0821 2261 3481 4531 5670 7767
0844 2519 3601 4635 5712 8012
0845 2587 3625 4653 5984 8157
0892 2610 3642 4766 6073 8230
0975 2628 3731 4889 6142 8443

DAY - LION SERIES  Dr No:33
1st Prize Rs.50000/- 638490
2nd Prize Rs.7000/- 51854
3rd Prize Rs.3500/-
16703 27620 38747 49474 51381
62414 73292 73766 84221 95109
4th Prize Rs.200/-
1669 2622 2641 3069 3220 4756 5212
6122 6211 6930
5th Prize Rs.100/-
0270 0345 0574 1241 4225 4358 5930
6197 8762 9626
6th Prize Rs.50/-
0074 1449 2907 4249 5939 8031 8969
0151 1451 2915 4270 6106 8050 8970
0325 1478 3174 4363 6343 8057 8973
0354 1532 3203 4535 6454 8252 9081
0468 1544 3285 4577 6469 8298 9261
0555 1648 3384 4691 6696 8301 9348
0669 1744 3559 4782 6797 8330 9593
0809 2016 3562 4986 6818 8369 9841
0898 2082 3637 5353 6867 8413 9864
1139 2483 3711 5371 7300 8510 9913
1195 2489 3830 5512 7513 8610
1202 2543 3869 5534 7603 8831
1349 2589 3884 5579 7610 8844
1358 2645 4158 5605 7661 8882
1370 2881 4168 5822 8011 8893
```

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ రద్దు

**జస్టిస్ లావు నాగేశ్వరరావు నాయకత్వంలో ఏకసభ్యకమిటీ ఏర్పాటు చేసిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌క్రికెట్ అసోసియన్ కమిటీ రద్దు అయింది. భారత సర్వోన్నత న్యాయస్థానం తీర్పుచెపుతూ ప్రస్తుతం హెచ్‌సిఎలో ఉన్న కమిటీని రద్దుచేసి ఆస్థానంలో ఏకసభ్య కమిటీని నియమించింది. ఈ నూతన కమిటీకి జస్టిస్ లావునాగేశ్వరరావు నాయకత్వంలోపనిచేస్తుంది. ఇకపై హెచ్‌సిఎ వ్యవహారాలన్నీ ఈ కమిటీయే చూసుకుంటుందని స్పష్టంచేసింది. కొత్త కమిటీ ఆధ్వర్యంలోనే హెచ్‌సిఎ ఎన్నికలు నిర్వహించాలని సీనియర్‌న్యాయవాది సిద్ధార్థదవే కోరారు. గతంలో లావునాగేశ్వరరావు ఆధ్వర్యంలోనే ఇండియన్ ఒలింపిక్‌సంఘం ఎన్నికలకళావాల ఖరారయిందని ఆయన సుప్రీంకోర్టుకు నవివరించారు. ఇప్పటికే ఐఒఎ ముసాయిదా రాజ్యాంగాన్ని పర్యవేక్షిస్తునన‌ఆనరనికూడా తెలిపారు. ఆయన వాదనలు విన్న సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది. జస్టిస్ లావునాగేశ్వరరావుఇచ్చే నివేదికను బట్టి తదుపరి ఆదేశాలు జారీచేస్తామని ప్రకటించింది. హెచ్‌సిఎలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని చాలా రోజులుగా ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. టీమిండియా మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ నేతృత్వంలోఉన్న హెచ్‌సిఎపై ఇదే కమిటీలోనిమరికొందరు విమర్శల వర్షం కురిపించారు. అలాగే గత ఏడాది టి20 మ్యాచ్ సమయంలో టికెట్ల అమ్మకాలపరంగా పెద్ద రగడ జరిగింది. అన్ని టికెట్లు ఆన్‌లైన్లఓ అమ్మాలని డిమాండ్లు వచ్చాయి. అయితే వీటిని అజహర్ కార్యవర్గం పట్టించుకోలేదు. దీనిపై తెలంగాణ క్రీడామంత్రి కూడా సీరియస్ అయ్యాయి. టికెట్ల అమ్మకాల్లో లోపాలుంటే సహించబోమన్నారు. మరికొన్ని రోజుల్లోనే ఐపిఎల్‌ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉప్పల్‌స్టేడియంలో మ్యాచ్‌లు ఉంటాయి. వీటి టికెట్లను ఎలా అమ్ముతారో అని ఇప్పటికే కొందరు సందేహాలు వెలిబుచ్చారు. ఇలాంటిక్రమంలో సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. వర్గపోరుతో హెచ్‌సిఎలో కుమ్ములాటలు జరుగుతున్నాయని వినిపిస్తున్న నేపథ్యంలోకొత్త కమిటీ అయినాపరిస్థితిని చక్కదిద్దుతుందన్న ఆశలతో క్రికెట్ ఫాన్స్ ఎదురుచూస్తోంది.

# తెలంగాణలో 11వేల సభలకు ప్లాన్

## బిజెపి భయంతోనే కాంగ్రెస్, బిఆర్ఎస్ దగ్గరవుతున్నాయి

### బిజెపి తెలంగాణ ఇంచార్జ్ తరుణ్‌చుగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు బిజెపి అన్ని ప్రయత్నాలు చేస్తుందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో త్వరలోనే జన సంఘ్ సభలు నిర్వహిస్తామన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌తో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ భేటి అయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ నుంచి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. ఎవరైనా గెలుస్తామని చెప్తారు. కానీ కాంగ్రెస్ నేతలు ఓడిపోతామని చెపుతున్నారని అన్నారు. ఓడిపోతామని తెలిసికూడా యాత్రలు ఎందుకూ అంటూ ప్రశ్నించారు. 119 స్థానాల్లో బిజెపి గెలుస్తుందని, ఎన్నికలకు ముందు సపరేటుగా పోటీ చేసి ఎన్నికల తరువాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటే అది ప్రజలను మోసం చేయడమే అన్నారు. మోడి నిజాయితీ పరులు కాబట్టి ప్రజలు మాకే ఓటేస్తారని ధీమా వ్యక్తంచేశారు. సిఎం కెసిఆర్ ఇంకా ఈటల రాజేందర్ తన మనిషి అనుకుంటున్నారన్నారు. తెలంగాణ నూతన సచివాలయంపై మరోసారి స్పందించారు. సచివాలయం డోమ్ కూల్చివేస్తామన్న మాటలకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణ సచివాలయంపై తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా రూపొందిస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, లెఫ్ట్ పార్టీలు కలిసి పోటీ చేస్తాయని, దీనిపై ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. అనంతరం తరుణ్‌చుగ్ మాట్లాడుతూ త్వరలోనే ప్రజాసంగ్రామ యాత్ర రెండో దశ మొదలవుతుందన్నారు. మార్చి 31వ తేది వరకు ఈ సమావేశాలు సభలు నిర్వహిస్తామన్నారు. ప్రధానమంత్రి బహిరంగ సభ త్వరలో నిర్ణయిస్తామన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధానమంత్రిపై, బిజెపిపై నమ్మకం ఉందన్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి, కుటుంబ పాలన కొనసాగుతుందని మండి పడ్డారు. తెలంగాణలో అవినీతి గల్లీ స్థాయి నుంచి ఢిల్లీ పంజాబ్ స్థాయి వరకు వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రజల సమస్యలపై కాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానిని విమర్శించేందుకు పెట్టుకున్నారన్నారు. సిఎం కెసిఆర్ డిప్రెషన్‌లో ఉన్నాడని, కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్‌పై ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కలలుగనేది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కలలు కంటుందని వ్యంగ్రాస్థాలు సంధించారు. కుటుంబ పాలన, అవినీతి పాలన, రైతుల వ్యతిరేక పాలన, నిరుద్యోగ వ్యతిరేక పాలన బిఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీ టీం కాంగ్రెస్ పార్టీ అని, ప్రధానమంత్రి నరేంద్రమోడి అధ్యక్షతన బిజెపి తెలంగాణ అధికారంలోకి వస్తుందన్నారు. 119 స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందన్నారు. పార్టీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ నేతృత్వంలో ప్రజాగోస బిజెపి భరోసా నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా 11వేల సభలు నిర్వహించనున్నట్లు చుగ్ చెప్పారు. ప్రతి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100కు తగ్గకుండా సభలు జరుపుతామని స్పష్టం చేశారు. ఈ మీటింగ్స్‌కు కేంద్ర మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరవుతారని అన్నారు. చివరగా హైదరాబాద్‌లో ప్రధాని మోడి అధ్యక్షతన భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నట్లు తరుణ్‌చుగ్ చెప్పారు. రాష్ట్రంలో బిజెపి బలోపేతం కోసం బండి సంజయ్ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారని ప్రశంసించారు.

## వారం - వర్జ్యం

**15-2-2023 బుధవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
దశమి రా.12-51; జ్యేష్ఠ రా.08-32
వర్జ్యం లేదు
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. చిరు వ్యాపారులకు పోటీ.

**వృషభం:** హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్థిరాస్తులు లభిస్తాయి.

**సింహం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి. చర్చలు వాయిదా.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగం లభిస్తుంది. సొంతింటి స్వప్నం సాకారం.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృశ్చికం:** పెట్టుబడులు లాభిస్తాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**మీనం:** సాహస నిర్ణయాలు అమలు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేటి నుంచి మూడవ రైల్వే లైన్ నిర్మాణం పనులు

**రైలు రవాణా వ్యవస్థకు అంతరాయం**
**పలు రైళ్ల రద్దు**
**మరికొన్ని పాక్షికం..**

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజన్, ఖాజీపేట-బల్హార్షా సెక్షన్ లోని మకొడి-విరుర్ రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న 3వ రైల్వేలైన్ నిర్మాణపు పనులు తుది దశకు చేరుకున్నాయి. దీంతో ఈ రైలు వర్గానికి రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే నాన్-ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్న నేప థ్యంలో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడం తోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఖాజీపేట నుంచి బల్హార్షా వెళ్లే నెంబర్ 17035 ఎక్స్‌ప్రెస్ రైలును ఫిబ్రవరి 15 నుంచి 24 వరకు రద్దు చేశారు. అలాగే బల్హార్షా నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 17036 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 25 వరకు, సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్ నగర్ వెళ్లే నెంబర్ 12757 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు, సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12758 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు నాందేడ్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07854 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14 నుంచి 24 వరకు, నిజామాబాద్ నుంచి నాందేడ్‌వెళ్లే నెంబర్ 07853 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 16 నుంచి 25 వరకు, కాచిగూడ నుంచి కరీంనగర్‌వెళ్లే నెంబర్ 07793 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 నుంచి 24 వరకు కరీంనగర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07794 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 14 నుంచి 24 వరకు, పూర్ణా నుంచి ఆదిలాబాద్‌వెళ్లే నెంబర్ 07776 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్07596 ఎక్స్‌ప్రెస్, నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07593 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, ఖాజీపేట నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వెళ్లే నెంబర్ 17003 ఎక్స్‌ప్రెస్, బల్హార్షా నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 17004 ఎక్స్‌ప్రెస్‌ను, సిర్పూర్ టౌన్ నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 07766 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను కరీంనగర్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07894 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 14 నుంచి 24 వరకు రద్దు చేశారు. కరీం నగర్ నుంచి సిర్పూర్ నగర్ వెళ్లే నెంబర్ 07765 ఎక్షప్రెస్‌ను, నిజామాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 07893 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 16 నుంచి 25 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు:** డోన్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 14 నుంచి 24 వరకు నాందేడ్-నిజామాబాద్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 14 నుంచి 24 వరకు నాందేడ్-నిజామాబాద్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. నిజామాబాద్ నుంచి పూణే వెళ్లే నెంబర్ 11410 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు, పంఢాపూర్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 01414 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి 24 వరకు, నిజామాబాద్ నుంచి పంఢాపూర్ వెళ్లే నెంబర్ 01413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 25 వరకు నిజామాబాద్-నాందేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఆదిలాబాద్ నుంచి పర్లి వెళ్లే నెంబర్ 07775 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 25 వరకు ఆదిలాబాద్-పూర్ణల మధ్య, భద్రాచలం నుంచి బల్హార్షా వెళ్లే నెంబర్ 17033 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు వరంగల్లు- బల్హార్షాల మ ధ్య, సిర్పూర్ టౌన్ నుంచి భద్రాచలం వెళ్లే నెంబర్ 17034 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 నుంచి 24 వరకు సిర్పూర్ టౌన్-వరంగల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శంకుస్థాపనలు



**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రమంత్రి ఏపీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమరావతి పట్టణ ప్రాంతంలో ఆయన కేంద్ర పురావస్తు శాఖకు చెందిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. అంతకు ముందు పట్టణంలో వేంచేసియున్న పురాతన శ్రీఅమరలింగేశ్వరస్వామి వారి ఆలయాన్ని సందర్శించి, పూజలు జరిపారు. ఆయనకు ఈ సందర్భంగా ఆలయ పాలక వర్గం, అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమరలింగేశ్వరస్వామివారి ఆలయం ఎంతో పురాతనమైందన్నారు. ఆ చారిత్రక విశిష్టతకు అనుగుణంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు అవసరమైన నిధులను అందిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా, బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రైళ్లపై రాళ్లు విసరడం చట్టరీత్యా నేరం

### రైల్వే ఆస్తులకు నష్టం కలిగించవద్దు

### ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రైళ్లపై రాళ్ల విసరడం, రువ్వడం వంటి దుశ్చర్య కార్య కలాపాలకు పాల్పడటం ద్వారా రైల్వే ఆస్తులకు నష్టం కలిగించ వద్దని దక్షిణ మధ్య రైల్వే ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది. జాతీయ ఆస్తులలో అంతర్భాగమైన రైల్వే శాఖ ఆస్తులపై, రైళ్లకు విఘాతం, రైల్వే వ్యవస్థకు నష్టం కలిగించే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే హెచ్చరించింది. కేవలం సేవ దృక్పథ భావంతో, అనేక విపత్కర పరిస్థితుల్లో దేశ ప్రజల అవసరాలను, దేశాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ రైల్వే 160 సంవత్సరాలుగా దేశ ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న రైల్వే శాఖకు చెందిన రైళ్లపై, వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై గుర్తు తెలియని వ్యక్తులు రైళ్లపై రాళ్ల వినడం/రువ్వడాన్ని రైల్వేశాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఈ తరహా సంఘటనలు, సంఘ వ్యతిరేక, విద్రోహ చర్యల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగటమే కాకుండా, రైల్వే వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైల్వే శాఖ పేర్కొంది. కావున రైళ్లపై రాళ్లు విసరడం/రువ్వడం వంటి దుశ్చర్య కార్యకలాపాలకు పాల్పడటం ద్వారా రైల్వే ఆస్తులకు తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లుతుందని, రైల్వే ఆస్తులకు ఎలాంటి నష్టం కలిగించ వద్దని ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## దేశంలో టెర్రరిజం తగ్గుముఖం

### రాజధానిగా విశాఖ మంచి నిర్ణయం

### తిరుమలలో అఖిలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి చైర్మన్ బిట్టా



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భారతదేశంలో టెర్రరిజం తగ్గుముఖం పట్టిందని, ఇతర దేశాలకు భారత్ ధీటుగా నిలబడుతోందని అఃలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి చైర్మన్ మణీందర్ సింగ్ జీత్ బిట్టా వ్యాఖ్యానించారు. నార్కో టెర్రరిజాన్ని అంతమొందించడానికి విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్నారు. ఉగ్రవాదం పట్ల ప్రధాని మోదీ ఎక్కడా రాజీపడటం లేదని అన్నారు. భారతదేశం అభివృద్ధి ధ్యేయంగా పనితీరు సాగిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను కలుపుకుని కేంద్ర బలగాలు పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల ముందు వచ్చినప్పటికంటే ఆంధ్రప్రదేశ్ ఇప్పుడుబాగా అభివృద్ధి చెందిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తోందని బిట్టా కితాబిచ్చారు. విశాఖ రాజధానిగా నిర్ణయించడం మంచి నిర్ణయమని అన్నారు. పేదప్రజలకు అందిస్తున్న పథకాలు దేశానికే ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా ఉం దన్నారు. టర్కీపాలకులు పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉన్నా ఆపద సమయంలో మాన వత్వంతో భారత్ ఆదుకుంటుందన్నారు. తమిళ నాడు ప్రభుత్వం ఎల్‌టిటిఇ ప్రభాకరన్ విధానాలకు అనుకలమా?లేక భారతదేశపు విధానాలకు అనుకూలమా అనేది స్పష్టం చేయాలని పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీని చంపినవారిని కూడా విడిచిపెట్టామని బిట్టా తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యను అందించినపుడే భారతదేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అఖిలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి చైర్మన్ బిట్టా మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆయన వేం కటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బిట్టా అతిథిగృహంలో మీడి యాప్రతినిధులతో పలు అంశాలపై మాట్లాడారు.

## రూ.84లక్షలతో తిరుపతి ఎస్వీహైస్కూల్ మైదానం అభివృద్ధి

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి సంబంధించి తిరుపతిలో ఉన్న ఎస్వీహైస్కూల్ మైదానాన్ని 84లక్షల రూపాయలతో అభివృద్ధిచేయనున్నామని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. ఈ మైదానంలో టిటిడి ఉద్యోగులు రెగ్యులర్‌గా పలురకాల క్రీడలు ఆడుకునేందుకువీలుగా తీర్చిదిద్దే పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. టిటిడి ఉద్యోగులు ఎస్వీ మైదానంలో ప్రస్తుతం క్రికెట్, వాలీబాల్, షటిల్ కోర్టులతో బాటు రిక్రియేషన్ హాల్లో టేబుల్ టెన్నీస్, క్యారమ్స్, చెస్ క్రీడలూ ఆడేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. రానున్న ఆరునెలల్లో ఇతరక్రీడా పరికరాలను సమకూర్చి, గోడలకు క్రీడాంశాలతో కూడిన చక్కటి పెయింటింగ్‌తో మైదానాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఉద్యోగులుసంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండి భక్తులకు మరింత మెరుగైన సేవలందించాలని జెఇఓ సదాభార్గవి కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యోగసంఘాల నాయకుడు చీర్లకిరణ్ డిప్యూటీ ఇఒ స్నేహలత, ఇఇ మురళి పాల్గొన్నారు.



## అందరికీ మంచిజరగాలని ప్రార్థించా

### తిరుమలలో తెలంగాణ మంత్రి హరీశ్‌రావు

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలంగాణ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా


## మావోయిస్టుల ప్రాబల్యం తగ్గింది

### గిరిజన యువతకు ఉపాధి కల్పనపై పోలీసులు కృషి

### రంపచోడవరం ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తూర్పుమన్యంలో మావోయిస్టులు ప్రాబల్యం తగ్గిందని రంపచోడవరం ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా వచ్చారు. ఎఎస్పీకి రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ఐలు పుష్పగుచ్చాలను ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆయుధ గదిని చూసారు. స్పందన సెల్‌ను చూసి, రికార్డుల తనిఖీలను నిర్వహించారు. పాత్రికేయులుతో మాట్లాడుతూ గిరిజన యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జిడి కానిస్టేబుల్స్‌కు ఎంపికలో గిరిజన యువకులకు రంపచోడవరంలో వైటిసి సెంటర్ నందు ఉచిత వసతులతో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. స్ఫూర్తి, ప్రేరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. గంజాయి, సారా వంటి అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్ళకుండా పరివర్తన అనే కార్యక్రమం ద్వారా తమ పోలీసులు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు నిబంధనలు పాటించని వాహనదారులకు అపరాధ రుసుం వేస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపటంపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను వాహన తనిఖీల్లో చేస్తున్నారన్నారు. ఏరియా డామినేషన్, కల్వర్టు చెకింగ్ వంటి విధులను చేస్తున్నారని తెలిపారు. పాత నేరస్థులు మరలా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి, సారా వైపు వెళ్ళే వారిని నివారిస్తూ ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పనకు పోలీసులు కృషి చేస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, ఎస్ఐలు కె.షరీఫ్, తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, అడిషినల్ ఎస్ఐ యం.యస్. యన్.రాజు, ఎఎస్ఐలు వై.యస్.లత, పి.సత్తిబాబు, హెడ్‌కానిస్టేబుల్‌లు కిషోర్, కేశవ్, మధన్, పాండురంగ, కానిస్టేబుల్ గంగాధర్ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కైలాసనాథుని ధ్వజారోహణం



ధ్వజస్థంభంపై చీరలు అధిరోహించిన అనంతరం పూలవర్షం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రోక్తంగా, కన్నుల పండుగా కైలాసనాథుని తిరునాళ్ళకు ధ్వజపూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పూజల్ని ప్రారంభించారు. సోమవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణ తరువాత బ్రహ్మోత్స వాలకు శ్రీకారం కాగా స్వామి ధ్వజారోహణ ప్రారంభోత్సవం అని చెప్ప వచ్చు. ఉదయం పట్టణ ప్రజలకు దాతలు అందించిన కొత్త వెండిపల్లకీల్లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చి ఆలయానికి చేరుకున్న తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా స్థానిక సంప్రదాయం మేరకు పంచమూర్తుల్ని ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమర దిక్కుగా ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజ స్థంభం తూర్పు అభిముఖంగా దర్శనమిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. ఆలయ ప్రధానర్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్స్ డాక్టర్ స్వామినాథన్(చియ్యా) గురుకుల్ వరదా గురుకుల్, వేదపండితులు, పౌరోహితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ వేదమంత్రాల్ని పఠిస్తుండగా అష్టదిక్పాలకులు, పంచపాలకులు, వరుణదేవుని కలశాల్ని ప్రతి ష్టించారు. వాటి ముందు ప్రధాన కలశాన్ని దాని ముందు హోమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా సంకల్పం జరిపారు. స్వామి అమ్మవార్లకు పండ్లు, పత్రి, పూలతో కూడిన పళ్ళెముల్ని ఊరేగింపుగా నాయకులు, అధికారులు తీసుకొని ధ్వజస్థంభం నుంచి స్వామి గర్భగుడిలో ప్రదక్షిణలు జరిపారు. అనంతరం మళ్ళీ హోమాలు జరిపారు. ఆలయ సంప్రదాయం మేరకు సుమారు రెండు గంటలకుపైగా వేదపండితుల వేదఘోషతో కార్యక్రమాలు సాగాయి. అనంతరం శాస్త్రోక్తంగా మొదట ఆలయం నుంచి ధ్వజ మింటిని ఆధిరోహించారు. ఆ తాడుతో పాటు ధ్వజ సంకేతం కల్గిన పటాన్ని ధ్వజస్థంభంమీదికి అధిరోహింపజేసారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు, వేదమంత్రాలతో పునీతమైన కలశాల్లోని నీటితో ధ్వజస్థంభానికి అభిషేకాలు జరిపారు. బలి ముద్దల నివేదన జరిపాక ఉత్సవర్లకు ధూపదీప నైవేద్యం సమర్పించారు. అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకు దీపారాధన జరిపారు. దాంతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగిశాయి. అనంతరం ధ్వజస్తంభానికి పూలవర్షంతో కనువిందు చేయడం కమనీయదృశ్యంగా మారింది. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు బయ్యా నాగమ్మకుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఓ వికె సాగర్‌బాబు వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఉభయదారులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఇఇ మురళీధర్ రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రఘునాథ్‌రెడ్డి, ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, వెంకటమునిరెడ్డి సుదర్శనం, పిఆర్‌ఓ సుబ్రమణ్యం రెడ్డి పర్యవేక్షణలో ,వారి సిబ్బంది పర్యవేక్షించారు.

కాగా ఈ కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, స్థానిక శాస నసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సతీమణి బియ్యపువాణి, తనయ పవిత్రారెడ్డి, సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, శ్రీదేవి, పాలమంగళం నీల, గోపి గౌడ్, పాలమంగళం రవి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**కాకినాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** నేటినుండి మూడు రోజులపాటు కాకినాడజిల్లాలోని పలు గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న పర్యటనను విజయవంతం చేయాలని జగ్గంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్‌లు కోరారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని వారు తెలిపారు. 15వ తేదీ సాయంత్రం గం: 3.00లకు మధురపూడి విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడనుండి రోడ్డు మార్గాన కోరుకొండ, గుమ్మళ్ళదొడ్డి మీదుగా గోకవరం చేరుకుని, అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి స్థానిక ప్రజలతో మాట్లాడతారని తెలిపారు. అనంతరం కొత్తపల్లి మీదుగా జగ్గంపేట చేరుకుని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. 15న రాత్రి జగ్గంపేటలో బస చేసి, 16నఉదయం జగ్గంపేట నియోజకవర్గం పార్టీ శ్రేణులతో ఫోటో షూట్‌లో పాల్గొంటారన్నారు. అనంతరం పెద్దాపురం నియోజకవర్గంనకు బయదేరి వెళ్తారని నెహ్రూ, నవీన్‌కుమార్‌లు తెలిపారు. అనంతరం చంద్రబాబు పాల్గొనే సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఎఫ్‌సిఐ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా గొర్లె శ్రీనివాసనాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత ఆహార సంస్థకు కన్సల్టేటివ్ సభ్యుడిగా గొర్లె శ్రీనివాస నాయుడు నామినేట్ చేయబడ్డారు. ఈ నియామక పదవి కాలం రెండు సంవత్సరాల వరకు అమలులో ఉంటుంది. ఈక్రమంలో గొర్లె శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నాకు రెండవసారి ఈ పదవి ఇచ్చిన పార్లమెంట్ (రాజ్యసభ) సభ్యులు జివిఎల్ నరసిం హారావుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

అలాగే కేంద్ర వినియోగదారుల వ్యవ హారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రి పీయూష్ గోయల్, సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌటిలు తనను కమిటీ సభ్యునిగా నామినేట్ చేసినందుకు ధన్య వాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేటట్లు చేస్తూ రైతన్నలు పంపించే పాడికి రవాణా ఖర్చులు, గన్ని బ్యాగ్‌లు అందేటట్లు అధికా రులతో సమన్వయం చేస్తూ రైతులు అభివృద్ధికి కృషి చేస్తానని తెలియచేశారు.

## కేశోపనిషత్తుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరాలయ నిర్మాణం

### చారిత్రక కట్టడాలకు కొలువు శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని దర్శించటానికి దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. పురాతనమైన, అపూరపమైన కళాఖండాలను కాపాడటానికి ఎప్పటికప్పుడు పాలకులు ఎంతో కృషిచేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి సూచనలతో ఇటు శివరాత్రి బ్రహోత్సవాల్ని, మరో వైపు పరిపాలనా సంస్కరణల్ని అమలు చేస్తూ, తిరుపతి హథీరాంజీమఠం అదనపు బాధ్యతల్ని పర్యవేక్షించుకుటూ మహాశివరాత్రి నిర్వహిస్తున్నారు. సాధారణంగా పురాతనమైన ఆలయాలను పురావస్తుశాఖ స్వాధీనం చేసుకున్నపుడు వాటి ప్రాధాన్యతను వివరిస్తూ శిలాశాసనాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే కోట్లు రూపాయలు ఆదాయ వనరు లు కల్పిస్తున్న దివ్యక్షేత్రంలో కనీసం గోపురాలకు సంబంధించిన సమాచారం లేకపోవటం గమనించదగ్గ విషయం. ఈ గోపురాన్ని ఎవరునిర్మించారు. ఎప్పుడు నిర్మించారు అనే వివరాలు కూడా లేదు. దాంతో ఇక్కడకువచ్చిన భక్తులు కేవలం 'సర్పదోష నివారణ' పూజలకే పరిమితమౌతున్నారు.

**కేశోపనిషత్తుకు నిదర్శనంగా నిర్మించిన ఆలయం:** కేసోపనిషత్తుకు'నిదర్శనంగా, మానవుడు ఆచరించాల్సిన ధర్మాలకుఅనుగుణంగా ఆలయనిర్మాణంజరిగింది. అయితే ఈచరిత్రను భక్తులకు వివరించే గైడ్స్ కూడా కరువయ్యారు. దాంతో' సర్పదోష నివారణ' పూజలు మినహా ఇక్కడకు వచ్చినభక్తులకు ఎలాంటి సమాచారం అందటంలేదు. దాంతో చారిత్రక కట్టడాల ప్రాధాన్యత చెప్పే దిక్కులేదు.

**ఏక శిలాస్తంభం గురించి తెలిసేదెలా?:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 40 అడుగుల ఎత్తున ఏకశిలా స్తంభాన్ని 1516లో విజయయాత్రను సాగిస్తు శ్రీకాళహస్తికి వచ్చిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయచిహ్నంగా ఏర్పాటు చేశారు. దానిపై రాతి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే భక్తుల సౌకర్యార్థం ఆయన 16 కాళ్ళ మండపానికి సమీపంలో నేడు రాహు-కేతు దోషనివారణ సాధారణ పూజలు జరిపే మండపాన్ని నిర్మించారు. దీనిని నూరుకాళ్ళ మండపం లేదా రాయలవారి మండపం అని పిలిచేవారు. నేడు ఆ పేరు కనుమరుగు అయింది. రాయల వంశంలో చివరి రాజు అచ్యుత దేవరాయులు శ్రీకాళహస్తిలో రాజుగా పట్టాభిషేకం జరిపించుకున్నారు. ఆయన పట్టాభిషేక మహోత్సవం జరుపుకున్న మండపమే కోటా మండపం. అయితే ఈ పేర్లను తారుమారు చేసి నేటి అవసరాలకు దేవస్థానం వాడుకొంటుంది. దాంతో పవిత్రత అటకెక్కింది. సుమారు 15సంవత్సరాల క్రితం ఆలయంలో శిల్పకళ ఎంతో ఆకర్షణీయంగా ఉండేది. ఈ శిల్పాలల్లో నాటి రాజుల చరిత్ర, జీవనవిధానం బావితరాలకు తెలిసేలా ఉండేది. కాని నేడా పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా గేట్లు, దార్లులంటూ గ ందరగోళం సృష్టిస్తున్నారు. ఒకనాడు ఆలయంలో ప్రధానద్వారాల వద్ద నిలబడితే ఎంతో కన్నుల పండుగగా ఉండేది. ఏకశిల విజయస్తంభం, ధ్వజస్తభం చూడటానికి ఉండేది. నేడు ఇక్కడ ఇనుప గ్రిల్స్ వేసి స్తంభాలను బంధించినట్లు చేశారు. గతంలో చూడని వారునేడు ఆ భాగ్యం కొల్పోయారు.

**రాయలవారి గోపురం:** శ్రీకాళహస్తిలో మరో చూడదగ్గ గోపురం. పట్టణానికే తలమానికంగా సుమారు 15 కిలో మీటర్ల వరకు దర్శనమిచ్చే ఈ రాజగోపురాన్ని శ్రీకృష్ణాదేవ రాయులు నిర్మించారు. ఈ గోపురం నుంచి శివరాత్రి బ్రహోత్సవాల్లో స్వామిఅమ్మవార్లు వస్తారు. దీనిని నాడు సుమారు 139అడుగుల ఎత్తుతో నిర్మించారు. దీన్ని నిర్మాణానికి ధర్మరాజుల ఆలయం వద్ద నుంచి రాంప్ వేసినట్లు చెబుతారు. అయితే గోపురం నిర్మాణానికి పనిచేసినా కూలీలు పగలంతా కష్టపడి సాయంత్రం సువర్ణముఖి నదిలో మునిగితే వారుపడ్డ కష్టానికి తగినట్టు బంగారం దొరికేదని ప్రశస్తి అలాంటి మహోన్నతమైన కట్టడం 500 సంవత్సరాల పాటు దేదీప్యమానంగా భక్తుల మనోభావాలకు ప్రతీకగా నిలిచి చివరకు గత ఏడాది మే 26రాత్రి కుప్పకూలింది. ఇక్కడ సుమారు రూ.60కోట్లతో నవయుగ కన్‌స్ట్రక్షన్స్ వారు నూతన రాజగోపురాన్ని నిర్మించారు. దీనికి చుట్టు బంధించినట్లు గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ఆహ్లాదకర వాతావరణం ఉన్నాచూడటానికి అవకాశం లేకుండా ఉంది.

**శివయ్యగోపురం:** ఆలయంలో బిక్షాలగోపురం నుంచి ప్రవేశించి బాలజ్ఞానాంబిక గోపురం నుంచి లోపలికి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది పాతాళ వినాయకుడు. ఆ ఆలయానికి ఎదురుగా ఉన్న గోపురం శివయ్య గోపురం. ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లు ఈ గోపురం నుంచి బయటకువెళతారు.

**తిరుమంజనం వారి గోపురం:** ఆలయంలో స్వామి అమ్మవార్లనుదర్శించుకొని బయటకు వచ్చే భక్తులకు దర్శనమిచ్చేది తిరుమంజనం వారి గోపురం ఈ గోపురం గుండా స్వామి అమ్మవార్ల సద్యోముక్తి ఉత్సవానికి పవిత్ర సువర్ణముః నదివద్దకు వెళతారు. గతంలో ఈ గోపురం పక్కనేఆలయ జీర్ణోద్ధారణకు కృషిచేసిన నాటుకోటుచెట్టియార్ రామనాథం చెట్టియార్ నిలువెత్తు విగ్రహం ఉండేది. దానినినేడు దక్షిణ గోపురం వద్దకు మార్చారు.




**దక్షిణగోపురం:** నేడు ఇది విఐపిల రహదారిగా మారింది. గతంలో ఆలయానికి అతిథి గృహాలు లేని రోజుల్లోఈ గోపురం పవిత్రకు సూచకంగా ఉండేది. కాని నేడు ఈమార్గం గుండానే విఐపిలు, అధికారులు, పాలకులు వస్తుంటారు. పూర్వం బిక్షాల గోపురం నుంచి వచ్చే విఐపిలు నేడు దక్షిణ గోపురం గుండా ప్రవేశిస్తున్నారు. అయితే ఈ గోపురానికి సంబంధించిన ప్రాశస్త్యంను ఎవరూ పట్టించుకోరు. అవసరమైతే గోపురంలో కూడా దుకాణాలు ఏర్పాటుకు అనుమతిస్తారు. ఇలా ఎంతో ప్రాశస్త్యం కల్గిన ఆలయాన్ని శివరాత్రి రోజు దర్శించుకోవటం పుణ్యఫలానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

## సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య మృతి



సీతారామయ్య(ఫైల్)

**హైదరాబాద్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య (72) మంగళవారం ఉదయం 10:30కి నిజాంపేట ప్రగతినగర్‌లోని తన నివాసంలో గుండె సంబంధిత సమస్యతో కన్నుమూశారు. ఆయనకు భార్య సీతా రత్నకుమారి, కూతురు సంధ్యా మాధురి, కుమారుడు నవీన్‌కుమార్ ఉన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన సీతారామయ్య ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, వార్తతోపాటు వివిధదినపత్రికల్లో పనిచేశారు. కథారచయితగా కూడా ఆయన సుపరిచితులు. స్టాక్‌మార్కెట్ స్పెషలిస్టుగా రాణించిన మారేమండ పలు బిజినెస్ పత్రికలను కూడా నిర్వహించారు. కాగా సీతారామయ్య కుమార్తె అమెరికా నుంచి రావడం ఆలస్యం కారణంగా అంత్యక్రియలను 16న నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు నవీన్ కుమార్ తెలిపారు.


VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

**e-Auction Notice**

Rc. No.21/2022/F1/plots Dated.14.02.2023

The VMRDA, Visakhapatnam is proposed to sell the following plots available in various layouts of VMRDA to the public, on "as is where is basis" and applications are invited through GOAP e-auction portal (https://Konugolu.ap.gov.in) as detailed below:-

| | | |
|---|---|---|
| For 37 Plots | Registration from 15-02-2023 to 24-02-2023 | Auction date 27-02-2023 |

For more details visit at VMRDA website www.vmrda.gov.in / Email: e.auctionvmrda@gmail.com/(Help desk Konugolu portal) 08645-246370/71/72/73/74. VMRDA, Contact details: 9989999479, land line No.0891-2755554

Sd/- METROPOLITAN COMMISSIONER, VMRDA

వార్త


ముందుచూపు మరీ మించకూడదు. అసలే లోపిస్తే తెలివితక్కువ అవుతుంది.

-సి సెసిల్

# మహిళా రక్షణ ప్రశ్నార్థకం?

భారతదేశం అంటే సంస్కృతీ, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. కానీ సమాజంలో పూజ్యనీయులైన మహిళల ధన,ప్రాణ రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవమర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మాటల్లోచూపే పూజ్యభావాలే చేతల్లో చూపలేకపోతున్నాం. చట్టసభల్లో మహిళాబిల్లు ఏనాడో అటకెక్కించారు. అన్నిరంగాల్లోనూ సగభాగం మహిళలకు ఇవ్వాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే మహిళారక్షణ విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తను చేసుకుపోతున్నదని పాలకులు పదేపదే చెప్తున్నా మహిళా రక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేస్తున్నా మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు, హత్యలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. బయటకు చెప్పుకోలేక అటు పోలీసుస్టేషన్ గడప ఎక్కలేక తమలో తాము కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక కుల, మతవర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరోకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. సమాజం ఏవైపు నడుస్తున్నదో అర్థంకాదు. ఇక ప్రేమ వివాహం పేరుతో చేస్తున్న మోసాలు అన్నీ ఇన్నీకావు. మోసపోయిన యువతులు మోసం చేసినవారి ఇంటిముందు ధర్నాలు, నిరాహారదీక్షలు చేసిన సంఘటనలు కోకొల్లలు. కొందరు మోసపోయిన వారు పోలీసుస్టేషన్‌కు వెళ్తుంటేమరికొందరు కుమిలి కుమిలి ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. ఇక వేధింపుల గురించి చెప్పక్కర్లేదు. ఈ సంఘటనలలో ఎక్కువశాతం నిందితులు మద్యం, మాదకద్రవ్యాలు సేవించి ఆ మత్తులో వారేం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో దారుణాలకు ఒడిగడుతున్నారు. దళిత అంధ బాలికపై ఒక యువకుడు గంజాయి మత్తులో అసభ్యంగా ప్రవర్తించడంతో పెద్దలు మందలించినందుకు ఆదివారం రాత్రి బాలిక ఇంట్లోకి జొరబడి కత్తితో విచక్షణంగా నరికి చంపిన దారుణసంఘటన చోటు చేసుకున్నది. అసలే విధివంచిత చిన్నతనంలోనే కంటిచూపు కోల్పోయిన ఆ బాలికపై కన్నేసిన ఒక యువకుడు ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరులేని సమయంలో ప్రవేశించి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె తీవ్రంగా ప్రతి ఘటించడంతో వెళ్లిపోయాడు. ఈ విషయం తల్లిదండ్రు లు వచ్చిన తర్వాత ఆ యువతి వారికి చెప్పింది.దీంతో అక్కడున్న ఇరుగుపొరుగువారు యువకుడిని గట్టిగా మందలించారు. తప్పుజరిగిందంటూ మళ్లీ చేయనంటూ బతిమాలుకొనడంతో పెద్దలు కూడా పోలీసులకు ఫిర్యాదు ఎందుకని నచ్చచెప్పడంతో వారు ఇంటికి వెళ్లిపోయారు. రాత్రి తొమ్మిదిగంటల సమయంలో తల్లి బయటకు వెళ్లడం గమనించిన యువకుడు కక్షతో ఇంట్లోకి జొరబడి ఆ యువతిపై దాడిచేసి తలపైన, మెడపైన ఇష్టానుసారంగా నరికాడు. ఆస్పత్రికి తరలించగా సోమవారం ఉదయం ఆ యువతి ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు యధాప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాస్తవంగా ఆ యువకుడికి గతంలో కూడా నేరచరిత్ర ఉన్నట్లు పలుకేసులు నమోదైనట్లు చెప్తున్నారు. ఇక తాను కోరిన భూమి తనకు ఇవ్వలేదని,నవమాసాలు మోసి కనిపెంచిన తల్లి తలనరికి చేతిలోపట్టుకొని పరిసరాల్లో తిరిగిన ఒక ప్రబుద్ధుడు ఆ తర్వాత తాపీగా పోలీసులకు లొంగిపోయాడు.జనగాంజిల్లా మడిగడలో జరిగిన ఈ సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రోజూ ఎన్నో కేసులు జరుగుతున్నాయి. కొన్ని పోలీసుల దృష్టికి రావడం లేదు. ఇలాంటి నేరాలు నిరోధించేందుకు ఎంతమంది పోలీసులను నియమించినా అడ్డుకోవడం కష్టతరమేననే విషయం కొంతమేరకు వాస్తవమే అయినా పోలీసులు,చట్టంపట్ల భయభక్తులు సన్నగిల్లడమే ఇందుకు కారణమని చెప్పొచ్చు. తాడేపల్లిపోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన అంధబాలిక హత్య ఉదంతాన్ని తీసుకున్నా కూతవేటు దూరంలో పోలీసులు ఉన్నారు. చట్టప్రకారం శిక్ష తప్పదని ఆ యువ కుడికి కూడా తెలుసు. అయినా ఈ దారుణానికి ఒడిగట్టాడు. మాదకద్రవ్యాల మత్తే ఆ యువకుడిని అలా రాక్షసుడిని చేసిందని చెప్పొచ్చు. మద్యం, మాదకద్రవ్యాల మత్తులో చేయరాని,చేయకూడని దారుణాలకు ఒడిగడుతున్నారు.ఏదిఏమైనా మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, అత్యాచారాలు, వెంటబడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు.వీరిని రాక్షసులతోపోల్చడం రాక్షసులకే అవమానం. తెలుగురాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ సంఘటనలు పెరిగిపోతున్నాయి. హత్యలు, అత్యాచారాల పరిస్థితి నేరస్తులను కట్టడిచేయలేని నిస్సహాయతను చూస్తే ఎప్పటికీ ఈ నేరాలను నియంత్రించలేమోననిపిస్తున్నది. అలాని పాలకులు ఏమీచేయడం లేదని చెప్పడం లేదు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. చట్టాలు చేస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. అవసరం అయితే చట్టాలకు మరింత పదునుపెట్టాలి. పోలీసుశాఖలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మహిళా భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

బాధ్యతగల వారికి సూది బెజ్జమంత దారి చాలును. బాధ్యతలేని వారికి ప్రపంచమంత వెడల్పు ద్వారం ఉన్నా చాలదు.



శామ్యూల్ జాన్సన్

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.



డేవిడ్ హ్యూమ్

## ప్రజావాక్కు



### ఎందుకీ బేలతనం?

మన రాష్ట్రరాజధాని ఏదంటే మాజీఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుగారు సూటిగాసమాధానం చెప్పలేని పరిస్థితి. కేంద్ర మంత్రిగా వారు స్వయంగా అమరావతి రాజధాని శంకుస్థాపన కార్యక్రమంలోపాల్గొన్నారు.విభజన హామీలవిషయంలో కూడా చిత్తశుద్ధితో కృషి చేశారు.అలాగే ప్రధానిగారు స్వయంగా అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన రాష్ట్రానికి రెండు సార్లుపర్యటనకు వచ్చినాఅమరావతి పురోగతిపై పెదవి విప్పలేదు. అయితే ముఖ్యమంత్రి గారి సోదరిపై తెలంగాణ పోలీసులు దురుసుగా ప్రవర్తించిన వైనాన్ని మాత్రం ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించడం వారి ప్రాధాన్యతలకు అద్దం పడుతున్నది. ఇంతటి భావదారిద్ర్యం గతంలో ఎన్నడూ చూడలేదు. అందరి ఆమోదంతో శాసన వ్యవస్థ ద్వారా ఏర్పడిన రాష్ట్రరాజధాని అమరావతి? అదేన్యాయస్థానం ధృవపరిచింది. అమరావతి రాష్ట్ర రాజధానా కాదా అన్నది కోర్టు విచారణలో లేదు. కోర్టు విచారణలో ఉన్నది శాసన వ్యవస్థ అధికారం మీదనే? ఇంకా ఈ పెద్దలు ముఖం చాటేయడం ఏమిటో ఎలా అర్థం చేసుకోవాలి? వీరి వ్యవహారశైలితో ప్రజలకు వీరిపై మరింత చులకన భావన కలుగుతుందని చెప్పకతప్పదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రేసు కోర్టు నిర్మించాలి

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర రోడ్‌లపై నిర్వహిస్తున్న ఫార్ములా రేసుచూసేందుకు ముచ్చటగా ఉన్నా ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది.అలాగే ఫార్ములారేసు నిర్వహించాలంటే రోడ్‌లు విస్తారంగా ఉండాలి. పైగా ఫార్ములా రేసు ఒక పెద్ద నగరాలకు బ్రాండ్‌గా ఉంటుంది. కావున తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర శివార్లలో రేసు కోర్టు అద్భుతంగా నిర్మించి ఫార్ములా రేసు పోటీలు నిర్వహిస్తే బాగుంటుంది. అలాగే జాతీయ అంతర్జాతీయ క్రీడల నిర్వహనకు హైదరాబాద్‌లో మైదానాలు నిర్మించాలి.

-డి.చాంద్‌బాషా,కర్నూలు

### పరాజయాలకు ఫుల్‌స్టాప్ పడేనా!

రాహుల్‌గాంధీ ఈ మధ్య చేసిన భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన లభించింది. లక్షలాది మంది జనంతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఆయనతో కలిసి నడిచారు. తమ మద్దతును ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం పెరిగింది. రాహుల్ చేసిన పాదయాత్ర ఎన్నికలలో పార్టీ విజయానికి దోహదపడుతుందని వారు నమ్ముతున్నారు. ఏమవుతుందో ఏంటో?

-మిథునం, హైదరాబాద్

### సముద్రంలో చేరుతున్న వ్యర్థ జలాలు

తీర ప్రాంతాల్లోని కొన్ని పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుండడంతో వ్యర్థజలాలన్నీసాగరాన్ని చేరుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థాలు, జలాలను శుద్ధిచేశాకనే బయటకు వదిలిపెట్టాలి. అలాచేయక యధేచ్ఛగా వదిలి వేస్తుండడంతో సముద్ర జీవరాశులు మృత్యువాతపడడమే కాక సమీప భూగర్భజలాలు కూడా కలుషితం అవుతున్నాయి. తాగేందుకు ఈ జలాలను ఉపయోగిస్తున్న ప్రజలు కిడ్నీ, కేన్సర్ వంటి అనారోగ్య సమస్యలు, వివిధరకాల చర్మవ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. పరిశ్రమలు ఎఫిలియంట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ఏర్పాటు చేసుకునివ్యర్థాలను,కలుషిత జలాలను శుద్ధిచేయాలి. లేదా వ్యర్థాలు ఆవిరయ్యేలాజీరోలిక్విడ్ డిశ్చార్జ్,మల్టిపుల్ ఎఫెక్ట్ ఎవాపరేటర్ యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలి. కొన్ని పరిశ్రమలు ఈ నిబంధనలను పాటించక సముద్రాన్ని కలుషితం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేకప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం,బ్రహ్మంగారి మఠం, యాగంటి, మహానంది, కాళహస్తి, ద్వారకాతిరుమల,అన్నవరం ఇలాఅనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి. ఒక్కొక్కసారి యాత్రలకు వచ్చిన యాత్రికులు అస్వస్థతకు గురవుతుంటారు. వారికి వైద్యం అవసరం. ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడతల,రజని ఈవిషయాలను గమనించి పుణ్యక్షేత్రాలలో వైద్యసదుపాయాలు మెరుగుపరచాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### మంత్రిగారి గుడ్డు కథ!

రాష్ట్రంలో ఈ-కార్ రేసులు ఎప్పుడు నిర్వహిస్తారన్న ప్రశ్నకు మంత్రి అమర్‌నాథ్ గారి గుడ్డు కథ విచిత్రంగా ఉంది. వారి భాషలోనే చెప్పాలంటే ఆ కోడినాలుగు సంవత్సరాలుగా బొక్కుతాంది కానీ గుడ్లు పెట్టిన దాఖలాలు లేవు. పాత కోడి పెట్టిన గుడ్లను కూడా పొదగడం ఇష్టం లేక పొడిచి ధ్వంసం చేసింది. మరి ఈనిజం మంత్రిగారికి అర్థం అవుతుందా?రాష్ట్రం ఏర్పాటై ఎనిమిది సంవత్సరాలు అయింది. పాలకుల నిర్వాకంతో రాష్ట్రానికి రాజధానే లేకుండాపోయింది. ఇలా కోడి కత్తి, కోడి గుడ్డు, గొడ్డలి వేటు వంటి కథలు చెప్పుకొని ప్రజలు తృప్తిపడాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జాతీయ ప్రత్యామ్నాయ వ్యూహం ఫలించేనా?

**తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధనకోసం రెండు దశాబ్దాలక్రితం పార్టీ పెడుతుంటే హేళన చేసిన గళాలే ఇప్పుడు జాతీయ ప్రత్యామ్నాయ శక్తి కోసం భారత రాష్ట్రసమితి ఏర్పాటు చేస్తుంటే అవేవ్యాఖ్యలు అవే హేళనలు. కానీ భారత రాష్ట్రసమితి ప్రకటించిన కొద్ది నెలల్లోనే వివిధ రాష్ట్రాలనుండి బిఆర్‌ఎస్‌లో చేరడానికి మద్దతు తెలపడానికి అనూహ్య స్పందన వస్తుంది. నాడు టిఆర్‌ఎస్ కేంద్రంగా రాష్ట్ర సాధన కోసం అడుగులు వేసి గమ్యాన్ని ముద్దాడిన విధంగానే నేడు దేశ రాజకీయాలలో గుణాత్మకమార్పు కోసం జాతీయ ప్రత్యామ్నాయ నిర్మాణపరంపరలో బిఆర్‌ఎస్ నివేదికగా కెసిఆర్ మలచబోతున్న తీరుపై దేశం ఆసక్తిగా ఎదురుచూస్తుంది.**

**డాక్టర్ తిరునహరిశేషు**

పంతొమ్మిదివందల డెబ్బైఏడు తర్వాత భారతదేశ జాతీయ రాజకీయాలలో జనతాపార్టీ, జనతాదళ్, భారతీయ జనతాపార్టీ వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్‌ని ఎదిరించి అధికారంలోకి వచ్చిన బలమైన ప్రాంతీయ రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టాయి. భారతదేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అటు కేంద్ర రాజకీయాలలో ఇటు అనేక రాష్ట్రాలలో తన పూర్వపు వైభవాన్ని ప్రాబల్యాన్ని కోల్పోతుంది. 2014 తరువాత వరుసగా కేంద్రంలో మోడీ నాయకత్వంలో భారతీయజనతా పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర రాజకీయాలలో బలమైన పార్టీగా బిజెపి ఎదిగింది. కానీ తెలంగాణ బెంగాల్, బీహార్, తమిళనాడు, ఢిల్లీ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ లాంటి అనేక కీలక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బలమైన ప్రాంతీయ పార్టీలు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను విభజన రాజకీయాలను వ్యతిరేకిస్తున్నాయి. మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా బలమైన కేంద్రం బలహీన రాష్ట్రాలు అనేక పంథాలో పనిచేస్తుందని భావిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా కెసిఆర్ మోడీకి వారి విధానాలకు వ్యతిరేకంగా దేశంలో గుణాత్మకమైన మార్పు తీసుకురావాలనే సంకల్పంతో బలమైన జాతీయ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని తీసుకొచ్చే క్రమంలో భారత రాష్ట్ర సమితిని దాని అజెండాను ప్రజల ముందు పెడుతున్నారు. ఉత్తరాది ఆధిపత్యం ఉన్న జాతీయ రాజకీయాలలో దక్షిణాది పార్టీల నాయకుల పాత్ర నామమాత్రం అనే చెప్పాలి. ఈ దేశానికి 14 మంది ప్రధానులుగా పనిచేస్తే దక్షిణాది నుండి కేవలం ఇద్దరు మాత్రమే ప్రధాన మంత్రులుగా పనిచేశారు. కానీ సందర్భం, అవకాశం వచ్చినప్పుడు దక్షిణాదికి చెందిన నాయకులు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన నాయకులు జాతీయ రాజకీయాలలో తమదైన ముద్రవేసి తమ ప్రత్యేకతను విలక్షణతను చాటుకున్నారు. అలాంటి వారిలో సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా భారత రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నీలం సంజీవరెడ్డి, దేశాన్ని క్లిష్ట పరిస్థితుల ఉండి బయటపడేసి ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన మాజీ ప్రధాన మంత్రి పివి నరసింహారావు, నేషనల్ ఫ్రంట్‌ద్వారా కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా బలమైనజాతీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసిన ఎన్‌టిరామారావు జాతీయ రాజకీయాలను తమదైన శైలిలో ప్రభావితం చేసిన వారే. మళ్లీ ఇప్పుడు కెసిఆర్ రూపంలో ఒక తెలుగు వాడు జాతీయ రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరించడానికి బిఆర్‌ఎస్‌తో ముందుకు కదులుతున్న వేళ చరిత్రను పునరావృతం చేయబోతున్నారనే చర్చ రాజకీయ వర్గాలలో విస్తృతంగా జరుగుతుంది. దేశంలో గుణాత్మకమైన మార్పు కోసం బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంద్వారా ఈసారి దేశంలో రైతు రాజ్యం అజెండాను కెసిఆర్ ప్రతిపాదిస్తున్నారు. హలం పట్టిన చేతులు కలంపట్టి ప్రభుత్వాలలోకి వస్తే దీర్ఘకాలికంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరికి




దేశం అమెరికా, చైనాల స్థాయిలో అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నారు. వ్యవసాయ సంస్కరణలు రైతు సమస్యల పరిష్కారం దేశవ్యాప్తంగా రైతుబంధు ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, దేశంలో నిర్మించాల్సిన ప్రాజెక్టులు సాగులోకి తీసుకురావలసిన భూమి, రైతాంగానికి ఉచిత విద్యుత్, దళిత సాధికారత కోసం దేశవ్యాప్తంగా దళితబంధు, ప్రభుత్వరంగాల బలోపేతం లాంటి విధానాలు దేశ ప్రజలను నాయకులను ఆలోచింపచేస్తున్నాయి. దేశంలో అన్నిరకాల వనరులుఉన్నా అభివృద్ధిచెందాల్సిన స్థాయిలో దేశం అభివృద్ధి చెందకపోవడానికి ఇప్పటివరకు భారతదేశాన్ని పాలించిన పార్టీలదే పూర్తి బాధ్యతగా భావిస్తున్నకెసిఆర్ తాను ప్రతిపాదిస్తున్న అజెండాతో దేశవ్యాప్తంగా బిఆర్‌ఎస్‌ని విస్తరించి జాతీయ రాజకీయాలలో తనదైన ముద్రవేయాలని భావిస్తున్నారు. బలమైన అజెండా రూపకల్పనలో భాగంగా కెసిఆర్ దేశంలోని మేధావులు, విషయ నిపుణులు వివిధరంగాలకు చెందిన నిష్ణాతులు మేధావులు రైతుసంఘాలు, కార్మిక సంఘాల నాయకులతో విస్తృతమైన సంప్రదింపులు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో విజయం సాధించిన కెసిఆర్ 2023లో జరిగే శాసనసభ ఎన్నికలలో విజయంపై పూర్తి ధీమాతో ఉన్నారు. 2024లో లోక్‌సభ ఎన్నికలకు ముందు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో సాధించే హ్యాట్రిక్ విజయం జాతీయ రాజకీయాలలో కెసిఆర్ మరింత బలం పెంచుకోవడానికి దోహదం చేస్తుందనటంలో సందేహంలేదు. తెలంగాణ రాష్ట్రంలో తాము అనుసరిస్తున్న విధానాలు సంక్షేమ కార్యక్రమాలు మరొకసారి విజయం సాధించడానికి సోపానాలుగా నిలుస్తాయని భావిస్తున్న కెసిఆర్ తాను తెలంగాణలో అనుసరిస్తున్న విధానాలను దేశవ్యాప్తం చేసి తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నినాదంతో బలమైన జాతీయ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని నిర్మించాలని కెసిఆర్ బలమైన ఆకాంక్షగా కనిపిస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధనకోసం రెండు దశాబ్దాలక్రితం పార్టీ పెడుతుంటే హేళన చేసిన గళాలే ఇప్పుడు జాతీయ ప్రత్యామ్నాయ శక్తి కోసం భారత రాష్ట్రసమితి ఏర్పాటు చేస్తుంటే అవేవ్యాఖ్యలు అవే హేళనలు. కానీ భారత రాష్ట్రసమితి ప్రకటించిన కొద్ది నెలల్లోనే వివిధ రాష్ట్రాలనుండి బిఆర్‌ఎస్‌లో చేరడానికి మద్దతు తెలపడానికి అనూహ్యస్పందన వస్తుంది. నాడు టిఆర్‌ఎస్ కేంద్రంగా రాష్ట్ర సాధన కోసం అడుగులు వేసి గమ్యాన్ని ముద్దాడిన విధంగానే నేడు దేశ రాజకీయాలలో గుణాత్మకమార్పు కోసం జాతీయ ప్రత్యామ్నాయ నిర్మాణపరంపరలో బిఆర్‌ఎస్ నివేదికగా కెసిఆర్ మలచబోతున్న తీరుపై దేశం ఆసక్తిగా ఎదురుచూస్తుంది. ఖమ్మంలో నిర్వహించిన తన మొదటి బహిరంగ సభతో ప్రారంభమైన బిఆర్‌ఎస్ ప్రస్థానం నాందేడ్ మీదుగా భువనేశ్వర్ వైపు పయనిస్తూ దేశవ్యాప్త ప్రయాణానికి సిద్ధమవుతుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర నుండి ప్రజాప్రతినిధులు టిఆర్‌ఎస్‌లో చేరడం, ఛత్తీస్‌గఢ్ నుండి అమిత్ జోగి, గుజరాత్‌నుండి మాజీ ముఖ్యమంత్రి శంకర్ సింగ్ వాగేలా బిఆర్‌ఎస్‌లో చేరడానికి సిద్ధపడటం,ఆమ్ ఆద్మీపార్టీ సమాజ్ వాది పార్టీ, వామపక్షాలు,జనతాదళ్ సెక్యులర్ విసికె లాంటి పార్టీలు టిఆర్‌ఎస్‌తో కలిసి నడవడానికి అంగీకరించడం, దేశంలోని మరొక తొమ్మిది రాజకీయ పార్టీలు భవిష్యత్తులో కెసిఆర్ ప్రతిపాదిస్తున్న అజెండాతో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తితో కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కెసిఆర్ లాంటి సుదీర్ఘరాజకీయ అనుభవం ఉన్న నాయకుడు ఉద్యమనేత దేశ రాజకీయాలలో గుణాత్మకమైనమార్పు సాధనలో విజయం సాధిస్తే అది దేశానికి ఉపయోగం. ●

# ‘శ్రీ గంధం’ అక్రమ రవాణాను ఆపలేరా!

**దాసరి ఆళ్వారస్వామి**

తెలుగు రాష్ట్రాల్లో శ్రీగంధం చెట్ల దొంగతనాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.ఈవిషయంలో చర్యలు తీసుకోమని సంబంధిత అధికారులకు రైతులు మనవి చేసుకుం టున్నారు. తెలంగాణ శ్రీగంధంరైతు పరస్పర సహకార పొదుపు సంఘం 2021లోనే తెలంగాణ రాష్ట్ర చీఫ్‌సెక్రటరీకి వినతి పత్రం సమర్పించుకుంది. శ్రీగంధం పెంపకం వల్ల రైతులకు ఆదాయం సమకూరటంతో పాటు ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో ఆదాయం సమకూరుతుం దని ఆ వినతిపత్రంతో వివరణలు ఇచ్చారు. ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి కె.రవీంద్రరెడ్డి,అధ్యక్షులు పి ఇస్తారపురెడ్డి,ఆంధ్రప్రదేశ్ శాండల్ వుడ్ అండ్ రెడ్ శాండర్స్ గోయర్స్ అసోసియేషన్ 2022 నుంచి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్ర క్రిమినల్ చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్‌ఫారెస్ట్స్,ఎపిలకు వినతి పత్రాలు పంపుతూ శ్రీగంధం చెట్ల దొంగతనాలు అరి కట్టించాలని కోరుతూ, ఆ దొంగతనాల వల్ల ప్రభుత్వాలు లక్షల రూపాయలు కోల్పోతున్నాయని వివరణ ఇచ్చారు. ఈ సంస్థ జి.పి.రావు రాష్ట్రాల ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పిం చుకున్నా శ్రీగంధం ఎగుమతి అవకాశాలు మెరుగుపడలేదు. సరికదా దొంగతనాలు మాత్రం పెరిగిపోతూఉన్నాయి. రైతులకు నిద్రపట్టని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలోని కోదాడ, మహబూబ్‌నగర్, శంషాబాద్ లాంటి చోట్ల శ్రీగంధం చెట్లు నరుక్కు పోవడంతో రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆంధ్రాలోని కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా శ్రీగంధం చెట్లు దొంగలు నరుక్కుపోగా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా ఆ సంస్థ అధ్యక్షులు జి.పిరావు, రాష్ట్ర డిజిపి ఫారెస్ట్ కన్జర్వేటివ్‌లకు కూడా ఆ దొంగతనాలను అదుపు చేయమని విన్నవించుకున్నారు. దొంగలను అదుపు చేసిన సంఘటనలు ఇంతవరకూ వెలుగు చూడలేదు. దొంగత నాలు మాత్రం పెరిగిపోతున్నాయి. జి.పి.రావు శ్రీగంధం దొంగి లించడం వల్ల ప్రభుత్వాలకు జిఎస్టీ, ఇతర సుంకాల ద్వారా ఎంతమేరకు నష్టం వాటిల్లుతుందో వివరణ ఇవ్వడం కూడా జరిగింది. తెలంగాణలో అడ్డాకుల మండలం, ముత్యాలం పల్లెకు చెందిన విజయభాస్కరరెడ్డి పొలంలోని తొమ్మిది శ్రీగంధం చెట్లను దొంగిలించిన సంగారెడ్డి జిల్లా ఝుతాసంగం మండలం,



పూర్వనాయక తండాకు చెందిన రాథోడ్ రవీందర్, రాథోడ్ శ్రావన్, రాథోడ్ గోపాల్‌ను అరెస్టు చేసి, రిమాండుకు తరించినట్లు భూత్పూరు సి.ఐ రజితారెడ్డి మీడియాకు తెలిపారు. రమేష్ రాథోడ్ ఖుర్దూస్ అనే మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు కూడా సి.ఐ వివరించారు. ఇంతకు మించి శ్రీగంధం దొంగలను అరెస్టు చేసిన సంఘటనలు వెలుగు చూడలేదు. ఇటీవల కృష్ణాజిల్లా, నూజివీడు డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ శ్రీగంధం రైతుల సదస్సును ఏర్పాటు చేసి శ్రీగంధం చెట్లను కాపాడుకోవడానికి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఏ గ్రామంలో ఏ రైతు ఎన్ని శ్రీగంధం చెట్లు పెంచుతున్నారో తెలుసుకునేందుకు పోలీసుశాఖ ప్రయత్నా లు చేస్తుందన్నారు. నూజివీడుకు సమీపంలోని ఒక గ్రామం రెండు రోజుల క్రితం శ్రీగంధం చెట్ల దొంగతనం జరగడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. పోలీసులు ఈ విషయంలో చర్యలు చేపట్టకుంటే శ్రీగంధం సాగు ఆగిపోతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ శ్రీగంధం రైతుల సహకారసంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఆంధ్రచీఫ్ సెక్రటరీ పంపిన పత్రంలో శ్రీగంధం అతి విలువైనది.అనేక నాణ్యమైన ఉత్పత్తుల తయారు చేయడానికి పనికివస్తుంది. విదేశాలకు ఎగుమతి చేసే అతి విలువైనది అని వివరించారు. అలాంటి శ్రీగంధం దొంగలు పెరిగిపోతున్నారు. ఇందిరాపార్కు నుంచి జూపార్కు నుంచి శ్రీగంధం చెట్లు దొంగిలించబడ్డాయి. ఈ సంఘటనలతో భయ కంపితులైన రైతుల పొల్లాల్లో కూడా ఈ చెట్లు దొంగిలించడం ప్రారంభమైంది. ఈ దొంగతనాలను అరికట్టి రైతుల ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్నికోరారు. రక్షణ సెల్ఫ్‌ప్రొటెక్షన్ ఏర్పాటు చేసి లైసెన్స్ ఆయుధాలను కూడా అందించాలని విన్నవించుకున్నారు. శ్రీగంధం సాగులో ఉన్న ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రిపూట గస్తీ పెంచాలని కూడా విన్నవించారు. శ్రీగంధం లైసెన్స్ దారులను గుర్తించి వారి వద్ద ఉండే స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి, వారు ఏ రైతు వద్ద శ్రీగంధం కొంటున్నారు? ఎవరికి అమ్ముతున్నారు? అనే వివరాలను ప్రభుత్వ అధికారులు సేకరించగలిగితే రైతుల చెట్లను నరుక్కుపోతున్న స్మగ్లర్ల చర్యలు తగ్గి, దొంగతనాలు తగ్గుతాయని కూడా వివరించారు. శ్రీగంధం రైతులకు ‘నైట్ విజన్’ సిసి కెమెరాలు సబ్సిడీతో అందించి సోలార్‌ఫెన్సింగ్లను, సోలార్ కెమెరాలను కూడా సబ్సీడీతో అందించాలి. శ్రీగంధం నూనెతీసే పరిశ్రమలు కూడా ప్రభుత్వం స్థాపించాలని ఆ వినతి పత్రంలో సూచించారు. ఇవి నెరవేరితే శ్రీగంధం సాగు పెరుగుతుంది. ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. ●

# ఉక్కు ప్రైవేటీకరణపై రెండేళ్లుగా ఆందోళనలు

**రామకిష్టయ్య సంగనభట్ల**

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్దఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెరలేచి రెండుళ్లు అయింది. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి.అమృతరావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమం ఫలితంగా నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు ఆరువేల ఎకరాలను, 1970లో దానం చేశారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలు అయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి పదివేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమినిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ. 3,897.28 కోట్ల అంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యంగల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవడానికి 20ఏళ్లు పట్టింది. పూర్వసంయుక్త రష్యాసహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సిఎం బ్రహ్మానందరెడ్డి కృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ అండ్ కోసమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూపకల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పం దం కుదిరింది. 1982జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యో గస్తుల పట్టణానికి శంకుస్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్‌నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కుసంస్థగా విడివడిగా గుర్తింపు పొంది నది. వైజాగ్ స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారత దేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీదారు. ఇది విశాఖపట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడిం ది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9వేల కోట్లకు



చేరుకుంది. 1992ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి నరసింహారావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటిసారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతర సంస్థలపై ఆధారపడటంతో 1998-2000 సంవత్సరంలో ఖాయిలాపరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ, విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80 శాతం జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా,దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారతదేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎంటిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3 ఎం.టికి పెంచే రూ.8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పాలనలో దాని ఉత్పత్తిసామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం భారతదేశం, ఆసియా మైనర్‌లలోనే అతిపెద్దది.సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ముడిపదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగమన కారణాల వల్ల 7.3 మిలి యన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గింది. విశాఖస్టీల్ ప్లాంట్‌కు సొంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడంవల్ల యేటా విశాఖ స్టీల్ సుమారు మూడువేలకోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటా స్టీల్,స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడిసరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడిబొగ్గు సరఫరాపై విశాఖప్లాంట్ ఆధారపడి ఉండటం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలురావడం తథ్యమనే భావనతో కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ప్రాణత్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కుసంస్థ నేడు ప్రైవేట్‌పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేకపోతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్నిరాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ ప్రజలహక్కు అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్సార్సీపీతోపాటు టిడిపి, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్, ఆల్‌ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఇండియన్‌నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లతో కూడిన ఉమ్మడి కార్యాచరణకమిటీ పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖస్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్రప్రభుత్వం

# వర్సిటీని సందర్శించిన ఆర్.నారాయణ మూర్తి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** ప్రముఖ నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్ .నారాయణ మూర్తి మంగళవారం వర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంలో వీసి ఆచార్య రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వర్సిటీని సందర్శించడం చాలా ఆనందంగా ఉందని నారాయణ మూర్తి అన్నారు. వీసి స్పందిస్తూ మీరు తీసే చిత్రాలు చాలా అభ్యుదయంగా ఉంటాయని, సమాజపు తీరును కళ్ళకుకట్టేలా ఉంటాయని అన్నారు. పేదలు, అణగారినవర్గాల వారి ఇతివృత్తంలో వచ్చిన పలు సినిమాలు ఆకట్టుకున్నాయని కొనియాడారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డా॥ నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్, రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ డా॥కిరణ్మయి, అడ్మిషన్ల డైరెక్టర్ ఆచార్య హరిబాబు, డా॥బాలమురళీ, వికాస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, సిఇ నర్సా రెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వార్త



# పోలీస్ టూరిస్ట్ ఔట్ పోస్ట్ ప్రారంభం

**విజయవాడ క్రైం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త** విహారయాత్రలకు సౌకర్యార్థం, టూరిస్ట్‌లకు అవసరమైన సమాచారాన్ని అందించాలనే ఉద్దేశ్యంలో రాష్ట్రంలోని పలు ముఖ్య ప్రదేశాలలో ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ ఔట్ పోస్ట్‌లను వర్చువల్ పద్దతిలో సిఎం జగన్మోహనరెడ్డి మంగళవారం ప్రారంభించారు. నగరంలోని పున్నమిఘాట్, ప్రకాశం బ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన ఇంద్రకీలాద్రి టూరిస్ట్ పోలీస్ అవుట్‌పోస్ట్, భవానీ

## పర్యాటకుల భద్రత కోసమే ఈ ఔట్ పోస్ట్‌లు సిపి క్రాంతి రాణా టాటా

ఐలాండ్, ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోస్ట్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిపి క్రాంతి రాణాటాటా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా మాట్లాడుతూ పర్యాటకుల భద్రత, వారు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రశాంతంగా పర్యటనలను పూర్తి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ పోలీస్ ఔట్ పోస్ట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఔట్ పోస్ట్‌లో మూడు షిఫ్ట్‌లలో షిఫ్ట్‌కి ఇద్దరు సిబ్బంది చొప్పున 24 గంటలు పర్యాటకులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. నగరంలోని, చుట్టుపక్కల లోని అన్ని ముఖ్య పర్యాటక ప్రదేశాల గురించి, హాస్పిటల్స్, హోటల్స్ తదితర సమాచారంపై పూర్తి అవగాహన వారు కల్గి ఉంటారన్నారు. వచ్చిన యాత్రికులకు పూర్తి వచ్చిన పర్యాటకుల సమాచారం అందించే విధంగా వారికి శిక్షణనివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి విశాల్ గున్ని, డిసిపి మేరీ ప్రశాంతి, అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి, కనకదుర్గ టెంపుల్ ఇఓ భ్రమరాంబ, పశ్చిమ డివిజన్ ఎసిపి డాక్టర్ హనుమంతరావు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ టూరిస్ట్ ఔట్‌పోస్ట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# ప్లాస్టిక్ వాడకం నిషేధం ద్వారా క్యాన్సర్ వ్యాధి అరికట్టవచ్చు

### - ఎంపిహెచ్‌సి డాక్టర్ దివిజ వెల్లడి

**ఎ కొండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో 13 విలేజ్ హెల్త్ క్లీనిక్స్‌లో మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో




అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు మండల పిహెచ్‌సి డాక్టర్ ఆర్ దివిజ తెలిపారు. ఎంపిహెచ్‌సి వద్ద గ్రామ ఉపసర్పంచ్ అక్కసాని రమేష్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలిశెట్టిపాడు గ్రామంలో జరిగిన ర్యాలీలో డాక్టర్ వి.స్వాతి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్థానిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఎంపిహెచ్‌సి జరిగిన ర్యాలీలో పిహెచ్‌సి సిబ్బంది, పిహెచ్‌ఎన్ దయామణి, హెచ్‌వి రాజేశ్వరి, మండల హెల్త్ సూపర్‌వైజర్, ఎం.బాలమురళీకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ వై.శ్రీనివాసరావు, ఎంపిహెచ్‌ఎ జోసెఫ్, ఎఎన్‌ఎం శిరీష, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతిఒక్కరు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్లాస్టిక్ వాడకం నిషేదించడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని అరికట్టవచ్చని డాక్టర్ దివిజ తెలిపారు. పిల్లలకు జంక్‌ఫుడ్స్, స్ట్రీట్ ఫుడ్స్ అలవాటు చేయవద్దని, వంటలలో ఫుడ్ కలర్స్ వాడరాదని స్త్రీలు పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్ రాదని, ప్రతి ఒక్కరు యోగా ధ్యానం, ఉదయం పూట నడక, సైక్లింగ్ చేయడం అలవాటుగా మార్చుకోవాలని, పొగతాగడం, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని డాక్టర్ దివిజ కోరారు.

# అతావుల్లా బాబా వల్లి అల్లా దర్గాలో భక్తిశ్రద్ధలతో రజ్జబ్ పర్వదినం

### - హిందూ, ముస్లీం, క్రైస్తవ, సిక్కు మతస్తులు భక్తి భోదన

**ఎ కొండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో మంగళవారం రజ్జబ్ నెలను పురస్కరించుకొని హజరత్ ఇమామె జాఫర్ సాదిఖ్



(ర.అ) వారి పేర నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా వలి అల్లా దర్గా ప్రాంగణంలో పాయసం - కజ్జికాయలు (ఖీర్-పూరీ) దివ్య ప్రసాద సమారాధన కార్యక్రమాన్ని పీఠాధిపతి నజ్జాదా నషీన్ పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ సాబ్ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్దలతో నిష్టతో కులమతాల కతీతంగా హిందూ, ముస్లీం, క్రైస్తవ, సిక్కు మతస్తులు దర్బార్‌కు వచ్చిన వేలాది మంది భక్తులకు అందచేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, ఢిల్లీ, యు.పి, మహారాష్ట్ర, బీహార్, చత్తీస్‌గఢ్, చెన్నయ్, ఎంపి తదితర రాష్ట్రాల నుండి అతావుల్లా బాబా భక్తులు దర్గాకు వచ్చి దివ్య ప్రసాదాన్ని స్వీకరించి బాబా ఆశీస్సులు పొంది, మొక్కుబడులు తీర్చుకొని భక్తిభావన చాటుకున్నారు. ఈ ప్రసాదం అనంతరం దర్గాకు వచ్చిన వేలాది మందికి భక్తులు మహాదివ్య అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, పిఎసిఎస్ చైర్మన్ గుర్రాల వెంకటరావు, మదీనా మస్జిద్ ముతవల్లి ఎంఎ ఖాదర్ మొహియుద్దీన్, టిడిపి నాయకులు బెజవాడ శంకర్, మోర్ల తిరుపతిరావు, మేకల జాన్, రామారావు, మరీదు చలపతిరావు కొండెపాటి వెంకటసుబ్బారావు, బెజవాడ ఆదిశేషు, సిపిఐ, సిపిఎం జనసేన పార్టీలకు చెందిన శ్రేణులు కార్యకర్తలు బాబా తనయులు జాఫర్ సాదిఖ్ తనయ బొగ్దాద్, తాజ్ ఖాదర్ బాబు పాల్గొని ప్రసాదం అందచేశారు.

# సమాజంలో స్త్రీ పురుషులు సమానమే

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** మానవ సమాజంలో మనుషులంతా సమానమే అని స్త్రీ, పురుషుడు అనే లింగభేదం చూపకుండ అందరిపట్ల సమానత్వం ప్రదర్శించాలని యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి అన్నారు. వర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రంలో రెండు రోజులుగా యూజిసి సహకారంతో జరుగుతున్న వైలెన్స్ యాన్ ఇంపెడిమెంట్ టు ఉమెన్ ఎంపవర్‌మెంట్ అనే జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య స్వరూపరాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలపైనే హింసలు ఎందుకు జరుగుతున్నాయనే ప్రశ్న వేశారు. మహిళలపై జరిగిన హింసలను సెటిల్‌మెంట్‌లతో సరిపెట్టకుండా చట్టబద్ధంగా కఠిన శిక్షలు పడేలా వ్యవస్థలు చర్యలు తీసుకోవాలన్నారు. చట్టాల అమలులో జాప్యం లేకుండా ఉన్నట్లయితే బాధ్యులకు శిక్షతో పాటు బాధితులకు న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సాధికారత అంటే నిత్యం ఏదో ఒకమూలన మహిళలు హింసకు గురికావడం కాదన్నారు. వారిలో ఆత్మస్థైర్యం నింపాలన్నారు. పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారని గుర్తుచేశారు. చాలా దేశాలను పాలిస్తున్నవారిలో మహిళలు ఉన్నారని అది సాధికారతకు నాంధిగా పేర్కొన్నారు. డొమెస్టిక్ వైలెన్స్ సెల్ లీగల్ కౌన్సెలర్ కె.పద్మ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసలను అరికట్టడానికి అనేకరకాల చట్టాలున్నాయని, మహిళలు హింసలను అధిగమించాలంటే మొదట పురుషులు, మహిళలు సమానమే అనే నినాదం తీసుకురావాలన్నారు. వర్సిటీ సోషల్‌సైన్స్ డీన్, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై ఆర్థికంగా, సామాజికంగా, సైకలాజికల్‌గా హింసలు జరుగుతూనే ఉన్నాయని వాటిని


పరిశోధకులకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి

అధిరోహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న వక్తలకు, అధికారులకు, పత్రసమర్పణ చేసిన పరిశోధకులకు సదస్సు డైరెక్టర్ డా॥కె.వి.శాంతిశ్రీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్టిఫికెట్‌లు అందజేశారు.

# నాశిరకం ఇసుక వాడుతున్నారు

**చాట్రాయి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త**
మండలంలోని చిన్నంపేట గ్రామంలో సిమెంట రోడ్లు నిర్మాణంలో నాశిరకం ఇసుక వాడుతున్నారని దీనిని వెంటనే నిలిపివేయాలని మండల పరిషత అభివృద్ధి అధికారి మురళీమోహన్ హెచ్చరించారు. ఇటీవల గడగడపకు మన ప్రభుత్వంలో భాగంగా చిన్నంపేటకు 20లక్షలు మంజూరు కావటంతో సిమెంట్ రోడ్లు నిర్మాణం



చేపట్టారు. దీనిలో ప్రభుత్వ ఎస్టిమేట్ ప్రకారం ఇబ్రహీంపట్నం నుండి ఇసుక తీసుకు వచ్చి వాడాల్సి ఉండగా తమ్మిలేరులోని ఇసుక ఉపయోగించటంపై ఆయన మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. నాశిరకం ఇసుక వాడుతున్నారని చిన్నంపేటకు చెందిన కొమ్ము అర్జునరావు ఫిర్యాదు చేయటంతో ఆయన స్వయంగా పరిశీలన చేసి పనులను నిలిపివేశారు. అంతేకాకుండా పంచాయితీ రికార్డులను కూడా స్వయంగా పరిశీలించగా జనరల్ ఫండ్సుకు సంబందించిన రిజిష్టరు, సమావేశాలకు సంబందించిన రికార్డులు లేకపోవటంపై సచివాలయ సిబ్బందిపై జిల్లా కలక్టరుకు, జిల్లా పంచాయితీ అధికారులకు రిపోర్టు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ అంచనాల ప్రకారం పనులు చేయించాలని నాశిరకం వాడుతుంటే ఏమి చేస్తున్నారని పంచాయితీరాజ ఎ.ఇ.తోపాటు, సచివాలయ ఫీల్డు అసిస్టెంట్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో జరుగుతున్న పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తామని ఎటువంటి లోపాలు ఉన్నా సహించేది లేదని ఆయన చెప్పారు.

# ఈ క్రాప్ చేయించుకోకుంటే రైతులే నష్టపోతారు

**కొత్తగూడెం(చాట్రాయి)ఫిబ్రవరి14, ప్రభాతవార్త** రైతులందరూ తమ పంటలను ఈ క్రాప్ చేయించుకోకుంటే నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుందని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టరు శారద చెప్పారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఈ క్రాప్ ప్రకారం పంటలు ఉన్నాయా లేవా అనే విషయాన్ని స్వయంగా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు

మహాశివరాత్రి సందర్భంగా నారాకోడూరులో సిద్ధమవుతున్న ప్రభలు (ప్రభాతవార్త ప్రతినిధి - గుంటూరు)



వేసిన పంటలను ఈక్రాప్ చేయించుకొని ఈ కెవైసీ చేయించుకోవాలని లేని పక్షంలో రైతుభరోసా కాని రైతు భీమా కాని వర్తించదని చెప్పారు. వాతావరణం ఇబ్బందులవల్ల పంట నష్టపోతే రైతులకు పైసా పరిహారం కూడా రాదని అందువల్ల రైతులు గమనించాలని ఆమె కోరారు. ఇప్పటికీ రైతులు ఎవరైనా నమోదు చేయించుకోకుంటే రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి నమోదు చేయించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.శివశంకర్, గ్రామరెవెన్యూ కార్యదర్శిలు, రైతులు, ఎం.పి.ఇ.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా మంత్రులకు, ఎమ్మెల్యేలకు పచ్చబొట్టు వేయించుకోండి

### జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల


**తెనాలి, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమ విషయాల్లో చూపించాల్సిన ఆసక్తిని ఇంటింటికి స్టిక్కర్లు



వేయడంలో చూపిస్తున్నారని, స్టిక్కర్లు వేయడం కాదు మీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు పచ్చబొట్టు వేయించండి పక్కకు వెళ్ళకుండా ఉంటారని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పాలకుల తీరును ఎద్దేవ చేశారు. తెనాలిలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మనోహర్ పలు ప్రాంతాల్లో పర్యటించి సభ్యత్వ నమోదులు చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను ఇంటింటికి తిరిగి వైసిపి స్టిక్కర్లు అంటించాలని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పిపోకుండా పచ్చబొట్లు వేయించి ప్రజలకు చూపించమని ఆ విధంగానైనా జగనన్నకు వారంతా తోడుగా ఉంటారేమో చూద్దామని ఎద్దేవ చేశారు. ఇంటింటికి స్టిక్కర్లు అంటించడం, మొబైల్ ఫోన్లు మీద స్టిక్కర్లు అంటించడం చూస్తుంటే సిఎంకు పబ్లిసిటీ పిచ్చి పట్టిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి ఆ పార్టీకి ఒక బాధ్యత ఉంటుందని, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన బాధ్యతపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బండారు రవికాంత్, తోటకూర రమణరావు, షేక్ ఇస్మాయిల్ బేగ్, పసుపులేటి మురళి, షేక్ జాకీర్ హుస్సేన్, మందాల శ్రీనివాస్, దివ్వెల మధుబాబు, యర్రు వెంకయ్యనాయుడు, గుంటూరు కృష్ణమోహన్, వల్లెం మురళి తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతబడి కలకలం

**కృష్ణారావుపాలెం(చాట్రాయి)ఫిబ్రవరి14, ప్రభాతవార్త**
ఒక ప్రవేటు స్కూల్ సంబందించిన బస్సులో చేతబడి చేసినట్లు ఉండటం చాట్రాయి మండలంలోని కృష్ణారావుపాలెంలో కలకలం రేగింది. వివరాల ప్రకారం విస్సన్నపేట వికాస్ స్కూల్‌కు సంబందించిన బస్సు నిత్యం కృష్ణారావుపాలెంలో రాత్రి ఉండి ఉదయాన్నే విద్యార్థులను ఎక్కించుకొని విస్సన్నపేట తీసుకు వెళ్తుంది. అదేక్రమంలో మంగళవారం కూడా బస్సు ఎక్కేందుకు విద్యార్థులు రావటంతో బస్సులో పసుపు కుంకమతో ముగ్గులు వేసి నిమ్మకాయలు, అన్నం ముద్దలు కనపడటంతో విద్యార్థులు ఒక్కసారిగా భయపడి పారిపోయారు. ఎవరో చేతబడి చేశారని భయంతో వణికిపోవటంతో గ్రామంలోని పలువురు వచ్చి సదరు పరిస్థితిని పరిశీలించారు. ఇది ఎవరో కావాలని చేశారని ఒకరు, అకతాయిలు చేసిన పని అని మరికొందరు వాదనలు చేసుకున్నారు. అయితే విషయం వికాస్ కళాశాల యాజమాన్యా నికి తెలియటంతో వేరే బస్సును పంపి విద్యార్థులను కళాశాలకు తీసుకువెళ్లారు. దీనిపై చాట్రియ పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.



# సైక్లింగ్ ఫర్ హెల్త్ క్యాన్సర్ వ్యాధికి అవగాహన కలిగి ఉండాలి

**ఎ కొండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**ఎ కొండూరు మండలం రామచంద్రాపురం హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో మంగళవారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించినట్లు కమ్యూనిటీ హెల్త్ ఆపీసర్ ఎందీప్తి తెలిపారు. సైక్లింగ్ ఫర్ హెల్త్ క్యాన్సర్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకు ముందు స్థానిక జడ్పీ హైస్కూలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగా శిక్షణ హెల్త్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం అశోక్ కుమార్, గ్రామ సచివాలయ సెక్రటరీ మరీదు నాగబాబు, హెల్త్ సెక్రటరీ సిహెచ్ అరుణ, ఆశ, అంగన్‌వాడీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాంపస్ ఇంటర్వ్యూలకు 54మంది ఎంపిక

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** వర్సిటీలోని డా॥వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 54మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. ఈనెల 8న జరిగిన శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ నిర్వహించిన వ్రాత పరీక్షల్లో 136మంది, క్యాంపస్ ఇంటర్వ్యూలకు 54మంది ఎంపకయ్యారు. ఇందులో మెకానికల్-18, ఇసిఇ-18, ఇఇఇ-18మంది ఉన్నారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య రాజశేఖర్ విద్యార్థులను అభినందించి ఉద్యోగాలకు ఎంపికైన వారు ఆయా సంస్థల అభివృద్ధిలో ముఖ్యభూమిక పోషించాలన్నారు. సంస్థ ఎదుగుదలతో మనమూ ఎదగవచ్చునన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ తౌసిఫ్ అహ్మద్‌లను వీసి అభినందించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, డా॥గోపీకృష్ణ తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్

### -మూడురోజుల పాటు అలరించనున్న జాతీయస్థాయి వేడుకలు-సందడి చేయనున్న సినీతారలు-ఆయా రాష్ట్రాల నుంచి 50వేల మంది విద్యార్థులు రాక

**పొన్నూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వమించే జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయని వీసి, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. తొలి రోజు కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యూత్ సర్వీసెస్ అండ్ స్పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ వాణీమోహన్, గౌరవ అతిథిగా ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ హాజరవుతారని చెప్పారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల నుంచి 50వేల మంది విద్యార్థులు తరలి రానున్నారని చెప్పారు. విజ్ఞాన్ మహోత్సవ పోటీల విజేతలకు విలువైన నగదు బహుమతులను అందజేస్తామన్నారు. మహోత్సవ్‌లో మొత్తం 82ఈవెంట్లను నిర్వహిస్తామని వెల్లడించారు.

**మహోత్సవ్‌లో సందడి చేయనున్న సినీ తారలు:**
బుధవారం నుంచి జరగనున్న విజ్ఞాన్ మహోత్సవ్‌లో సినీతారలు సందడి చేయనున్నట్లు చెప్పారు. ఈ నెల 17న విడుదల కాబోతున్న సార్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా డైరెక్టర్ వెంకీ అట్లూరి, హీరోయిన్ సంయుక్త మీనన్, ప్రముఖ కమెడియన్ హైపర్ ఆది సందడి చేయనున్నారు. అంతేకాకుండా బెదురులంక 2012 సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో కార్తికేయ, హీరోయిన్ నేహాశెట్టి వస్తున్నట్లు చెప్పారు.

**82 ఈవెంట్ల నిర్వహణ:**విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్‌లో మొత్తం 82ఈవెంట్లను నిర్వహించున్నట్లు చెప్పారు. తొలుత నిర్వహించే స్పోర్ట్స్ ఫీట్‌లో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నీస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు పోటీలు ఉంటాయన్నారు. వీటితోపాటు కల్చరల్స్, లిటెరరీ, ఫైన్ ఆర్ట్స్, ఫ్యాషన్, మ్యూజిక్, డాన్స్, స్పాట్‌లైట్, థియేటర్ ఆర్ట్స్ వంటి తదితర రంగాలను కలుపుకొని సాంకేతిక, సాంస్కృతికాంశాల్లో జాతీయస్థాయి పోటీలు ఉంటాయని చెప్పారు. దేశవ్యాప్తంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొననున్నట్లు చెప్పారు.



# అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కిలిగడ్డ సాహితీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్ద



ఎత్తున నిధులు మంజూరు చేయడంతో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణం వంటివి చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో చేపట్టాల్సి పనులకు సంబంధించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు కేటాయిస్తున్నారని, వాటి ద్వారా ప్రధాన్యాతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్య, తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు పనిచేయాలన్నారు. పాలనను సులభతరం చేసేందుకు ఏర్పాటు చేసిన సచివాలయాల ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలన్నారు. తహశీల్దార్, ఎంపిడిఓ, గృహనిర్మాణశాఖ ఇతర శాఖల అధికారులు సచివాలయాలను తరచు సందర్శిస్తూ అక్కడ అందిస్తున్న సేవలను పరిశీలించాలన్నారు. అర్హులందరికీ న్యాయం చేయడమే ధ్యేయంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. శాఖల వారీగా ఆయా శాఖల అధికారులు ప్రగతిని వివరించారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, జడ్పీ ఉపాధ్యక్షురాలు అనూరాధ, వైస్ ఎంపిపి పసుపులేటి శ్రీనివాసరావు, వివిధశాఖల అధికారులు, ఎంపిటిసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచన చేయాలని ఏపిటిఎఫ్ అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కార పోరాట ఉద్యమంలో భాగంగా మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ నలబొట్ల వాసుకు వినతిపత్రం అందజేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 12వ పిఆర్సీ,



ఉపాధ్యాయుల జీతాలు ప్రతి నెల ఆలస్యం కాకుండా సకాలంలో ఖాతాల్లో జమచేయాలని, ఇంకా అనేక సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి నోచుకోక విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. జగన్మోహనరెడ్డి వారంలో సీపిఎస్‌ను రద్దు చేస్తామని చెప్పి నాలుగేళ్ళు అవుతున్నా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలన్నారు. ఖాళీగా ఉన్న 50వేల ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసినవారిలో ప్రధానకార్యదర్శి కె.భానుమూర్తి, కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఎంఎం ఖుద్దూస్, సయ్యద్ చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు

**కొల్లిపర,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ప్రభుత్వం జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు కల్పిస్తుందని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని దావులూరు,కొల్లిపర గ్రామాల్లో జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు



మాట్లాడుతూ గృహ నిర్మాణాలను ప్రారంభించిన లబ్ధిదారులకు ప్రభుత్వం వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుబ్బారావు,గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక,పంచాయతీ కార్యదర్శులు భార్గవ్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితుల్ని అన్ని విధాల ఆదుకుంటాం

**తెనాలి, ఫిబవరి 14, ప్రభాత వార్త** : పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులోని నాజరుపేటలోని గాంధీ ఇర్విన్‌పార్కు సమీపాన కొణతాల రమాదేవి నివాసంలో విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం బాధితులను మంగళవారం ఎమ్మెల్యే శివకుమార్ పరామర్శించారు. తమ వంతు ఆర్థిక సహాయం అందజేసి ప్రభుత్వం



తరపున కూడా తగు సహాయం అందేలా చూస్తామని ఎమ్మెల్యే శివకుమార్ బాధితులకు హామీ ఇచ్చారు.

# అవాంతరాలను అధిగమిస్తూ సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**తెనాలి, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు, ప్రజల్లో మమేకమవుతూ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి కార్యచరణలో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో పట్టణంలోని 31వ వార్డులో మంగళవారం ఎమ్మెల్యే శివకుమార్, సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులతో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ గోగిరెడ్డి మానసారెడ్డి, వైసిపి నాయకులు వెంట రాగా గడప గడపకు వెళ్ళి గత మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, ఆయా



కుటుంబాలు పొందిన లబ్ధి వివరాలను తెలుసుకుంటూ వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించే విదంగా అధికారులకు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు చేరువుతున్న తీరును తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం చేయాలనుకున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళడమే గడప గడపకు మన ప్రభుత్వం ఉద్దేశ్యంగా ఎమ్మెల్యే శివకుమార్ వివరించారు. పకృతి భీభత్సాన్ని తట్టుకుని ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మంచి మనస్సు, దూరదృష్టిమరెవ్వరికి లేవని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దుండి చినబాపిరెడ్డికి ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 100రోజుల ఎన్టీఆర్ చిత్రాల ప్రదర్శన కార్యక్రమంలో మంగళవారం పెమ్మసాని ధియేటర్‌లో సత్యహరిశ్చంద్ర చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం పౌరాణిక, రంగస్థల కళాకారులు, తబల విధ్వాంసులు దుండి చినబాపిరెడ్డికి ఎన్టీఆర్ పురస్కారాన్ని కమిటీ నిర్వాహకులు అందజేశారు. బిట్రా రాంబాబు, మస్తాన్, షరీఫ్, జిలాని, రబ్బాని, తదీర్,



అబ్దుల్ రఫీ, తదితరులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతు రాజు, అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, సోమవరపు సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం ఇంటికి దీపం ఇల్లాలే చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పేదల సంక్షేమమే వైకాపా ధ్యేయం

**కర్లపాలెం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే ధ్యేయంగా రా ష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించటం జరగుతుందని మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి అన్నారు. మండల పరిదిలోని చింతాయపాలెం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కోనాను గ్రామ ప్రజలు పూలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం చెపట్టిన కార్యక్రమాల బ్రోచర్‌ను ఇంటింటికి తిరిగి వివరిస్తున్నామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పధకాలను నేరుగా ఇంటికివెళ్ళి అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. అందరికి ప్రభుత్వ పదకాలు అందాలనే ఉద్ధేశ్యంతో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా లబ్ధిదారుల చెంతకు పథకాలనుఅ oదిస్తున్నామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు,ఇవ్వని అనేక పదకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడులో అశువులు బాసిన వీరజవాన్లకు నివాళులు

**బాపటరూరల్,,ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** భారతీయులందరూ ఫిబ్రవరి 14వ తేదిని బ్లాక్ డేగా గుర్తించుకోవాలని బాపట్లనియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. పట్టణంలోని విజయలక్ష్మిపురంలోని బాపట్లనియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో 2019వ



సంవత్సరం ఫిబ్రవరి14 వ తేదిన జమ్మూకాశ్మీర్ లోని పుల్వామ జిల్లాలో పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన బాంబ్ బ్లాస్ట్ దాడిలో 40 మంది అశువులు బాసారన్నారు. వారందరికి నివాళులు అర్పించాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు.వారి అత్మకు శాంతి చేకూరాలన్నారు. అమరులైన జవానులకు జోహార్లు అర్పిస్తూ భారతదేశ సైనికుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని పట్టణ పుర వీదుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ తోట దుర్గారావు,సీనియర్ మాజీ సైనికులు జెట్టి జోసఫ్,మాజీ సైనికోద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం వలన ఆరోగ్యం

**రేపల్లె,ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** ప్రతిరోజూ వ్యాయామం చేయడం వలన ఆరోగ్యం చేకూరుతుందని తహశీల్దార్ మల్లిఖార్జునరావు అన్నారు.మంగళవారం కేంద్రరాష్ట్రప్రభుత్వాల అదేశాల ప్రకారం అజాధిగా అమృత్ లో బాగంగా జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు పట్టణంలో సైకిల్‌ఫర్ హెల్త్ అనే నినాధంతో 600 మంది విద్యార్థులతో రెండు కిలోమీటర్లు సైకిల్‌ర్యాలీ



నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్యాన్సర్‌వ్యాదిఅధికంగా ఉంటుందని దానిని నివారించెందుకు సైకిల్ తొక్కడం ఉదయం.సాయింత్రం వ్యాయామం చేయడం వాకింగ్ చేయడం వంటివి ఆరోగ్యకరమన్నారు.పరిమిత మైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.విజయసారధి,కమ్యూనిహెల్ సెంటర్ వైద్యులు.మలేరియాసబ్‌యూనిట్ డాక్టర్ ,టిబి సూపర్‌వైజర్,మండల విద్యాశాఖాధికారి టి.నవీన్‌కుమార్,డిప్యూటీ తహశీల్దార్ వీరవసంతరావు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే మానసిక ఆరోగ్యం సాధ్యం

**రేపల్లె,,ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** వ్యాయామంతోనే మానసిక ఆరోగ్యం సాధ్యమని మండల విద్యాశాఖాధికారి నవీన్‌కుమార్ అన్నారు. స్థానిక భాష్యం పాఠశాల్లో మంగళవారం ఇన్‌ర్‌జోనల్ స్పోర్ట్స్‌మీట్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఈవో నవీన్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అటల పోటీలలో కూడా పాల్గొనాలన్నారు.అటల ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి



ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేడు విద్యార్థులు ఎక్కువ సమయాన్ని సెల్‌ఫోన్‌లు వాడడానికే పరిమితం అవుతున్నారన్నారు.వీటి వినయోగం తగ్గించాలన్నారు. గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు గెలుపుకోసం కృషి చేయాలన్నారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధికారి హృదయరాజు,పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి,ప్రధానోపాద్యాయురాలు లక్ష్మి ప్రసన్న,ఉపాద్యాయినీ,ఉపాద్యాయులు ,పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

## సైకిల్ తొక్కడం ద్వారా ఆరోగ్యం పధిలంగా ఉంటుంది

**బాపట్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** సైకిల్ తోక్కడం ద్వారా ఆరోగ్యం ఎంతో పధిలంగా ఉంటుందని మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్ అన్నారు.స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆయుష్మాన్‌భారత్ కార యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం నిర్వహించిన సైకిల్ ర్యాలీని మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్ జెండాఊపి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ తోక్కడం ఉత్తమమన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా మన ప్రాణాలను రక్షించుకోవాలన్నారు.నిరంతరం సైకిల్ వాడకం ద్వారా శరీర దారుఢ్యం మెరుగుపడుతుందన్నారు అదే విధంగా మానసిక ఒత్తిడి నుంచి విముక్తి కల్గుతుందన్నారు. విద్యార్థిదశ నుంచే సైకిల్ వాడకంద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు.విద్యార్థులందరూ ప్రతి రోజూ సైకిల్ తొక్కి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధిత టికాల అదికారి వెంకటేశ్వర్లు,జిల్లా మలేరియా అధికారి రాజ్‌కుమార్,పట్టణ ఆరోగ్యకేం ద్రాల వైద్యాధికారులు,సూపర్‌వైజర్‌లు,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇదేం ఖర్మ కార్యక్రమం

**పొన్నూరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇదేం ఖర్మ అనే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మంగళవారం 24వ వార్డులో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని కోరిన జగన్మోహనరెడ్డికి ప్రజలు అవాశం ఇచ్చారని, అయితే ఇచ్చిన అవకాశాన్ని జగన్మోహనరెడ్డి దుర్వినియోగం చేశారన్నారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా విస్మరించారన్నారు. ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడంలో



విఫలమైందన్నారు. దీంతో ప్రజలు ఇలాంటి ప్రభుత్వాన్ని ఎందుకు ఎన్నుకొన్నామా..? అనే ఆలోచనలో పడ్డారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈసారి వైకాపాకు తగినరీతిలో బుద్ధి చెప్తారన్నారు. నరేంద్రకుమార్ వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో నరేంద్రకుమార్‌కు ప్రతి ఒక్కరూ నరేంద్రన్నా ఈసారి నిన్నే గెలిపించుకొంటామన్నా అని నరేంద్రకుమార్‌కు తెలిపారు. జగన్మోహనరెడ్డి పాలనలో విసిగి వేశారిపోతున్నామని నరేంద్రకుమార్‌కు తెలిపారు. రోజు రోజుకు ఇదేం ఖర్మ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుండడంతో నరేంద్రకుమార్ కూడా ఉత్సాహంగా, ఉల్లాసంగా కన్పించారు. ఇక నరేంద్ర వెంట నడుస్తున్న యువత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో సఫలీకృతులవుతున్నారు. నరేంద్రన్నా ఈసారి మా ఓటు నీకేనన్నా అంటూ మహిళలు, యువకులు, వృద్ధులు చెప్తూ నరేంద్రకుమార్‌ను ముందుకు నడిపించారు. ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసే కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు. పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొనిగల అంకమ్మరావు స్వగృహానికి వెళ్ళి కొద్దిసేపు ముచ్చటించారు. ఈసారి తనకు మద్దతుగా ఉండాలని నరేంద్రకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో అలపర్తి చంద్రమోహన్, మాదల వెంకటేశ్వరరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్; షేక్ బాజిసాహెబ్, లక్ష్మీనారాయణచౌదరి, బుడ్డా వీరయ్య పాల్గొన్నారు.

# గృహాలు నిర్మించుకోవటానికి రుణాలు మంజూరు

**కొల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** జగనన్న గృహాలు నిర్మించుకునేవారికి బ్యాంకులద్వారా రుణాలను అందజేసినట్లు ఎంపిడిఓ సత్యనారాయణరావు తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జగనన్న గృహాలను నిర్మించుకునే డా ్వక్రా మహిళలకు నగదును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ



ప్రాజెక్ట్ డైరెక్టర్ బి అర్జునరావు చేతులమీదుగా అందజేశారు. ఈ రుణాలను మండలంలోని తాడిగిరిపాడు గ్రామానికి చెందిన ఇరువురికి రూ.35వేల చొప్పున రూ.70వేలు, బొద్దులూరుపాడు గ్రామానికి చెందిన ఇరువురికి రూ.50వేలు చొప్పున రూ.లక్ష కొల్లూరులోని భారతీయస్టేట్‌బ్యాంక్, జిడిసిసిబ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి జెవిఎస్‌ఆర్‌కె వరప్రసాద్, ఎఇ జి సాంబయ్య, సిసిలు గోల్డా మీరే, ప్రభాకరరావు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాలపై అవగాహన ర్యాలీ

**కొల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** ప్రస్తుత కాలంలో వ్యాయామంద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రవిబాబు అన్నారు. మండల కేంద్రమైన కొల్లూరులో ఆరోగ్య సంరక్షణపై ర్యాలీ మంగళవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన



ఆయుష్మాన్‌భారత్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ వ్యాయామం చేయటం వల్ల ఆరోగ్యకరమైన శారీరక బరువు, ఒత్తిడిని తగ్గించటానికి రక్తపోటు నియంత్రించటానికి, ఉత్సాహంగా ఉండటానికి, మంచి నిద్రరావటానికి, కాన్సర్ నివారణకు ఉపయోగపడుతుందన్నారు. ఈ ర్యాలీలో సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్తేరు రాణి కుటుంబానికి 2లక్షలు ఆర్థిక సహాయం అందజేత

**తాడేపల్లి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** తాడేపల్లి ఎన్టీఆర్ కట్టపై ఆదివారం హత్యకు గురైన 17ఏళ్ళ మైనర్ బాలిక ఏస్తేరురాణి కుటుంబానికి రూ.2లక్షల ఆరి ్థకసాయాన్ని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అందించారు.తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఎస్తేరు రాణి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి చంద్రబాబు నాయుడు సానుభూతితో పంపిన రెండు లక్షల చెక్‌ను మృతురాలి తల్లికి



అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,తాడేపల్లి పట్టణ అధ్యక్షురాలు అన్నె కుసుమ,మంగళగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు పత్రిపల్లి కృష్ణవేణి,కార్యదర్శి దివ్వెల కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# రబీ సాగుచేసే రైతులు పంట నమోదు చేయించుకోవాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** మండలంలో రబీ సాగు చేసే రైతులందరూ తప్పని సరిగా వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు సిహెచ్ తిరుమలాదేవి కోరారు. మండల పరిధిలోని ఆరెమండ, కొండముది, మన్నవ గ్రామాల్లో మంగళవారం రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలాదేవి మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ లోపు ఈకెవైసి తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. దూరప్రాంత రైతులు వారి భూమి ఉన్న



రెవెన్యూ గ్రామాల్లో ఆర్బీకెలకు వెళ్ళి ఈకెవైసి పూర్తి చేయించుకోవాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలకు వచ్చే రైతులందరూ వారి యొక్క ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుకి అనుసంధానం అయిన ఫోన్ నెంబరు కూడా తీసుకుని రావాలన్నారు. సామాజిక తనిఖీ పూర్తి అయిన పిదప ఈకెవైసి అయిన వారందరికీ వారి ఫోన్‌కి మెస్సేజ్ పంపబడుతుందన్నారు. అందులో రైతుపేరు, పంటపేరు, రకము, విస్తీర్ణం మొదలగు వివరాలు నమోదు అయి ఉంటాయన్నారు. వాటిని సరిచూసుకొని వివరాలను భద్రపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, ఆర్బీకె సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని చింతలపూడి జడ్పీ పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలలో మౌళిక వసతుల గురించి చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి అడిగి తెలుసుకొన్నారు. పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన సిలబస్ ఎంత వరకు పూర్తి అయింది, వారి యొక్క ప్రగతిని అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను తీర్ధిద్దాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా

**క్రోసూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** సచివాలయంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నందు మంగళవారం హెల్త్ మేళా కార్యక్రమంతో సైకిల్ ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కల్పించడం జరిగింది.



ఆరోగ్యకరమైన ఆహార అలవాట్ల గురించి, యోగా, నడక, ధ్యానం, సైక్లింగ్ మొదలైనవి ఆచరించడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. మాంసాహారం తగ్గించి శాఖాహారం, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని, మంచినీరు ఎక్కువగా త్రాగాలన్నారు. ధూమపానం, మద్య పానం లాంటి అలవాట్లకి దూరంగా ఉండాలని వివరించారు. అసంక్రమణ వ్యాధులైన బిపి, షుగర్, క్యాన్సర్ మొదలగు వ్యాధుల గురించి అవగాహన కల్పించి, వ్యాధితో బాధపడేవారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం క్రోసూరు మండలంలోని అన్ని గ్రామాలలో జరిగింది. ఏఎన్ఎంలు, ఎంఐహెచ్‌పి, ఆశా, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండలంలోని పాకాలపాడు గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారులు పర్యటించారు.



వ్యవసాయశాఖ కమిషనరేట్ కార్యాలయం నుండి వచ్చిన రత్న మంజుల, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఐ.మురళి, జిల్లా వ్యవసాయ అధికారి సి.హెచ్.రవికుమార్ తదితరులు గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పంటల సాగుపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదే విధంగా రబీ పంటలో రైతులు ఏ పంటలను సాగు చేశారు, ఈ పంట నమోదు చేయించుకొని వైఎస్సార్ ఉచిత పంట భీమాను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టపరిహారం సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, విఆర్ఓ కె.వీర నరసింహారెడ్డి, విహెచ్ఏ తస్లీమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని బిజెపి నాయకులు కోరారు.



స్థానిక తాడువాయి రాములు భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, కట్టా శంకరరావు, ఇ.నారాయణ, చందోలు వెంకట మల్లికార్జునరావు, మురారిశెట్టి కోటేశ్వరరావు, ఎద్దులదొడ్డి రమేష్, కుంచనపల్లి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ 14వతేదీ వచ్చినా పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సకాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించాలన్నారు.

# ఘనంగా భీమినేని వందనాదేవి జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి భీమినేని వందనాదేవి పుట్టిన రోజును పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు.



ముందుగా మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు శాలువాతో వందనాదేవిని సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య, జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి వక్కింటి అజయ్, సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, 29వ వార్డు కౌన్సిలర్ షేక్.జానీబాషా, గన్నమనేని శ్రీనివాసరావు, గంగూరి వెంకట్రావులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూటన్స్ విద్యార్థుల ప్రతిభ

**మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్తః** మాచర్ల మండలం అలుగురాజుపల్లిలోని న్యూటన్స్ విద్యార్థులు మంగళవారం కళాశాలలో జరిగిన క్యాంపస్ డ్రైవ్‌లో తమ ప్రతిభను చూపారు.




టెక్ మహేంద్ర కంపెనీ ఆధ్వర్యాన క్యాంపస్ డ్రైవ్ జరుగగా కళాశాలకు చెందిన 66 మంది బీటెక్ విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ జగదీశ్వరరెడ్డి, డీన్ సందీప్‌రెడ్డిలు అభినందించారు.

# ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలి

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్తః** ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.



పట్టణంలోని రింగురోడ్డులో నూతనంగా నిర్మించిన నిత్య సహాయమాత ఆలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తోటి వారి పట్ల దయతో మెలగాలన్నారు. తోటి వారి పట్ల స్నేహపూర్వకంగా మెలిగినప్పుడే ఘర్షణలకు తావు లేకుండా ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పీఆర్కేను ఆలయ పెద్దలు దుశ్శాలువలు, మెమెంటోలతో సన్మానించారు.

# ఫంక్షన్‌కు వెళ్లి వస్తూ కుడి కాలువలో పడి యువకుని గల్లంతు



**మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్తః** ఫంక్షన్‌కు వెళ్లి వస్తూ కుడికాలువలో యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం రాత్రి మండలంలోని తాళ్లపల్లి కుడి కాలువ వద్ద చోటుచేసుకుంది. మండలంలోని కంభంపాడుకు చెందిన షేక్ బాషా (28) బేల్దార్ మేస్త్రీగా జీవనం సాగిస్తున్నాడు. సోమవారం తన స్నేహితులతో కలిసి నాగార్జున సాగర్‌లో పుష్పలంకరణ వేడుకకు హాజరయ్యారు. తిరిగి కంభంపాడు వెళ్తుండగా మార్గ మధ్యంలోని తాళ్లపల్లి కుడి కాలువ వద్ద స్నానానికి ఆగారు. స్నానం చేస్తుండగా కాలువ ప్రవాహానికి బాషా కొట్టుకుపోయాడు. కుటుంబసభ్యులు గాలించినప్పటికీ ఆచూకీ తెలియలేదు. విజయపురిసౌత్ ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేశారు.

# కంభంపాడు, గన్నవరం వద్ద రైలు గేటు మూసివేత

**మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్తః**

మండలంలోని కంభంపాడు, గన్నవరం వద్ద రైలు గేటను మంగళవారం మూసివేశారు. రైలు పట్టాల మధ్య మరమ్మతుల నిమిత్తం ఈ చర్య తీసుకున్నట్లు నడికుడి రైల్వే అధికారులు తెలిపారు. బుధవారం కూడా రైలు గేటు మూసివేస్తున్నట్లు చెప్పారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# పని చేయని నగరదీపికలను తొలగిస్తాం

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య విధుల నిర్వహణలో అలసత్వం వహించే నగరదీపికలను, శానిటేషన్ సిబ్బంది, అధికారులను ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని తక్షణమే నోటీసులు ఇచ్చి తొలగించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాలిచ్చారు.



రెండవ రోజు మంగళవారం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్‌పై పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామిరెడ్డిపేట, ప్రకాష్‌నగర్‌ల లో పర్యటించడం జరిగిందన్నారు. బ్యాంక్ స్ట్రీట్‌లో చెత్త నిర్వహణ సరిగా ఉండకపోవడంతో శానిటరీ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి శానిటరీ అసిస్టెంట్ ఆంజనేయులకు మెమో జారీ చేశారు. చెత్త ఎవరూ రోడ్లపై వేయవద్దన్నారు. కళ్యాణ మండపాలు, కొబ్బరిబొండాలు, హోటల్స్ వ్యర్థాలు తమవద్దే ఉంచుకొని పురపాలక సంఘ సిబ్బందికి అందించాలన్నారు. వారానికి నాలుగైదు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌ను పారిశుద్ధ్యంపై నిర్వహిస్తామన్నారు. పట్టణంలోని పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భూమిరెడ్డి కొండారెడ్డి, మాగులూరి రమణారెడ్డి, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హై లెవల్ బ్రిడ్జిని నిర్మించాలి : సిపిఐ

**రొంపిచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలం మాచవరం, మర్రిచెట్టుపాలెం గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ చప్టాను హై లెవల్ బ్రిడ్జిగా మార్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం పోరుబాట గోడ పత్రికలను ఆవిష్కరించారు. అదే విధంగా జగనన్న ఇళ్ళకు రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. టిడ్కో ఇళ్ళ లబ్దిదారులకు సత్వరమే వాటిని స్వాధీనం చేయాలన్నారు. మార్చి 2వతేదీన విజయవాడలో పోరుబాట కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా కాసా రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైదన వెంకట్, అంజిరెడ్డి, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాకు 20 ద్విచక్ర వాహనాలను అందజేత

**నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** హీరో మోటార్స్ కార్పోరేషన్ 20 ద్విచక్ర వాహనాలను పల్నాడు జిల్లా పోలీస్‌శాఖకు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు.



మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ద్విచక్ర వాహనాలను ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో పోలీస్ సిబ్బంది పర్యటించి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఈ ద్విచక్ర వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ వాహనాల ద్వారా ప్రజలకు సత్వర సేవలందించేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో హీరో మోటార్స్ సమాజం పట్ల తమకున్న బాధ్యతను ఇదే విధంగా కొనసాగించాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, ఆర్.ఐ.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ యాత్రతో వైకాపాకు ఓటమి ఖరారు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** లోకేష్ యాత్రతో రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ ఓటమి ఖరారైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.



మంగళవారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని 5వ వార్డు క్రిష్టియన్‌పాలెంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన గురించి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. లోకేష్ చేపట్టిన పాదయాత్రతో అధికారపార్టీ నాయకులకు చెమటలు పడుతున్నాయన్నారు. ప్రభుత్వంపై ప్రజలు పూర్తిస్థాయి అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితిలో పాలకులు ఉన్నారన్నారు. రైతు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేదన్నారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశంపార్టీదే విజయమని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభల నిర్మాణానికి డాక్టర్ అరవింద్‌బాబు ఆర్థిక సహాయం

**నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వద్ద జరిగే తిరునాళ్ళకు సంబంధించి నిర్మించే ప్రభలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంగళవారం తెలిపారు. పార్టీ కార్యాలయంలో చింతలపాలెం గ్రామంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్మించే ప్రభకు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, వినాయకరావు తదితరులు డాక్టర్ అరవింద్‌బాబును కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం ఎంతో పవిత్రమైందని తెలిపారు. త్రికోటేశ్వరస్వామి దయతో నరసరావుపేట ప్రాంతం ఎల్లప్పుడు ప్రశాంతంగా ఉంటుందని, ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ అభయాంజనేయస్వామి తిరునాళ్ళ

**నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**



వినుకొండ రోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి వారి తిరునాళ్ళ మహోత్సవాన్ని బుధవారం వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పరుచూరి ఉదయ్‌కిషోర్ మంగళవారం తెలియజేశారు. ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక వేడుకలు జరుగుతాయన్నారు. ప్రతి ఏడాది వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రభలు, మిమిక్రి, కోలాటం, మ్యాజిక్ షో జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

# హోరాహోరీగా ఎడ్లపందాలు

**మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్తః**



రెంటచింతల మండలంలోని సత్రశాల వద్ద రాష్ట్రస్థాయి ఎడ్లపందాలు హోరాహోరీగా సాగుతున్నాయి. మంగళవారం జాక్‌పాట్ విభాగంలో ఎడ్ల పోటీలను నిర్వహించారు. జీడీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి పోటీలను ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల నుంచి వందలాదిగా రైతులు తరలివచ్చి పోటీలను తిలకిస్తున్నారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి.

# వరికపూడిశెల ప్రాజెక్టు కోసం జనసేన పోరాటం చేస్తుంది

### జనసేన జిల్లా కార్యదర్శి నిశ్శంకరరావు శ్రీనివాసరావు

**బొల్లాపల్లి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ప్రాజెక్టును ప్రారంభించాలని జనసేన జిల్లా కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు అన్నారు.



జనసేన పార్టీ నాయకులు వరికపూడిశెల ప్రాంతాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణ అంశం ఓటు బ్యాంకుగా మాత్రమే ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు చూశాయని చిత్తశుద్ధితో వ్యవహరించలేదని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు 100 గ్రామాలకు పైగా తాగునీరు అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని త్వరలోనే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని చెప్పారు.

# ఈపూరు తహాశీల్దార్‌గా వెంకటేశ్వర్లునాయక్ బాధ్యతలు



**ఈపూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** ఈపూరు మండల తహాశీల్దార్‌గా వెంకటేశ్వర్లునాయక్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటి తహాశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఈపూరు మండలానికి తహాశీల్దార్‌గా రావడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన విజయజ్యోతికుమారిని కలెక్టర్ కార్యాలయంకు ఎటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

# మహిళలకు రక్షణ కల్పించలేని సిఎం వెంటనే రాజీనామా చేయాలి

### : రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా

**చిలకలూరిపేట, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలో కంటిచూపు లేని 17 ఎళ్ల యువతిపై గంజాయి మత్తులో రాజు అనే కిరాతకుడు నరికిచంపటం దారుణమని రాష్ట్ర తెలుగుమహిళ



ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, తెలుగు మహిళ నాయకులు ఆరోపించారు. మహిళలకు రక్షణ కల్పించలేని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్‌చేశారు. దీనికి నిరసనగా తెలుగు మహిళ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయం నుంచి నల్లకండువాలు రిబ్బన్లు ధరించి నరసరావుపేట రోడ్‌లోని జాతీయ రహదారిపై రాస్తరోకో నిర్వహించారు. ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలో జరిగిన ఈ సంఘటన మహిళలకు ముఖ్యమంత్రి ఏ విధంగా రక్షణ కల్పిస్తున్నారో తేట తెల్లం అవుతుందని వారు అన్నారు. గంజాయి తాగిన రాజు కంటిచూపులేని యువతి ఎస్తేరురాణి టెడ్డీబేర్‌తో ఆడుకుంటున్న సమయంలో కత్తితో తలమీద దాడిచేసి నరికి దారుణంగా చంపాడు. ముఖ్యమంత్రి నివాస ప్రాంతమంతా రౌడీషీటర్లు, గంజాయి, బ్లేడు బ్యాచ్‌లు స్వైర విహారం చేస్తున్నా ముఖ్యమం త్రికి కాని పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి కాని పట్టటం లేదని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలు చూస్తుంటే నేరస్తులను ప్రోత్సహించేలాగ ఉన్నాయని వారన్నారు. చట్టాలను సరిగా అమలుచేస్తే మహిళల రక్షణకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ప్రభుత్వం దిశా చట్టం తీసుకువచ్చినా ఇప్పటివరకూ ఒరిగిందేమిలేదని వారు ఎద్దేవా చేశారు. కళ్లు కానరాని యువతిని దారుణంగా చంపిన రాజును కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు అమరా రమాదేవి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ నజీరున్నీసా బేగం, పట్టణ అధ్యక్షురాలు అనితాబాయి, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు మిద్దెల వనితాబాయి, టిడిపి మహిళ కౌన్సిలర్లు రాయని హరిత, కంచర్ల కరుణకుమారి, కొత్తకుమారి, కూనల ప్రమీల, పాములపాటి శివకుమారి, లక్ష్మితిరుమల, జంగా సుజాత, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రచయిత అద్దేపల్లి భరత్‌కుమార్‌కు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సాహితి పురస్కారం

**చిలకలూరిపేట, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** ప్రముఖ నాటకరచయిత అద్దేపల్లి భరత్‌కుమార్‌కు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన తెలుగు విశ్వవిద్యాలయంలో సాహితి పురస్కారం అందచేశారు. అద్దేపల్లి రాసి ప్రచురించిన నవ్వించేనాటికలు అను గ్రంధానికి గతనెలలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటి హైదరాబాద్ వారు నాటక పక్రియలో సాహితి పురస్కారాన్ని ప్రకటించారు.



అద్దేపల్లి భరత్‌కుమార్ 25 సంవత్సరాలపాటు ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ చిలకలూరిపేట డిపోలో కండక్టర్‌గా పనిచేసారు. అనంతరం హైదరాబాద్‌లో విధులు నిర్వహించి డిప్యూటి సూపరిండెంట్‌గా 2017వ సంవత్సరంలో పదవి విరమణ చేశారు. సాహిత్యం పట్ల అభిరుచి కలిగి ఉండటంతో 1980వ సంవత్సరం నుంచి కథలు, కవితలు రాసి పత్రికలకు పంపుతుండేవారు. అదేవిధంగా హస్య నాటికలు రాసి ఆకాశవాణికి పంపగా అవి ఆకాశవాణిలో ప్రసారమయ్యాయి. భరత్‌కుమార్ ఇప్పటివరకు 5పుస్తకాలు ప్రచురించారు. వాటిలో చైతన్యజ్యోతి, చెట్టుమాట్లాడింది, చెమక్కులు, కాకి సందేశం, నవ్వించే నాటికలు ఉన్నాయి. ఈ నాటికలన్ని చిలకలూరిపేటకు చెందిన అమెచ్యూర్ డ్రెమెటిక్ అసోసియేషన్ తరుపున షేక్ షఫీ దర్శకత్వంలో చిలకలూరిపేటకు చెందిన కళాకారులు పలు పరిషత్తులలో ప్రదర్శించి ఉత్తమ ప్రదర్శనతోపాటు వ్యక్తిగత బహుమతులు గెలుచుకున్నారు. అద్దేపల్లి రాసిన హస్యనాటికలలో ఆలీతో సరదాగా నాటిక ఇప్పటివరకు 65 చోట్ల ప్రదర్శనలకు నోచుకొంది. వీటితోపాటు తను రచించిన పలు హస ్యనాటికలు పలు పరిషత్తులలో అనేక బహుమతులు గెలుచుకున్నాయి. కాగా అద్దేపల్లి ఈ పురస్కారం అందుకోవటం పట్ల చిలకలూరిపేటకు చెందిన కళాకారుల బృందం, విసిహెచ్‌కె ప్రసాద్, కొత్తశివ, ఆళ్ల హరిబాబు, అంబటి బాలస్వామి, లహరి, ఎవి శివయ్య, పలు పరిషత్‌ల నిర్వాహకులు అభినందనలు తెలియచేశారు.

# అనధికార విద్యుత్ చౌర్యంపై దాడిచేసి 5.25లక్షలు అపరాధరుసుము వసూలు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** పట్టణంలోని టౌన్1 సెక్షన్‌లో సిఆర్‌డిఏ సర్కిల్ విద్యుత్‌శాఖ ఎస్ఇ విజయకుమార్ నేతృత్వంలో గుంటూరు టౌన్2, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సిహెచ్ రమేష్, కెవిఎల్ఎన్ మూర్తి, ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం 33 బ్యాచ్‌లుగా విద్యుత్ దాడులు నిర్వహించి అనధికారికంగా విద్యుత వినియోగం చేసుకుంటున్న 100 సర్వీసులనుంచి 5లక్షల 25వేల 600 రూపాయిలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు చిలకలూరిపేట డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.



విద్యుత్ చోరిక్రింద 3కేసులు వారిపై నమోదుచేసి వారినుంచి రూ 1,14వేలు, అదనపు లోడ్ వినియోగం కింద 94 కేసులకుగాను రూ 3,91,600 లు అనధికార విద్యుత్‌కింద రెండు కేసులకు గాను పదివేలు, బ్యాక్‌బిల్డింగ్ క్రింద 1కేసు నుంచి 10వేలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజులలోకూడా అనధికార విదు ్యత్ వినియోగం చేసేవారిపై దాడులు జరుగుతాయని వారు వివరించారు. ఈ దాడులలో ముగ్గురు డిఈఈలు, 12మంది ఎఇలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నట్లు డిఈఈ అశోక్‌కుమార్, టౌన్1 ఎఇ పి భార్గవి తెలిపారు.

# ఆర్‌ఆర్‌ఆర్..పై జోనాథన్ మేజర్స్ ప్రశంసల జల్లు

ఆర్‌ఆర్‌ఆర్ సినిమా గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మన తెలుగుసినిమా ఖ్యాతిని శిఖరంపై కూర్చొబెట్టి భారతీయ సినిమా సత్తా ఏంతో ప్రపంచానికి చాటి చెప్పింది.. యాంట్ -మ్యాన్ అండ్ వాస్ప్: కా ్వంటుమానియాలో సూపర్‌విలన్ కాంగ్ ది కాంకరన్ పాత్రను పోషించబోతున్న ప్రతిభావంతుడైన నటుడు జోనాథన్ మేజర్స్. భారతీయచిత్రాల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.. ఇటీవల ఇండియన్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జోనాథన్ తాను



భారతీయ సినిమాకు అభిమానినని , బ్లాక్‌బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ చూశానని పేర్కొన్నారు. అతను ఆర్‌ఆర్‌ఆర్ చూశారా, అని అడిగినపుడు ఎస్‌ఎస్ రాజమౌళి చిత్రమైన ఆర్‌ఆర్‌ఆర్ కాంగ్ ది కాంకరన్ దృష్టిని జయించిందని చెప్పటం విశేషం.. నేను ఆర్‌ఆర్‌ఆర్ సినిమానుచాలాసార్లుచూశానని, ఈ సినిమాను మూడు గంటలపాటు ఆస్వాదించగలిగానని అన్నారు. ఇద్దరు నటులను తెరపై చూడటం నాకు చాలా నచ్చిందన్నారు. చివరిగా ఇంకా అద్భుమతైన భారతీయ సినిమాలను చూడటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. జోనాథన్ మేజర్స్ చేసిన ఈ పప్రకటన ప్రపంచస్థాయిలోభారతీయ సినిమాకు గౌరవాన్ని, ప్రజాదరణను పెంచుతుందనటానికి నిదర్శనం.. మార్వెల్ స్టూడియోస్ ఇండియా ఫిబ్రవరి17న ఆంగ్లం, హిందీ, తమిళ, తెలుగు భాషల్లో యాంట్-మ్యాన్ మరియు ది వాస్ప్: క్వాంటుమేనియా యాస్ ఎపిక్ , సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్‌ను విడుదల చేయనుంది.

# మంచు లక్ష్మీ ప్రసన్న 'అగ్నినక్షత్రం'



మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీ ప్రసన్న కలిసి నటించినతొలి చిత్రం 'అగ్నినక్షత్రం'.. వంశీకృష్ణ దర్శకత్వం వహించారు. లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్లపై మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మి నిర్మించిన ఈసినిమా గ్లింప్స్ వాలంటైన్స్ డే సందర్భంగా నటుడు రానా రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. త్వరలో ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించనున్నారు. ప్రముఖ మలయాళ నటుడు సిద్ధిక్, యువ హీరో విశ్వంత్, చైత్ర శ్లుతోపాటు భారీ తారాగణంతో ఈసినిమా తెరకెక్కుతోంది.. వంశీకృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. గోకుల్ భారతి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మధు రెడ్డి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

# 'మెన్ టూ'ను తప్పకుండా ఆదరిస్తారు

## -టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శర్వానంద్

నరేష్ అగస్త్య బ్రహ్మాజీ , హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటించిన చిత్రం మెన్ టూ.. లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా హీరో శర్వానంద్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రొడ్యూసర్ హీరో మౌర్యకి కంగ్రాట్యులేషన్స్ అన్నారు. రణరంగం సినిమాలోఇద్దరం కలిసినటించామని అన్నారు. ప్రతి స్టెప్



నాకు చెప్పేవాడని అన్నారు. తను ప్రొడ్యూస్ చేస్తున్నానని చెప్పినుడు ఎందుకు ప్రొడక్షన్ అని అన్నానని, అతను స్క్రిప్టు నచ్చి సినిమా చేశాడని అన్నారు. యంగ్‌స్టర్స్ కొత్తగా ఇలా చేస్తుంటే బాగా అన్పించిందన్నారు. మేం ప్యాషన్‌తోనమ్మకంతో, ఆశతో సినిమాచేస్తామని అన్నారు. పదేళ్ల క్రితం మేం ఈపనిచేశామన్నారు. మౌర్య తండ్రి కూడచాలా హెల్ప్ చేశారన్నారు. ఈసినిమా పెద్ద సక్సెస్‌కావాలని అన్నారు. మంచి సినిమాచేస్తే తప్పక అందరూ ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. దర్శకుడు సుధీర్‌వర్మ మాట్లాడుతూ, టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. నాకు స్టోరీ తెలుసు, మౌర్య సినిమా కూడ చూపించాడని అన్నారు. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ శరణ్ కొప్పిశెట్టి, నటుడు బ్రహ్మజీ,చిత్ర దర్శకుడు శ్రీకాంత్‌జి.రెడ్డి, నిర్మాత మౌర్య సిద్ధవరం, హీరో నరేష్ అగస్త్య, కౌశిక్ ఘంటసాల, రైటర్ రాకేందు మౌళి తదితరులు నటించారు.

# న్యూఏజ్ లవ్‌స్టోరీ 'తెలుసా మనసా'



కేరింత ఫేం పార్వతీశం, జష్విక జంటగా నటిస్తున్నచిత్రం తెలుసా మనసా.. న్యూ ఏజ్ ప్లాటోనిక్ లవ్ స్టోరీగా ఈచిత్రాన్ని శ్రీ బాలా జీ పిక్చర్స్ బ్యానర్‌పై వర్షా ముందడాడ, మాధవి నిర్మించారు. వైభవం దర్శకుడు. పార్వతీశం పల్లెటూరిలో బెలూన్స్ అమ్ముకునే కుర్రాడు మల్లిబాబు పాత్రలో నటించారు. హెల్త్ అసిస్టెంట్ సుజాత పాత్రలో జష్విక నటించింది.. వారిద్దరికీ ఒకరంటే ఒకరికి చెప్పలేనంత ప్రేమ ఉంటుంది.. కానీ దాన్ని బయటకు చెప్పుకోలేరు. మరీ ముఖ ్యయగా మల్లిబాబు అయితే పలు సందర్భాల్లో సుజాతకు తన ప్రేమను చెప్పటానికి ప్రయత్నించి చెప్పలేక పోతాడు.. అయితే ఇద్దరూ అనుకోని కారణాలతో దూరమవుతారు. మరి వాళ్లిద్దరూ కలుసుకున్నారా? లేదా అనేది సినిమా కథాంశంగాచెప్పారు. మంగళవారం సినిమా నుంచి మనసు మనసుతో. అనే మెలోడీ సాంగ్‌ను విడు దల చేశారు. వాల్తేరు వీరయ్యతో సెన్సే షనల్‌హిట్ కొట్టి దర్శకుడు బాబీ కొల్లి ఈపాటను విడుదల చేశారు. సినిమా మంచి విజయం సాధించాలని చిత్రయూనిట్‌ను అభినం దించారు.. నేషనల్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్ సంగీతం అందించారు. మరోసారి ఈ పాటలో ఆయన తనదైన మార్క్‌చూపించారు. వాలెంటైన్స్ డే సందర్భం గా నిజమైన ప్రేమలోని లోతును ఆవిష్క రించేలా. హృదయానికి హత్తుకునేలా మనసు మనసుతో. పాట ఉంది.. వనమాలి రాసిన ఈ పాటను శ్రీకృష్ణ అద్భుతంగా ఆలపించారు. ప్రసాద్ ఈదర సినిమాటోగ్రఫీ అందించారు. వైభవ్ ఈచిత్రాన్ని న్యూఏజ్ లవ్‌స్టోరీగా అద్భుతంగా మలుస్తున్నారు. త్వరలోనేమరిన్ని వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



# ప్రస్తుతానికి ప్రేమకు చోటులేదు

ప్రేమికుల దినోత్సవం సందర్భంగా మనసులోని భావాలను ప్రేమికులు బయటపెడతారనే సంగతి తెలిసిందే.. ప్రేమగురించి అందులోని మాధుర్యం గురించి ఎవరికి తెలిసిందివారు చెప్పుకొచ్చారు. తాజాగా బట్టుబొమ్మ పూజాహెగ్డే కూడ ప్రేమికుల రోజున తన మనసులోని మాటలను పంచుకుంది.. 'నేను తొలిసారిగా ప్రేమలో పడింది మా అమ్మ, నాన్నలతోనే. వాళ్లది ఎంతో స్వచ్ఛమైన ప్రేమ అది.. అలాంటి ప్రేమ అందించటం కేవలం తల్లిదండ్రులకే సాధ్యం. ఆ ప్రేమని ఎప్ప టికీ మర్చిపోలేను.. జీవితాంతం కొనసాగే గొప్ప ప్రేమ అది.. మధ్యలోఎన్నిరకాల ప్రేమలు పుట్టుకొచ్చినా? అవి కలకాలం ఉంటాయని నమ్మను. ఇక నామొదటి క్రష్ నా స్కూల్ టేచర్‌పై ఉండేది. అతనెవరు? అనేది మాత్రం నేను చెప్పను. అని పేర్కొంది. అపుడలా జరిగిపోయింది అందే.. ప్రస్తుతానికి నా జీవితంలో మరే ప్రేమకు చోటు లేదు. నా దృష్టి అంతా సినిమాలపైనే ఉంది. ఈరంగంలో నేను సాధించాల్సింది చాలా ఉంది.. నటిగా నా ప్రయాణం ఇపుడే మొదలైంది.. చాలా హైట్స్ చేరుకో వాల్సి ఉంది.. ప్రేమ కోసం సమయం కేటాయించేంత ఆసక్తి కూడ లేదు ..అని పూజా వెల్లడించింది.

# వాలెంటైన్స్‌డే కానుకగా సాంగ్

లవ్ సాంగ్స్, అందునా మెలోడి ట్యూన్స్ ప్రేక్షకలోకానికి ఇట్టే నచ్చేస్తుంటాయి. అలాంటి చ క్కటి మెలోడీ గీతాలతో మంచి ప్రేమకథతో ఓ సాధియా అనే మూవీప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసినిమాకు దర్శక,నిర్మాతలిద్దరూ మహిళలే కావటం విశేషం.. తన్విక జశ్విక క్రియేషన్స్ బ్యానర్‌పై చందనకట్టా ఓ సాధియా అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దివా ్య భావన దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రం ప్రమోషన్స్ లోభాగంగా తాజాగా స్టార్ డైరెక్టర్ క్రిష్ చేతులమీదుగా ఈసినిమా లోని వెళ్లిపోయే.. లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. వెళ్లిపోయే.. పాపా వెళ్లిపోయే.. అంటూ సాగే ఈ



బ్రేకప్ సాంగ్‌లో యూత్ ఆడియెన్స్ కనెక్ట్ అయ్యే లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి.. భాస్కరభట్ల రాసిన పదాల కూర్పులోనిజమైన ప్రేమికుడి భావాలు మనసుకు హత్తుకుంటున్నాయి. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. వినోద్‌కుమార్ అందించిన సంగీతం హైలెట్‌గా నిలిచింది.. ఈసాంగ్‌రిలీజ చేసిన క్రిష్.. ఓ సాధియా సినిమా యూనిట్ మొత్తానికి బెస్ట్ విషెస్ తెలిపారు. సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఈసినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఓ సాధియా అంటూ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీతో రాబోతునన ఈసినిమాలో ఆర్యన్‌గౌర, మిష్టిచక్రవర్తి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్యన్‌గౌర, అంతకుముందు జీ జాంబీ అనే చిత్రం చేశారు ఇపుడు ఆయన హీరోగా రెండో సినిమాగా ఓ సాధియా రాబోతోంది. గతంలో పేమస్ రైటర్ విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్, మెలోడీ బ్రహ్మ మణిశర్మ చేతులమీదుగా విడుదల చేసిన ఓసాధియా టైటిల్ సాంగ్‌కు సోషల్‌మీడియాలో విశేషమైన స్పందన లభించింది.. అప్‌డేట్స్ ఈ సినిమాపై ఒరకమైన బజ్ క్రియేట్ చేశాయి. అతిత్వరలో ఈసినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించ నున్నారు.

# తండ్రి కాబోతున్న యువ హీరో



టాలీవుడ్ యంగ్ హీరో నవీన్‌చంద్ర తండ్రికాబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన తన భార్యతోకలిసి ఉన్న ఫొటోలను షేర్ చేసి సోషల్‌మీడియా వేదికగా అభిమానులతోపంచుకున్నారు. వాలెంటైన్స్‌డే సందర్భంగా ఈవిషయాన్ని ఆయన వెల్లడించారు.. తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ప్రేమికుల రోజుల తన భార్యతోకలిసి ఉన పలు ఫొటోలను అభిమానులతోషేర్ చేసుకున్నారు. బేబీ మూన్ మా చేతుల్లోకి నిన్ను తీసుకోవటానికి చాలా ఆత్రుతగా వేచిచూస్తున్నాం.. మేం తల్లిదండ్రులు కాబోతుండటం చాలా ఆనందంగా ఉంది. ఓర్మా ఐలవ్‌యూ 2023 లోకి స్వాగతం . హ్యాపీ వాలెంటైన్స్‌డే అంటూ నవీన్‌చంద్ర తన అభిమానులతో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఫొటోలు ఇపుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి..

# 'వినరో భాగ్యము..' అందర్నీ ఆకట్టుకునే సినిమా: నిర్మాత బన్నీవాసు

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక చిత్రాల నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం 'వినరో భాగ్యము విష్ణుకథ'.. సక్సెస్‌ఫుల్‌ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యువకథానాయకుడు కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈచిత్రంలో కశ్మీర పర్దేశి హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం నుంచి విడుదలైన సాంగ్స్, టీజర్‌కు అన్నిమంచి



అంచనాలను క్రియేట్ చేశాయి. అలాగే రీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈసినిమాపై మరింత అంచనాలను పెంచేసింది.. సెంటర్ నైబరింగ్ కాన్సప్ట్‌తో వస్తున్న ఈచిత్రంకోసం ప్రేక్షకులు ఎంత గానో ఎదురుచూస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతోంది..ఇక ప్రమోషన్స్ లోభాగంగా చిత్ర యూనిట్ మంగళవారం మీడియాతో మాట్లాడింది.. ఇందులో భాగంగా సినిమా చాలా బాగా వచ్చిందని, ఈసినిమాలో ప్రేమ, కామెడీ, థ్రిల్లింగ్ ఇలా అన్ని అంశాలు మిళితమై ఉన్నాయని కేవలం, ఒక సెక్షన్ ఆడియెన్స్ మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ మూవీ ఆకట్టుకుంటుందని యూనిట్‌పేర్కొంది. అలాగే ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 16న నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వేడుకకు ముఖ్యఅతిథిగా అక్కినేని అఖిల్ హాజరుకానున్నారని యూనిట్ తెలిపింది.

# 'ఆపరేషన్ రావణ్'లో రాధికా శరత్‌కుమార్

'పలాస 1978' చిత్రంతో ప్రశంసలు అందుకున్న హీరో రక్షిత్ అట్లూరి కొత్తచిత్రం ఆపరేషన్ రావణ్.. ఫస్ట్‌లుక్ ఇటీవల విడుదలై ఆసక్తిని పెంచిన సంగతి తెలిసిందే. స్వాతిముత్యం, స్వాతికిరణం వంటి అత్యంత ప్రజాదరణ పొదిన చిత్రాల తర్వాత దర్శకుడు వెంకట సత్య చెప్పిన ఆపరేషన్ రావణ్ స్క్రిప్టు నచ్చి నటనకు ప్రాదాన్యత ఉన్న ఎంతో హృద్యమైన జీవిత పాత్రనుచేశానని సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ అన్నారు.. ఇవాళ జరిగిన క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడారు.. దర్శకుడి గురించి మాట్లాడుతూ, తొలి చిత్రం అయినప్పటికీ వెంకట సత్య నా పాత్రనుమలిచిన తీరు, చిత్రాన్నితీర్చిదిద్దన విధానం ఎంతో ఆకట్టుకుందన్నారు. తెలుగుతో పాటు ఏకకాలంలో తమిళంలో విడుదల అవుతున్న ఈచిత్రంలో పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు..



సుదాస్ మీడియా బ్యానర్‌పై ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్నారు. ఈ న్యూ ఏజ్ సస్పెన్స్, థ్రిల్లర్ ఆపరేషన్ రావణ్‌లో రక్షిత్ అట్లూరి సరసన సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అతి త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# రామ్ పోతినేని న్యూలుక్



టాలీవుడ్ హీరో రామ్ పోతినేని ఇటీవల 'దివారియర్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇపుడు టాలీవుడ్ మాస్ యాక్షన్ దర్శకుడు బోయ పాటి శ్రీను దర్శక త్వంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తు న్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఆయన ముంబై ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చారు. రామ్ లుక్ అద్భుతంగా ఉందంటూ చాలా మంది కామెంట్లు పెడుతున్నారు. మాస్ అవతార్‌లో గుబురు గడ్డ, మీసాలతో సూపర్‌స్టైలిష్ లుక్‌లోకన్పించా రాయన.. కాగా ఈలుక్ బోయపాటి శ్రీను చిత్రంలోనిదని తెలుస్తోంది.. రామ్ లేటెస్ట్ లుక్స్‌తో అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. కాగా ఈచిత్రంలో విలన్‌పాత్రలో యంగ్ హీరో ప్రిన్స్ నటించనున్నారు.. హీరో పాత్రకు తగ్గట్టుగా ఆయన పాత్ర కూడ ఉంటుం దని తెలుస్తోంది.. ఈచిత్రానికి సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# శ్రీవిష్ణు 'సామజవరగమన' ఫస్ట్‌లుక్

వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నహీరో శ్రీవిష్ణు ప్రస్తుతం వివాహ భోజనంబు , ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న ఓ హోల్సమ్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈచిత్రం లో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. వాలెంటైన్స్‌డే సందర్భంగా సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.. ఈచిత్రానికి సామజవరగమన అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ హిలేరియస్‌గా



ఉంది. శ్రీ విష్ణు చేతిలో వీణ పట్టుకుని కన్పించగా, వెన్నెల కిశోర్, నరేష్, శ్రీకాంత్ అయ్యంగార్ , రెబా మోనికా జాన్ సంగీత వాయిద్యంతో కట్టివేసు_న్నట్టు ఫస్ట్‌లుక్ నవ్వు లు పూయిం చింది. ఫస్ట్‌లుక్ పోస్టర్ సామజవరగమన పూర్తిగా ఫన్ ఫీల్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్ అనే భావన కల్గిస్తోంది. భాను బోగవరపు కథను అందించారు. దర్శకుడు రామ్ అబ్బరాజు స్వయంగా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ చివరి దశలోఉంది.. ఈ ఏడాది వేసవిలో చిత్రాన్నివిడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీలో కాల్పులు
## ముగ్గురు మృతి, 10 మందికి గాయాలు


**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. ఇటీవల జరిగిన కాల్పుల ఘటనల్లో పదుల సంఖ్యలో మృతి చెందగా, తాజాగా మరో ఘటన చోటు చేసుకుంది. అమెరికాలోని ఈస్ట్ లాన్సింగ్‌లోని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీలో ఓ దుండగుడు విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. ప్రధాన క్యాంపస్‌లోకి ప్రవేశించిన దుండగులు అక్కడున్న వారిపై కాల్పులు జరపడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 8.30గంటల ప్రాంతంలో దుండగుడు మిచిగాన్ యూనివర్సిటీలోకి చొరబడి రెండు భవనాల వద్ద కాల్పులకు తెగబడ్డాడు. దీంతో భయాందోళనలకు గురైన విద్యార్థులు ప్రాణాలు కాపాడు కునేందుకు పరుగులు తీశారు. గదుల్లోకి వెళ్లిదాక్కున్నారు. కాల్పుల అనంతరం నిందితుడు ఘటనా స్థలం నుంచి పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. కాల్పుల్లో ముగ్గురు చనిపోయారని, పది మందికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాగా అమెరికాలోని అతిపెదదన యూనివర్సిటీల్లో మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ ఒకటి. ఇక్కడ సుమారు 50వేల మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. కాల్పుల ఘటన నేపథ్యంలో 48 గంటల పాటు వర్సిటీ క్యాంపస్‌లో అనిన తరగతులు, ఇతర కార్యకలాపాలు రద్దుచేసినట్లు యూనివర్సిటీ పోలీసులు తెలిపారు. కాగా ఇటీవల కాలంలో తరచూ కాల్పుల ఘటనలు చోటు చేసుకుంటుడడం ఆందోళనకరంగా మారింది.

# పార్లమెంటు ఉభయసభలు
## నెలరోజులు వాయిదా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** పార్లమెంటు ఉభయసభలు కూడా నెలరోజులపాటు వాయిదాపడ్డాయి. వచ్చేనెల 13వ తేదీ తిరిగి సమావేశాలు జరుగుతాయి. బడ్జెట్ సమావేశాలు మొదటి విడత జరిగిన వాటిలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైప్రసంగించిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ నివేదికలను వెల్లడించారు. జనవరి 31వ తేదీ ప్రారంభం అయిన సమావేశాల్లో తొలిరోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మునప్రసంగించారు. మొదటి విడత సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌పై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. మొదటి విడత సమావేశాలుమొత్తంగా ఆదాని వ్యవహారంతో అట్టుడికిపోయాయి. చివరిరోజు కూడా ఆదాని వ్యవహారంతోనే ఉభయసభల్లో పెద్ద ఎత్తున విపక్ష సభ్యులు నిరసన ప్రదర్శనలుచేసారు. రాజ్యసభలో కొందరు సభ్యులు జెపిసి దర్యాప్తుచేపట్టాలని మంగళ వారం కూడా పట్టుబట్టారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధంకర్ ఎనిమిది మంది ఎంపిలను పేర్లుపెట్టి ప్రకటిస్తూ నినాదాలు చేస్తూ సభలోకి రావడం క్రమశిక్షణా రాహిత్యం అవుతుందని పేర్కొంటూ చర్యలు తీసుకుంటామని మాత్రం చెప్పలేదు. ప్రతిపక్ష సభ్యులు సభా సాంప్రదాయాలు, మర్యాదను పాటించాలని, ప్రశ్నోత్తరాలను కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. ఇదేనా మననుంచి ప్రజలు కోరుకుంటున్నది అంటూ విపక్ష సభ్యులకు చురకలువేసారు. ఈనిరసనలవల్ల విలువైన సభాసమయం వృధా అవుతున్నదన్నారు. వచ్చేనెలవరకూ వాయిదావేసేముందు ఆయన సభలో ప్రదర్శనలకు దిగిన సభ్యులను ఒక విధంగా హెచ్చరించారు. ఇదేవిధమైన ఆటంకాలు, అంతరాయాలు, నిబంధనల ఉల్లంఘన జరిగితే ప్రజల ఆకాంక్షమేరకు తాను కూడా వ్యవహరించక తప్పదని హెచ్చరించారు. మార్చి 13వ తేదీ ఉదయం 11 గంటలకు రాజ్యసభ మళ్లీ సమావేశం అవుతుందని ఆయన ప్రకటించారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపి రజనిపాటిల్‌ను బడ్జెట్ సమావేశాలు ముగి సేంతవరకూ సస్పెండ్‌చేసారు. సభా కార్యక్రమాలను ఆమె విడియో చిత్రీకరించనందునే సస్పెండ్‌చేసినట్లు తెలిపారు.

# ప్రపంచానికి 'మార్ బర్గ్' వైరస్ ముప్పు



**ఆక్రా, ఫిబ్రవరి 14:** కరోనా వైరస్ కనుమరుగైందని భావిస్తున్న సమయంలో మరో కొత్త వైరస్ ఉనికి ప్రపంచాన్ని భయపెడుతోంది. మరో ముప్పు పొంచిఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమ ఆఫ్రికా దేశం ఘనాలో తాజాగా ఓ కొత్త వైరస్ వ్యాపిస్తోంది. మార్ బర్గ్ గా వ్యవహరిస్తున్న ఈ వైరస్ కేసులు ప్రస్తుతం ఘనాలో రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తి, ముప్పును అంచనా వేసేందుకు అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ కొత్త వైరస్ ప్రాణాంతకమని ఇప్పటికే డబ్ల్యూహెచ్ఓ ప్రకటించింది. దీనికి వ్యాక్సిన్ కూడా అందుబాటులో లేదని వెల్లడించింది. మరోవైపు ఈక్వటోరియల్ గినియాలో మార్ బర్గ్ వైరస్ బారినపడి తొమ్మిది మంది చని పోయినట్లు నివేదకలు వెల్లడిస్తున్నాయి. వైరస్ ప్రభావిత ప్రాంతాల్లో లాక్‌డౌన్ విధించినట్లు సమాచారం. మార్ బర్గ్ వైరస్‌కు వేగంగా వ్యాపించే గుణముందని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. వైరస్ సోకిన వారిని తాకడం వల్ల, వారి రక్తంతో పాటు ఇతర శరీర ద్రవాల ద్వారా, రోగులు పడుకున్న ప్రదేశంలో పడుకోవడం వల్ల, వారి దుస్తులను వేసుకోవడం వల్ల ఇతరులకు వ్యాపిస్తుందని తెలిపింది. వైరస్ సోకిన జంతువులు, గబ్బిలాల వల్ల కూడా వైరస్ ఇతరులకు అంటు కుంటుందని హెచ్చరించింది. గాలి ద్వారా ఈ వైరస్ వ్యాపించదని తేల్చి చెప్పింది. వైరస్ బాధితులు తీవ్రమైన జ్వరం, తలనొప్పితో బాధపడుతుంటారని వైద్య నిపుణులు పేర్కొన్నారు. శరీరంలో అంతర్గతంగా, బయటకు రక్తస్రావం జరుగుతుందని చెప్పారు. వైరస్ లక్షణాలు ఒక్కసారిగా బయటపడతాయని, చికిత్సలో జాప్యం జరిగితే ప్రాణాంతకంగా మారుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

# పుల్వామా ఉగ్రదాడికి నాలుగేళ్లు..
## 40 మంది జవాన్లు అమరులైన చీకటిరోజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** భారతదేశ చరిత్రలో ఫిబ్రవరి 14 ఒక చీకటి రోజు సరిగ్గా నాలుగేళ్ల క్రితం ఈ రోజునే భారత భద్రతా బలగాలపై ఉగ్రవాదులు అత్యంత ఘోరమైన దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు దేశ రక్షణలో అమరులయ్యారు. 2019, ఫిబ్రవరి 14న మధ్యాహ్నం జేషే మహమ్మద్‌కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడులకు తెగబడ్డారు. ఆ తర్వాత భారత్ ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి వందలాది మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఫిబ్రవవరి 14, 2019లో జమ్మూకశ్మీర్‌లో నలభై మంది సిఆర్‌పిఎఫ్ సభ్యులు ప్రయాణిస్తున్న రెండు బస్సులను లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడి జరిగింది. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో హైవే వెంట ప్రయాణిస్తున్న పారామిలటరీ వాహనాల్లో సీఆర్పీఎఫ్ బలగాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. దాడి జరిగిన కొద్ది సేపటికే జెఇఎం ఉగ్రవాద సంస్థ ఓ విడియోను విడుదల చేసింది. అందులో ఈ దాడులకు తామే బాధ్యులమని ప్రకటించింది. ఆత్మాహుతి బాంబర్ ఆదిల్ అహ్మద్ దార్ అని ప్రకటించారు. అతను దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలోని గుండిబాగ్, కాకాపోరాలో నివసించే స్థానిక కశ్మీరీ జిహాదిస్ట్ కావడం విశేషం. ఫిబ్రవరి 15, 2019న ఒక పత్రికా ప్రకటనలో పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని భారత విదేశాంగ శాఖ మండిపడింది. పాక్ అధీనంలో ఉన్న ప్రాంతాల్లో తన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి, విస్తరించడానికి ప్రతీకార చర్యలకు భయపడకుండా భారతదేశంలో, ఇతర ప్రాంతాలలో దాడులు చేయడానికి జైషే మహ్మద్ నాయకుడు మసూద్ అజార్‌కు పూర్తి స్వేచ్ఛను మంజూరుచేసిందని పాకిస్థాన్‌పై ధ్వజమెత్తింది. అయితే పుల్వామా దాడిలో తాము పాల్గొన్నట్లు భారత్ చేస్తున్న ఆరోపణలను పాకిస్థాన్ ఖండించింది. మసూద్ అజార్ ఉగ్రవాద సంస్థకు చెందినవాడు కాదని చైనా వంతపాడింది. ఈ క్రమంలో బాధ్యులైన వారు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని, ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా బలగాలకు స్వేచ్ఛనిస్తామని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు.

ఇలాంటి దాడులకు పాల్పడి భారత్‌ను బలహీనపరచలేరని పాకిస్థాన్‌ను హెచ్చరించారు. పుల్వామా ఉగ్రదాడిపై నిరసనలు వెల్లువెత్తడంతో ముందుజాగ్రత్తగా జమ్మూలో కర్ఫ్యూ విధించారు. 16 ఫిబ్రవరి 2919న రాజకీయ పార్టీలు భద్రతా దళాలకు మద్దతు ఇవ్వాలని ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించాయి. ఆ తర్వాత అన్ని పాకిస్థానీ వస్తువులపై కస్టమ్స్ సుంకాన్ని 200 శాతానికి పెంచింది భారత ప్రభుత్వం. జెఎంతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో కనీసం ఏడుగురిని పుల్వామా నుంచి అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా పాకిస్థాన్‌పై భారత్ దౌత్యపరమైన దాడిని ప్రారంభించింది. భారత చర్యల నేపథ్యంలో పాక్ హడలెత్తిపోయింది. ఘోరమైన దాడికి పాల్పడిన వారిని గుర్తించడానికి భారతదేశంతో కలిసి పనిచేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందని హామీ పాక్ విదేశాంగ శాఖ తెలిపింది. పుల్వామా దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారతదేశం తన అత్యంత ప్రాధాన్య దేశంగా పాకిస్థాన్‌కు ఉన్న హోదాను తీసివేసింది. భారతదేశంలోకి దిగుమతి అయ్యే అన్ని పాకిస్థానీ వస్తువులపై కస్టమ్స్ సుంకాన్ని 20శాతానికి పెంచింది. భారత ప్రభుత్వం ప్రకారం, మనీలాండరింగ్‌పై ఫైనాన్షియల్ యాక్షన్



టాస్క్‌ఫోర్స్ బ్లాక్ లిస్ట్‌లో పాకిస్థాన్‌ను చేర్చాలి. జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఫిబ్రవరి 17న వేర్పాటువాద నేతలకు భద్రతా తొలగించింది. 2019, ఫిబ్రవరి 26 తెల్లవారుజామున సిఆర్‌పిఎఫ్ కాన్వాయ్‌పై దాడి చేసిన పన్నెండు రోజుల తర్వాత భారత వైమానిక దళం జెట్‌లు బాలాకోట్, పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలోని జెఇఎం శిబిరంపై బాంబు దాడులు చేశాయి. 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధం తర్వాత, మన యుద్ధ విమానాలు నియంత్రణ రేఖను దాటడం ఇదే మొదటిసారి. 12 మిరాజ్ 2000 విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. పాకిస్థాన్‌లోని జైషే-ఎ-మహ్మద్ శిబిరాలపై, నియంత్రణ రేఖ వెంబడి 1,000 కిలోల బాంబులు వేయడానికి ఆపరేషన్ నిర్వహించారు. పాకిస్థాన్‌లోని బాలాకోట్ సెక్టార్‌లోని జెఎం క్యాంప్ ఆపరేషన్ ఫలితంగా పూర్తిగా ధ్వంసమైంది. సుమారు 300 మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో హతమయ్యారు. ఈ క్రమంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. భారత్ పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన నేపథ్యంలో పాక్ భారత సైన్యంపై దాడులకు యత్నించింది. ఫిబ్రవరి 27, 2019న పాకిస్థాన్ ఎఫ్-16 విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించాయి. నివేదికల ప్రకారం అవి భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఒక ఎఫ్-16 విమానం, రెండు భారతీయ మిగ్-21 బైసన్స్ ధ్వంసమయ్యాయి. ఐఎఎఫ్ నుంచి ఇద్దరు పైలట్లను తీసుకున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. ఆ తర్వాత పాకిస్థాన్‌కు కేవలం ఒక ఐఎఎఫ్ పైలట్ మాత్రమే కసటడీ ఉందని తన ప్రకటనను మార్చుకుంది. పట్టుబడిన ఐఎఎఫ్ పైలట్ వింగ్ కమాండర్ అభినందన్‌ను పాకిస్థాన్ విడియోలో కనిపించారు. భారత ప్రభుత్వ చర్యలతో పట్టుబడిన పైలట్ వింగ్ కమాండర్ అభినందన్‌ను విడుదల చేయనున్నట్లు ఇమ్రాన్ ఖాన్ ఫిబ్రవరి 28న ప్రకటించారు. ఈ క్రమంలో సురక్షితంగా అభినందన్ భారత్ చేరుకున్నారు. ఫిబ్రవరి 27న జరిగిన వైమానిక దాడిలో భారత్‌పై పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-16 విమానాలను ఉపయోగించినట్లు మూడు సర్వీసుల చీఫ్‌లు మీడియా సమావేశంలో సాక్ష్యాలను ప్రదర్శించారు. కాగా ఫిబ్రవరి 14 భారత చరిత్రలో ఓ విషాదం, చీకటి రోజుగా మిగిలిపోయింది.

# తుర్కియే భూకంపం రూ.7లక్షల కోట్ల నష్టం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** తుర్కియే, సిరియాలో పెను విషాదాన్ని నింపిన భూకంపం ఆ దేశాలకు తీవ్ర నష్టాలను మిగిల్చింది. ఇప్పటికే 37 వేల మంది చనిపోయినట్లు వెల్లడికాగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలో తుర్కియేలోని వాణిజ్య సంఘాల అంచనాల ప్రకారం ఫిబ్రవరి 6న సంభవించిన ఈ భూకంప ప్రళయం మిగిల్చిన నష్టం విలువ సుమారు 80 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉండవచ్చని వెల్లడించింది. ఇది ఆ దేశ జీడిపిలో 10 శాతం కంటే ఎక్కువని పేర్కొంది. తీవ్ర భూకంపం ధాటికి ఒక్క తుర్కియేలోనే 25 వేళ ఇళ్లు దెబ్బతిన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించిరు. మొత్తంగా 42 వేల ఇళ్లు కూలిపోవడమో, అత్యవసరంగా కూల్చాల్సిన పరిస్థితి తలెత్తిందని తుర్కియే పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మురాత్ కురుమ్ వెల్లడించారు. ఇలా కేవలం నివాస ప్రాంతాలు దెబ్బతినడం వల్లే 70.75 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు టర్కిష్ ఎంటర్‌ప్రైజ్ అండ్ బిజినెస్ కాన్ఫెడరేషన్ ప్రాథమికంగా అంచనావేసింది. జాతీయాదాయానికి 10.4 బిలియన్ డాలర్ల పనిరోజుల పరంగా 2.91 బిలియన్ డాలర్ల నష్టం కలిగించినట్లు తెలిపింది. ఇలా భూకంపం సృష్టించిన విలయంతో మొత్తం తుర్కియేకు 84 బిలియన్ డాలర్ల నష్టం జరిగిందని అంచనా వేసింది. ఇది ఆ దేశ జీడిపిలో 10 శాతం కన్నా ఎక్కువని పేర్కొంది. వీటితో పాటు మరణాల సంఖ్య భారీగా పెరగవచ్చని సుమారు 72 వేల మంది ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని తాజా నివేదికలో వెల్లడించింది. తుర్కియేలో 1999లోనూ భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అయితే ఆ ఘటనలో 20 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. నాటి ఘటనలో సుమారు 17 బిలియన్ డాలర్లు నష్టపోయినట్లు అంచనా వేశారు. మరోవైపు సిరియాలోనూ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 6 వేలకు చేరుకుంది.

**37 వేల మంది మృతి**

# సార్వత్రిక ఎన్నికల్లో
## బిజెపికి పోటీయే లేదు: అమిత్ షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి అసలు పోటీయే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఎవరికి ఇవ్వాలనే విషయాన్ని మాత్రమే ప్రజలు నిర్ణయిస్తారని చెప్పారు. గత ఎన్నికల్లో ఈ అవకాశాన్ని ఏ పార్టీకి ఇవ్వలేదని గుర్తుచేశారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక క్షేత్రస్థాయిలో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు. అందుకే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా ప్రధాని మోడీకే మరోసారి చట్టం గడతారని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న త్రిపుర, నాగలాండ్, మేఘాలయలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రచారం చేయకపోవడంపై అమిత్ షా సెటైర్లు వేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆ పార్టీ పరిస్థితి ఏంటో తేలిపోతుందన్నారు. ఒకప్పుడు ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలంగా ఉండేదని గుర్తుచేశారు. ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లోనూ బిజెపి విజయం సాధిస్తుందని అమిత్ షా ఆశాభావం వ్యక్తంచేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు74
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,274

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 74 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,274 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,703మంది కోలుకోగా 1818 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,753కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,296కి చేరగా, 79,88,790 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,161కి చేరింది. అందులో 67,57,343మంది కోలుకున్నారు. 71,579మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,216చేరింది. అందులో 40,32,774మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,732కి చేరింది. అందులో 35,56,636 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# పెను తుఫాను ప్రభావం
## న్యూజిలాండ్‌లో జాతీయ అత్యవసర పరిస్థితి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** న్యూజిలాండ్ చరిత్రలోనే మూడోసారి జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించారు. గాబ్రియేల్ తుపాను ఆ దేశ ఉత్తర భాగంపై పెను ప్రభావం చూపిస్తోంది. వేల



కుటుంబాలకు విద్యుత్తు అందకపోవడంతో చీకట్లో కాలం గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ ప్రతి గంటకు 140 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. దాదాపు 11 మీటర్ల ఎత్తున అలలు ఎగసిపడుతున్నాయని న్యూజిలాండ్ వాతావరణ శాఖ పేర్కొంది. ప్రధాని క్రిస్ హిప్‌కిన్స్ మాట్లాడుతూ ప్రజలు నిద్రలేచే సమయానికి పూర్తిస్థాయి విపత్తు కమ్ముకొందని పేర్కొన్నారు. మేము గత 24 గంటల్లో పరిస్థితిని చూస్తే ప్రజల అత్యవసరాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది అని క్రిస్ వెల్లడించారు. కొన్ని వారాల క్రితమే ఆక్లాండ్, ఉత్తర ఐలాండ్ ప్రాంతాలను భారీ తుఫాను తాకింది. గత నెలలో ఆక్లాండ్ ప్రాంతంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదై భారీగా వరదలు వచ్చాయి. ఈ వరదల్లో నలుగురు మరణించారు. క్రైస్ట్‌చర్చ్ భూకంపం కొవిడ్ వ్యాప్తి తర్వాత న్యూజిలాండ్‌లో తాజాగా ఇప్పుడే జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించారు. తాజాగా 150 న్యూజిలాండ్ డిఫెన్స్ ఫోర్స్ సిబ్బంది సహాయక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. చాలా కమ్యూనిటీల మధ్య సంబంధాలు తెగిపోయాయి. దేశంలో ఉత్తర ఐలాండ్‌లోని కొన్ని భాగాల్లో 30 జాతీయ రహదారులు, పోర్టులు, రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలను మూసివేశారు. ఇక ఆక్లాండ్ ఎయిర్‌పోర్టు నుంచి దేశీయంగా ప్రయాణించాల్సిన 55 విమానాలను రద్దు చేశారు. నేపియర్ ఎయిర్ పోర్టు ప్రాంతంలో ఫిబ్రవరి సగటు కంటే మూడు రెట్ల అధిక వర్షపాతం నమోదైంది. న్యూజిలాండ్ వాతావరణ శాఖ అత్యంత తీవ్రమైన రెడ్‌వార్నింగ్ జారీ చేసింది.

# దాచడానికి, భయపడటానికి ఏమీ లేదు
## అదానీ వ్యవహారంపై కేంద్ర మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టాలని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ ప్రతిపక్షాల ఆరోపణలు కొట్టి పారే శారు. ఈ విషయంలో బిజెపి దాచడానికి, భయపడడానికి ఏమీ లేదన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో ఉన్నందున దీనిపై తానేమీ వ్యాఖ్యానించలేనని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఓ జాతీయ మీడియా ఏజెన్సీకి అమిత్ షా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ప్రస్తుతం ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. సర్వోన్నత న్యాయస్థానం దీన్ని విచారిస్తున్నప్పుడు ఓ మంత్రిగా నేను స్పందించడం తగదు. అయితే ఈ వ్యవహారంలో బిజెపి దాచడానికి, భయపడడానికి ఏమీ లేదు అని కేంద్ర మంత్రి తెలిపారు. అదానీ ఎదుగుదలకు ప్రధాని సాయం చేస్తున్నరంటూ ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు అమిత్ షా ఈ విధంగా సమాధానమిచ్చారు. ఇక ఇటీవల రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన ప్రసంగంపైనా కేంద్ర మంత్రి స్పందించారు. గతంలో పెగాసెస్ వ్యవహారం సమయంలోనూ కాంగ్రెస్ ఇలాంటి ఆరోపణలే చేసింది. ఒకవేళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి వద్ద ఆధారాలుంటే నేరుగా కోర్టుకు వెళ్లొచ్చుగా. కోర్టులు మా నియంత్రణలో ఉండవు కదా. కానీ వారికి తెలిసింది ఒక్కటే గందరగోళం సృష్టించడం మాత్రమే. కాంగ్రెస్ హయాంలోనూ ఎన్నో కుంభకోణాలు జరిగాయి అని అమిత్ షా దుయ్యబట్టారు. ఈ సందర్భంగా నగరాలు, ప్రాంతాలకు పేర్లు మారుస్తూ మొఘల్ సామ్రాజ్య చరిత్రను బిజెపి తుడిచేయాలని చూస్తోందంటూ ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర మంత్రి గట్టిగా బదులిచ్చారు. చరిత్రలో ఎవరి సహకారాన్ని తుడిచేయాలని మేం కోరుకోవడం లేదు. పాత పేర్లు లేని ఒక్క నగరం పేరు కూడా మేం మార్చడంలేదు. కేవలం అందకు ముందు పాత పేర్లు ఉన్నవాటినే మారుస్తున్నాం. మా ప్రభుత్వం అన్ని ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇక ప్రతి ప్రభుత్వానికి కొన్ని చట్టబద్ధమైన హక్కులుంటాయి అని అమిత్ షా వివరించారు.



# టర్కీ, సిరియా భూకంపం
## విరాళాల పేరుతో మోసం

**అంకర, ఫిబ్రవరి 14:** భూకంపం సృష్టించిన పెను విధ్వంసానికి టర్కీ ప్రజలు అల్లాడుతున్నారు. అయినవారు దూరమై జీవచ్ఛవాలుగా మిగిలిపోయిన వారు ఎందరో, శిథిలాల కింద ఆప్తుల కోసం వెతుక్కుంటున్నారు మరికొందరు. టర్కీతో పాటు సిరియాలోనూ భూకంపం విలయం సృష్టించింది. రెండు దేశాల్లో చనిపోయిన వారి సంఖ్య ఇప్పటి వరకు 36 వేలు దాటింది. ఇంకా వేల సంఖ్యలో జనం శిథిలాల కింద చిక్కుకుని ఉన్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే, వీరి కష్టాలను కూడా క్యాష్ చేసు కునేందుకు మరికొంతమంది ప్రయత్ని స్తున్నారు. భూకంప దృశ్యాలతో విడియోలు చేసి విరాళాలు సేకరిస్తూ సొంత జేబులు నింపుకుంటున్నారు. నిలువ నీడ లేకుండా రోడ్డున పడ్డ టర్కీ, సిరియా ప్రజలకు సాయం చేయండంటూ టిక్ టాక్‌లో చాలా విడియోలు కనిపిస్తున్నాయని సైబర్ సెక్యూరిటీ నిపుణులు చెబుతున్నారు. అందులో కొన్ని మోసపూరితమైనవని హెచ్చరిస్తున్నారు. భూకంప బాధితుల పేరు చెపిప్ప సొంత ఖాతాల్లో డబ్బులు జమ చేయించుకుంటున్నారని తెలిపారు. విడియోలలోని దయనీయ దృశ్యాలను చూసి సాయం చేయడానికి ముందుకొచ్చే వారిని దోచుకుంటున్నారని వివరించారు. దీనిపై టిక్‌టాక్ అధికార ప్రతినిధి మీడియా సంస్థతో మాట్లాడుతూ, టర్కీ, సిరియాలో నిరాశ్రయులుగా మారిన వారిని ఆదుకోవడానికి తమ సంస్థ కృషి చేస్తోందని చెప్పారు. పలువురు టిక్ టాక్ యూజర్లు కూడా విరాళాలు సేకరిస్తున్నారని వివరిస్తూ అందులో చాలా మంది సదుద్దేశంతోనే చేస్తుండగా, కొంతమంది మాత్రం మోసానికి పాల్పడుతున్నారని తెలిపారు. విరాళాల ద్వారా సేకరించిన సొమ్మును ఖాతాల్లోకి బదలీ చేసుకుంటున్నారని, ఇది అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.



# కృషి ఉడాన్‌స్కీం కింద మరో 21 ఎయిర్‌పోర్టులు
## పౌరవిమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** దేశంలో మరో 21 విమానాశ్రయాలను కృషి ఉడాన్ స్కీంకోసం ఎంపికచేసినట్లు కేంద్ర పౌరవిమానయానశాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. దేశంలో ప్రస్తుతం అమలవుతున్న కృషి ఉడాన్ స్కీమ్ ఎంతో విజయవంతంగా ఉందని, ఈ పథకంలో మరో 21 ఎయిర్‌పోర్టులను అదనంగా చేరుస్తున్నట్లు తెలిపారు. దేశంలోకనీసం 31 ఎయిర్‌పోర్టులను కృషి ఉడాన్ విమానాశ్రయాల జాబితాలో చేర్చాలని చూస్తున్నట్లు తెలిపారు. జి20 సమావేశాల సన్నద్ధ సదస్సుల్లో రెండోరోజు ఆయన రక్షణరంగ అధికారులకు ఈ ప్రతిపాదనచేసారు. రెండోరోజు జి20 వ్యవసాయ శాఖ డిప్యూటీల సమావేశంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ కృషి ఉడాన్ పథకం కింద వ్యవసాయ ఉత్పత్తులకోసం ఒక ప్రత్యేక విమానాన్ని నడుపుతారని ఈ పథకం ఎంతో విజయవంతం అయిందని అన్నారు. నిమ్మ, అనాస, ద్రాక్ష పండ్లను ఈశాన్యప్రాంతంనుంచి దేశంలోని ఇతరప్రాంతాలకు సులువుగా రవాణా చేస్తున్నారన్నారు.

# 67.77 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు
## 67.83 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్న దేశాల్లో నమోదవుతున్న కొత్తకేసులు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి 67.77 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.83 లక్షలమందిచనిపోయారు. మరో 41,231 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.03 కోట్లవరకూ ఉంటే మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.55 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. మరో 6447 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.14 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.05 లక్షలమందిచనిపోయారు. మరో 8302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.36 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.33 లక్షలమంది చనిపోయారు. మరో 15,646 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.48 లక్షలమంది చనిపోయారు. మరో 10,217 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.45 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో2,58,545 మంది చనిపోయారు. రికవరీలు 1.26 కోట్లకుపైగా నమోదు అయ్యాయి.

# తమిళులకోసం ప్రభాకరన్ ప్రత్యేక ప్రణాళికతో వస్తారు
## తమిళజాతీయ నేత నెడుమారన్ సంచలనం

**తంజావూరు, ఫిబ్రవరి 14:** ఎల్టీటిఇ దళపతి వేలుపిళ్లై ప్రభాకరన్ జీవించే ఉన్నారని, ప్రజల్లోకి అత్యంత తొందరలోనే వస్తారని తమిళనేత ఒకరు ప్రకటించి సంచలనం సృష్టించారు. ఎల్‌టిటిఇ నేత ప్రస్తుతం జీవించే ఉన్నారని తమిళ జాతీయ నేత ఒకరు వెల్లడించారు. అంతేకాకుండా శ్రీలంకలోని తమిళులకోసం ఒక కార్యాచరణ ప్రణాళికనుసైతం వెల్లడిస్తారని చెప్పారు. తమిళనాడులో ప్రముఖ తమిళ జాతీయ వాది పాజా నెడుమారన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇపుడు సంచలనానికి దారితీసాయి. అంతర్జాతీయ పరిస్థితులు, శ్రీలంక ప్రజలు రాజపక్షే ప్రభుత్వాన్ని కూలదోసిన ఈ తరుణంలోనే ప్రభాకరన్ ప్రజలమధ్యకు వచ్చే పరిస్థితి ఆసన్నం అయిందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆయన జీవించే ఉన్నారా అన్న అనుమానాలను తెరదించేందుకు కచ్చితంగా త్వరలోనే ప్రజల్లోకి వస్తారన్నారు. ప్రపంచంలోని తమిళ జనాభా సంతోషించే అంశమని, ప్రభాకరన్ పూర్తి ఆరోగ్యంతో కార్యకలాపాలు సాగిస్తున్నారని, ఆయన ప్రజల్లోకి వస్తే ఆయనపై ఉన్న అనుమానాలు తొలగిపోతాయని విషప్రచారం ముగిసిపోతుందని అన్నారు. ప్రస్తుతం చైనా భారత్‌పై విషం కక్కుతోందని, శతృత్వాన్ని పెంచిపోషిస్తోందని, హిందూమహాసముద్రంపై పట్టుసాధించేందుకే ఈ కుట్రలుచేస్తోందని, భారతప్రభుత్వం ఇలాంటి చర్యలను కట్టడిచేయాలని సూచించారు. శ్రీలంకలోని తమిళులకోసం ప్రభాకరన్ కొత్తప్రణాళికతో వస్తారన్నారు. శ్రీలంకతోపాటు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న తమిళులుందరూ ప్రభాకరన్‌కు సంపూర్ణ సహకారం మద్దతివ్వాలనివిజ్ఞప్తిచేసారు.



అంతకుముందున్న కథనాలప్రకారం ప్రభాకరన్‌ను 2009లోనే శ్రీలంక ఆర్మీ హత్యచేసింది. ఈలమ్ అంటే తమిళ భాషలో తమిళులకు స్వస్థలం అని భావిస్తారు.

# జగ్గయ్యపేటలో 189 రోజులుగా కొనసాగుతున్న అన్నక్యాంటీన్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీమం త్రి నెట్టెం రఘురామ్ పర్యవేక్షణలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఏర్పాటుచేసిన అన్యక్యాంటీన్ రోజూవారి కూలీలు, కళాశాలలకు ఇతర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు, పేదలకు వరప్రసాదంగా పరిణమిస్తోంది. నిత్యం దాదాపు 700ల మంది క్షుద్భాధను తీరుస్తున్న అన్నక్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో కూడా మంచి మైలేజ్ పెరిగింది. మంగళవారం భోజనాలను తాతయ్య సొంత ఖర్చుతో ఏర్పాటచేశారు. నియోజకవర్గ బిసి తెలుగు మహిళ అధ్యక్షురాలు, మున్సిపల్ కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ,, టిడిపి నాయకులు వడ్డనలో పాల్గొని సేవలు అందించారు. వివేకానందరెడ్డి హత్యలో సూత్రధారులు ఎంత పెద్దస్థాయి వారైనా కఠినంగా శిక్షించాలి


అన్నక్యాంటీన్‌లో భోజనాలు వడ్డిస్తున్న టిడిపి నాయకులు, నియోజకవర్గ బిసి తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి

అత్యంత దారుణంగా జరిగిన వివేకానందరెడ్డి హత్యలో సూత్రధారులు ఎంత పెద్దస్థాయి వారైనా కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్‌చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), పట్టణ నాయకులు పాల్గొని మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి క్రూరత్వం గురించి ప్రజలకు స్పష్టంగా తెలిసిపోయిందని ఆరోపించారు. రాజగోపాల్ ప్రసంగిస్తూ వివేకానందరెడ్డి హత్యపై అన్ని ఆధారాలతో టిడిపి విడుదల చేసిన జగనాసుర రక్త చరిత్ర పుస్తకంతో రాష్ట్ర ప్రజానీకానికి నిజాలు తెలిసిపోయాయని దీంతో తాడేపల్లి ప్యాలెస్ కంపించి పోతోందన్నారు. ఈహత్య కేసులో సూత్రధారి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉంటే ప్రధాన పాత్రధారులు ఎంపి అవినాష్‌రెడ్డి, అతడి కుటుంబ సభ్యులనేది అందరికి తెలిసిపోయిందన్నారు. తీగలాగితే డొంక కదిలిందని, సిబిఐ అవినాష్‌రెడ్డిని విచారించగానే తాడేపల్లి గుట్టు అంతా బయటపడినా ఇంకా అవినాష్‌రెడ్డి అమాయకుడైనట్లు వైసిపి నేతలతో జగన్మో హనరెడ్డి మాట్లాడించటం సిగ్గుచేటని విమర్శించారు. జగనాసుర రక్త చరిత్ర పుస్తకంలో లేవనెత్తినప్రశ్నలకు నేరుగా సిఎం జగన్ ఎందుకు సమాధానం ఇవ్వటంలేదని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్‌పై ఆరోపణలకు జగన్మోహనరెడ్డి సమధానం చెప్పటంలేదని నిగ్గదీశారు.



## కల్పవృక్ష వాహనంపై మోక్షప్రదాతగా కళ్యాణ వెంకన్న

**చంద్రగిరి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కల్పవృక్ష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రాజగోపాలస్వామి అలంకరణలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారిని మంగళ వారం వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను మండపానికి తీసుకువచ్చారు. నాలుగవ రోజు ఉదయం స్వామివారు తన దేవేరులతో కలసి శ్రీరాజగోపాల స్వామివారి అలంకరణలో చంద్రకోలు, దండం ధరించి కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఆలయ కంకణభట్టార్ బాలాజీ రంగాచార్యులు వాహన విశేషాన్ని వివరిస్తూ స ృష్టిలో కల్పవృక్షం కోరిన కోర్కెలను తీర్చగలదని ప్రశస్తి వుందన్నారు. అయితే ఆ కల్పవృక్షం సైతం ఇవ్వలేని ధర్మమోక్షాల్ని స్వామివారు ప్రసాధించగలరని నిరూపించడమే కల్పవృక్ష వాహన సేవ అన్నారు. కల్పవృక్షాలు లోకాతీతమైన ఏ ఫలాన్నైనా ప్రసాధించగలవనీ, అయితే అది కోరుకునే వారి యుక్తి ఆధారంగా లభించగలదన్నారు.

శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు ఇహలోక ఫలాలను ప్రసాధిస్తారనీ, అట్టి స్వామి వారికి ఐదు కల్పవృక్షాలు ఏకరూపమై ఈ నాటి వాహనంగా విరాజిల్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ టి.వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ప్రధాన అర్చకులు పార్థసారిధి, అర్చకులు నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చిగిచెర్ల-ధర్మవరం డబ్లింగ్ రైలు మార్గం పనులు

### పలురైళ్ల రద్దు - మరికొన్ని పాక్షిక రద్దు - ఇంకొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుత్తి-ధర్మవరం సెక్షన్, చిగిచెర్ల-ధర్మవరం రైల్వే స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనులు పతాక స్థాయికి చేరుకున్నాయి. ఇందులో భాగంగా ముందస్తు నాన్ ఇంటర్లాకింగ్/నాన్ ఇంటర్లాకింగ్ పనులను ఈ నెల 15 నుంచి 22లోపు పూర్తి చేసేందుకు డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి అనుమతివ్వడంతో నేటి నుంచి డబ్లింగ్ రైలు మార్గానికి రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక పనులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో రైళ్ల నిర్వహణకు కొంత మేర ఆటంకం ఏర్పడింది. రద్దు అయిన రైళ్లు : గుంతకల్లు నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 07693 ప్రత్యేక పాసింజర్ రైలు ఈ నెల 15 నుంచి 22 వరకు రద్దు చేశారు. అలాగే హిందూపురం నుంచి గుంతకల్లు వెళ్ళాల్సిన నెంబర్ 07694 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 16 నుంచి 23 వరకు రద్దు చేశారు. పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు : గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07655/56 ప్రత్యేక పాసింజర్ రైళ్లను ఈ నెల 15 నుంచి 22 వరకు వరకు గుంతకల్లు, కదిరి, గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేశారు. బెంగుళూరు-ధర్మవరం-బెంగుళూరు మధ్య తిరిగే నెంబర్ 06595/96 ప్రత్యేక పాసింజర్ రైళ్లను హిందూ పురం-ధర్మవరం-హిందూపురంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 15 నుంచి 22 వరకు నర్సాపురం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17247 ఎక్స్ ప్రెస్‌ను, ధర్మవరం నుంచి నర్సాపురంకు ఈన ఎల 16 నుంచి 23 వరకు వెళ్లే నెంబర్ 17248 ఎక్స్‌ప్రెస్ రైళ్లను కదిరి-ధర్మవరం-కదిరిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దారిమళ్లించిన రైళ్లు : తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 15 నుంచి 22 వరకు తిరుపతి, రేణిగుంట, గుంతకల్లు, బళ్లారిమీదుగామళ్లించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.

## గుంతకల్లులో ఇరువురు దారుణహత్య - ఒకరు ఎన్‌ఆర్‌ఐ, మరొకరు డ్రైవర్


**గుంతకల్లు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని 60అడుగుల రోడ్డు, ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని ఓ నివాసంలో మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు ఎన్‌ఆర్‌ఐ జి.పి. హేమ కోటిరెడ్డి (75) అతని వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న షెక్షావలి (23)అనే యువకుడులను గొంతుకోసి దారుణంగా హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. సదరు సంఘటన పట్ల పట్టణంలో సంచలనం రేపింది. ఈ సంఘటనపై స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలో నివాసముంటున్న జి.పి. హేమ కోటిరెడ్డి, అతని భార్య డాక్టర్ సరోజమ్మలు ప్రేమవివాహం చేసుకుని ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానంగా వారు అమెరికా దేశంలో నివాసం ఉన్నారన్నారు. కాగా భార్యాభర్తలు ఇరువురు 3మాసాల క్రితం అమెరికాకు వెళ్లి గత 10రోజుల క్రితం ఇండియాకు చేరుకుని హైదరాబాద్‌కు వచ్చి సోమవారం గుంతకల్లుకు అతను ఒంటరిగా చేరుకున్నాడన్నారు. ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రం ఓ ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తమను పాతుగుంతకల్లు ప్రాంతంకు చెందిన రాము అనే వ్యక్తి పంపారని అంటూ ఏవో పేపర్‌లతో కోటిరెడ్డి నివాసం వద్దకు చేరుకుని గేటు వద్ద ప్రత్యక్షసాక్షితో రెడ్డిని కలవాలన్నారని, దీంతో రెడ్డి పిలుపుమేరకు వారిని ఇంటిలోకి పంపారన్నారు. దీంతో ఆయనతో సంభాషిస్తూనే కత్తితో దాడి చేసి గొంతుకోసి


హత్యకు గురైన ఎన్‌ఆర్‌ఐ జి.పి.హేమ కోటిరెడ్డి

దారుణంగా హత్య చేసి బయటకు వస్తుండగా డ్రైవర్ షెక్షావలి అడ్డుకోగా అతనిని దారుణంగా హత్య చేసి పరారీ అయ్యా రన్నారు. దీంతో ఇంట్లోనే ఉన్న పనిమనిషి పోలీసులకు సమా చారం ఇచ్చారన్నారు. దీం తో సంఘటనా స్థలంకు టూటౌన్ పోలీసులు చేరుకుని దారుణ హత్యలపై డిఎస్‌పి నరసింగప్పకు సమాచారం అందించగా దీంతో హుటా హుటిన ఆయన అక్కడకు చేరుకుని తనదైనశైలిలో విచారణ చేపట్టారు. మృతుడు పట్టణంలో అందరికీ చిరపరిచితుడు కావడంతో సంఘటన దావానలంలా ప్రచారం సాగడంతో సదరు ప్రాంతంలో వివిద పార్టీల శ్రేణులతో పాటు జనులు గుమిగూడటంతో జనసంద్రంగా మారింది. ఇదిలా ఉండగా మృతుడు షెక్షావలి తండ్రి ఖాజావలి, వహిదాభానుల ఏకైక సంతానం కాగా కోటిరెడ్డి వద్ద గత 10రోజుల క్రితం డ్రైవర్‌గా పనిలో చేరడం, గత 6మాసాల క్రితం వివాహం కావడంతో పాటు భార్య ప్రస్తుతం గర్భవతి అని మృతుని బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## ఐరెన్ లెగ్ అంకుల్ లోకేష్ సభలు కామిడి షోలే: మంత్రి రోజా

**నగరి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** నగరి నియోజకవర్గం పుత్తూరులో నిర్వహించిన యువగళం పాద యాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన గురించి, ముఖ్యమంత్రి జగనన్న గురించి చేసిన ఆరోపణలపై మంత్రి రోజా మంగళవారం మీడియా ముందు ఘాటుగా స్పందించారు. స్క్రిప్ట రాసిచ్చినా నాలుగు మాటలు సక్రమంగా మాటాడని వ్యక్తికి నన్ను, ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత లేదన్నారు. ఐరెన్ లెగ్ లోకేష్ అంకుల్ బహిరంగ సభలు కామిడీ షోల్లా తయారై లోకేష్‌నఉ అందరూ జోకేష్ అంటున్నారన్నారు. ముందు రోజు రాత్రి వచ్చి మరుసటి రోజు సాయంత్రం దాకా టెంట్‌లో దాక్కో వడం సభకు జనం



చేరకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురు చూడడం ప్రజలందరికి తెలుసనన్నారు. నాపైనా నా కుటుంబం సభ్యులపై అవినీతి ఆరోపణలు చేశాడని అవినీతికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు, లోకేష్, బ్రహ్మిణీ, భువనేవ్వరీలే అన్నారు. చిత్తూరు జిల్లాలో పాలు పోసేవారు, కూరగాయలు అమ్మేవారు అలాగే ఉన్నారని వారి నుంచి హెరిటేజ్ పేరిట దోచుకుంటున్న చంద్రబాబు కుటుంబం కోటీశ్వరులెలా అయ్యారో చెప్పాలన్నారు. పచ్చకామెర్ల వానికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు తండ్రి ముఖ్యమంత్రిగా ఉండి సంతకాలు పెడుతుంటే లోకేష్, బ్రహ్మిణి, భువనేశ్వరి లెక్క లేనన్ని సూట్ కేసులు నొక్కేశారని, అందరూ వారి లాగే ఉంటారనుకోవడం పొరపాటన్నారు. కేసులు పెడితే స్టేలు తెచ్చుకుని జారుకునే వారికి మరొకరి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. నా ఆస్తులపై నీ ఆస్తులపై సీబీఐ ఎంక్వయిరీ వేద్దాం నేను రెడీ నువ్వురెడీనా అంటూ సవాల్ విసిరారు. దమ్ము, ధైర్యం ఉంటే టీడీపీ మేనిఫెస్టో తెండి, మా మేనిఫెస్టో తెస్తా ఎవరెన్ని నెరవేర్చారో తెలుస్తుందన్నారు.

## జగ్గయ్యపేటను స్వచ్ఛ - ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతాం

### - మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



జగ్గయ్యపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన స్వచ్ఛభారత్ పబ్లిక్ టాయిలెట్లను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటను స్వచ్ఛ-ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. పట్టణంలో మంగళవారం నూతనంగా నిర్మించిన స్వచ్ఛభారత్ పబ్లిక్ టాయిలెట్లను ప్రారం భించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన మున్సిపల్ కౌన్సిల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగం, అమ్మకాలను పూర్తిస్థాయిలో రద్దుచేశామని, ఎక్కడైనా ఎవరైనా వాడినా, అమ్మినట్లు ఫిర్యాదులు వచ్చినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటైన సంవత్సర కాలంలో రూ.14 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, కృష్ణా జలాలను నూరుశాతం ప్రజలకు అందించిన ఘనత తమ కౌన్సిల్‌కే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తోడ్పాటుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తామని పేర్కొన్నారు. కాగా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకరరావు, హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, అధికార-ప్రతిపక్ష కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో వీధి కుక్కలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ర్యాబిస్ వ్యాధి నిర్మూనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను అధ్యయనంచేసి అమలుపర్చాలని కర్లపాటి ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు, వాసవీ ఇంటర్నేషనల్ రీజనల కార్యదర్శి కర్లపాటి వెంకటేశ్వర్లు చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వట్టెం మనోహార్ కూడా పాల్గొన్నారు. ఆరవ వార్డులో రూ.15 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు నిరా ్మణ పనులను చైర్మన్ పరిశీలించారు.

## డ్రగ్స్ అలవాటు చేస్తూ యువతులపై లైంగిక దాడులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ముంబయికి చెందిన డ్రగ్స్ ముఠాలు హైదరాబాద్‌లో అమ్మాయిలకు మాదకద్రవ్యాలు అలవాటుచేస్తూ వారిపై లైంగిక దాడులకు పాల్పడుతున్నట్లు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ తేల్చింది. హైదరాబాద్‌కు చెందిన ఓ ఐటి ఉద్యోగిని కుటుంబంతో సంతోషంతో వుండగా ఒక పార్టీలో పరి చయం అయిన డ్రగ్స్ స్మగ్లర్ ద్వారా ఎండిఎంఏ రకం మాదకద్రవ్యానికి బానిసగా మారి మొదట ఉద్యోగాన్ని పోగొట్టుకుని ఆ తరువాత డ్రగ్స్‌కు పూర్తిగా బానిసగా మా రింది. దీ ని తరువాత స్మగ్లర్‌గా మారి పోలీసులకు దొరికిపోయింది. ఈ మహిళ ద్వారా హైదరాబాద్‌కు చెందిన మ రో 40 మంది వరకు ఐటి ఉద్యోగులు, ముంబా యిలో మరో 70 మంది మాదకద్రవ్యాలకు బానిసలుగా మారినట్లు తేలింది. ఈ మహిళను పట్టుకున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు ఆమెను విచారించగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. ముంబయిలో బలంగా వున్న మాదకద్రవ్యాల మాఫియా వివరాలను ఆమె ద్వారా పోలీసులు తెలుసుకుని, దీనిని రట్టు చేసేందుకు రంగంలో దిగారు. ఈ క్రమంలో ముంబాయికి చెందిన మెహ్రాజ్ ఖాజీ అనే డ్రగ్స్ స్మగ్లర్ పట్టుబడినా ఇతరులు పారిపోయారు. వీరి కోసం గాలింపు చేబ ట్టారు. ఇదే సమయంలో ముంబాయిలో అనేకచోట్ల అమ్మాయిల ను మాదకద్రవ్యాలకు బానిసలుగా చేస్తున్న డ్రగ్స్ స్మగ్లర్లు వారు మత్తులో వున్న సమయంలో వరుసగా లైం గిక దాడులకు పాల్పడుతున్నట్లు తేల్చారు.

# సూపర్ మిలిటరీపవర్‌తో దేశాలను శాసించకూడదు

## ● ఎయిరో ఇండియాలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్


**బెంగళూరు, ఫిబ్రవరి 14:** ప్రపంచదేశాల్లో సూపర్ మిలిటరీ పవర్స్ ఉన్న దేశాలు ఇతరులకు పరిష్కారాలిస్తామంటూ శాసించకూడదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. అంతేకాకుండా సహాయం అవసరం ఉన్న దేశాలకు ప్రసంగాలతో సరిపెట్టడం, ఉద్బోధలుచేయడం కాదని కట్ అండ్‌డ్రై విధానం మంచిది కాదని పరోక్షంగా చైనాను ప్రస్తావించారు. బెంగళూరులోజరిగిన ఎయిరోషోలో ఆయన పాల్గొని వివిధ స్టాల్స్ సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎయిర్‌షోకు 30దేశాలనుంచి వచ్చిన డిప్యూటి రక్షణ మంత్రులు కూడా వచ్చారు. నిబంధనలను గౌరవిస్తూ ప్రపంచ వ్యాప్త నిబంధనలను అనుసరిస్తుందని, సహేతుకమైన విధానాలతో సార్వభౌమ దేశాలకు సమానత్వం, సమాన గౌరవం ఇస్తూ అందరినీ కలుపుకుని వెళుతుందని అన్నారు. చైనాకానీ మరే ఇతర దేశాన్ని ప్రస్తావించకుండా సింగ్ మాట్లాడుతూ పైనుంచి కిందికి అన్న సూత్రం సమస్యలపరిష్కారంలో ఎంతమాత్రం సుస్థిరం కాదని కొన్నిసార్లు రుణగ్రస్తంగా మారుతుందని ఆయన అన్నారు. ఒకదేశంలో ఆవిర్భవించిన కొవిడ్ వైరస్ ప్రపంచదేశాలను ఎలా దెబ్బతీసిందో అందరికీ తెలుసునని ఆయన అన్నారు. మనం అందరూ ఒకే పడవలో ఉన్నామని, మునిగినా మునుగుతామని, లేదా సమిష్టిగా ఈదుకుని సమస్యలు అధిగమిస్తామన్నారు. స్పీడ్ పేరిట జరిగిన ఈ సదస్సులో ఉగ్రవాదం సమూల నిర్మూలనకు ఉమ్మడి కార్యాచరణ ఎంతో అవసరమని, సమిష్టి భద్రత, బాధ్యతగా తీసుకుంటే ప్రపంచదేశాల్లో సామరస్యవాతావరణం మరింతపెరుగుతుందన్నారు. అన్నిదేశాలను భారత్ సమానభాగస్వాములుగా భావిస్తుందని, ఒకదేశం అంతర్గత సమస్యల్లో మరో దేశం సూపర్ పవర్ పరిష్కారాలను ఎంతమాత్రం సహించదని అన్నారు. ప్రసంగాలు హితబోధలు కాదని మా మిత్రదేశాలకు




సామర్థ్యంపెంపునకు అవసరమైన సహకారం అందిస్తామని రక్షణ మంత్రి తెలిపారు. సంపన్నదేశాలుగా చెప్పుకుంటునన దేశాలు మిలిటరీపరంగాను, టెక్నికల్‌పరంగాను ఇతరులకంటే ఘనంగా ఉన్నామని చెప్పుకునేదేశాలు ఇతర దేశాలను శాసించడం మంచి సాంప్రదాయం కాదని, పరిష్కారాలిస్తామంటూ శాసించే తత్వం భారత్‌కు లేదన్నారు. హిందూమహాసముద్రం, ఆసియా పసిఫిక్, ఆఫ్రికా ఖండాల్లో పెరుగుతున్న చైనా ప్రాబల్యాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించిన రాజ్‌నాథ్‌సింగ్ భారత్ స్నేహపూర్వక దేశాలతో రక్షణరంగభాగస్వామ్యాన్ని ఎప్పుడూ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. విక్రేత, కొనుగోలుదారు సాంప్రదాయాన్ని ఎప్పుడూ గౌరవిస్తామని ఆయన స్పష్టంచేసారు. సమ భాగస్వామ్యం, సమ ఉత్పత్తి విదానం, సమ అభివృద్ధి విధానాలనే భారత్ గౌరవిస్తుందని పేర్కొన్నారు. భాగస్వామ్యా దేశాలనుంచి రక్షణరంగ సామగ్రిని కొనుగోలుచేస్తుంటే వాటి సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకుంటామని, భారత్‌లో వాటి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటుచేయడం, భారత్‌లోని సంస్థలతో భాగస్వామ్యం వంటి అంశాలపైనే దృష్టికేంద్రీకరిస్తామన్నారు. కొత్త ఆలోచనలు, కొత్త మేధోసంపత్తిని ప్రపంచ వ్యాప్తంగా భారత్ స్వాగతిస్తుందని అన్నారు. ఈసదస్సులో మొత్తం స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యం, దేశీయ సాంకేతిక పరిజ్ఞానం, విదేశీ కంపెనీలతో భాగస్వామ్య ఒప్పందాలు వంటివి కీలకం కానున్నాయి. మేకిన్ ఇండియా, మేక్‌ఫర్‌ది వరల్డ్ అన్న దృష్టితోభారత్‌ముందుకుపోతున్నదని ఆయన అన్నారు.

## కన్నుల పండువగా కైలాసనాథుని ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రో క్తంగా, కన్నుల పండుగా కైలాసనాథుని తిరు నాళ్ళకు ధ్వజపూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పూజల్ని ప్రారంభించారు. సోమవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణ తరువాత బ్రహ్మోత్స వాలకు శ్రీకారం కాగా స్వామి ధ్వజారోహణ ప్రారంభోత్సవం అని చెప్ప వచ్చు. ఉదయం పట్టణ ప్రజలకు దాతలు అందించిన కొత్త వెండిపల్లకీల్లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చి ఆలయానికి చేరుకున్న తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా స్థానిక సంప్రదాయం మేరకు పంచమూర్తుల్ని ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమర దిక్కుగా ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజ స్థంభం తూర్పు అభిముఖంగా దర్శన మిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టిం చారు.ఆలయ ప్రధానర్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్స్ డాక్టర్ స్వామినాధన్(చియ్యా) గురుకుల్ వరదా గురుకుల్, వేదపండితులు,పౌరోహితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ వేదమంత్రాల్ని పఠిస్తుండగా అష్టదిక్పాలకులు,పంచపాలకులు,వరుణదేవుని కలశాల్ని ప్రతి ష్టించారు. వాటి ముందు ప్రధాన కలశాన్ని దాని ముందు హోమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా సంకల్పం జరిపారు. స్వామి అమ్మవార్లకు పండ్లు,పత్రి,పూలతో కూడిన పళ్ళెముల్ని ఊరేగింపుగా నాయకులు, అధికారులు తీసుకొని ధ్వజస్థంభం నుంచి స్వామి గర్భగుడిలో ప్రదక్షిణలు జరిపారు. అనంతరం మళ్ళీ హోమాలు జరిపారు. ఆలయ సంప్రదాయం మేరకు సుమారు రెండు గంటలకుపైగా వేదపండితుల వేదఘోషతో కార్య క్రమాలు సాగాయి. అనంతరం శాస్త్రోక్తంగా మొదట ఆలయం నుంచి ధ్వజ మింటిని ఆధిరోహించారు.ఆ తాడుతో పాటు ధ్వజ సంకేతం కల్గిన పటాన్ని ధ్వజస్థంభంమీదికి అధిరోహింపజేసారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు, వేదమంత్రాలతో పునీ తమైన కలశాల్లోని నీటితో ధ్వజస్థంభానికి అభిషేకాలు జరిపారు.బలి ముద్దల నివేదన జరిపాక ఉత్సవర్లకు ధూపదీప నైవేద్యం సమర్పించారు.అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకు దీపారాధన జరిపారు. దాంతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగి శాయి. అనంతరం ధ్వజస్తంభానికి పూలవ ర్షంతో కనువిందు చేయడం కమనీయదృశ్యంగా మారింది. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు బయ్యా నాగమ్మకుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఓ వికె సాగర్‌బాబు వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఉభయదారులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఇఇ మురళీధర్ రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,శానిటరీ ఇన్సెపెక్టర్ రఘునాథ్‌రెడ్డి, ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్,వెంకటమునిరెడ్డి సుదర్శనం, పిఆర్‌ఓ సుబ్రమణ్యం రెడ్డి పర్యవేక్షణలో ,వారి సిబ్బంది పర్యవేక్షించారు.



# ముగిసిన ఉపాధ్యాయ బదలీల దరఖాస్తు ప్రక్రియ

- జిఓ 317 టీచర్ల నుంచి 13,904 దరఖాస్తులు
- మొత్తం దరఖాస్తులు 73,813
- 16, 17 తేదీల్లో సీనియారిటీ లిస్టు ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 73,813 దరఖాస్తులు వచ్చాయి. 317 జిఒ మూలంగా బదలీలు కాబడిన ఉపాధ్యాయుల నుంచి కూడా ప్రస్తుతం జరుగుతున్న బదలీలకు దరఖాస్తులను స్వీకరించిన నేపథ్యంలో వారి నుంచి 13,904 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారి తెలిపారు.
జీవో 317లో వేరే జిల్లాకు బదలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకొని బదలీలకు దరఖాస్తు చేసుకోవడానికి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 12 నుంచి 14 వరకు స్వీకరించారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల నేపథ్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో వారి సీని యారిటీ లిస్టును ప్రకటిస్తారు. 18 నుంచి 20 వరకు సీనియారిటీ లిస్టుపై అభ్యంతరాలను స్వీకరించి.. 21, 22 తేదీలోన తుది సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 24న హెడ్మాష్టర్స్ బదలీలు చేస్తారు. 26 నుంచి 28 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌కు హెడ్మాష్టర్స్‌గా పదోన్నతులు కల్పిస్తారు. మార్చి 1, 2 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టు ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్ల కల్పిస్తారు. మార్చి 4, 5 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ బదలీలను చేపడతారు. మార్చి 7 నుంచి 9 వరకు ఎస్‌జీటీల నుంచి ఎస్‌ఏలుగా ప్రమోషన్లను చేపడతారు. మార్చి 10 నుంచి 12 ఎస్‌జీటీల వెకెన్సీల లిస్టును ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్లను ఇస్తారు. మార్చి 14న ఎస్‌జీటీల బదలీలను చేపడతారు. మార్చి 16 నుంచి 30 వరకు అన్ని రకాల అభ్యంతరాలను స్వీకరిస్తారు.



## మాజీ సిఎం దామోదరం సంజీవయ్యకు కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా సంజీవయ్య ఉద్యానవనంలో పూలమాల వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, నాగరిగారి ప్రీతంలు పాల్గొన్నారు. అదేవిధంగా గాంధీభవన్‌లో సైతం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆశయాలను వారి సిద్ధాంతాలను ఈ తరం యువత ముందుకు తీసుకునిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్,కోట్ల శ్రీనివాస్‌తో పాటు శ్రీకాంత్‌గౌడ్, రామ్‌శెట్టి నరేందర్, ఎస్సీ క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తు ఖాయం

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తు ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాము చెప్పింది నిజమని రూఢీ చేసేలా కోమటరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు చేశారన్నారు. కాంగ్రెస్, కెసిఆర్ నాటకాలను ప్రజలు అసహ్యించు కుంటున్నారని అన్నారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పొత్తు పెట్టు కుంటున్నాయని మా వాదన నిజమని మరోసారి తేలిపోయిందన్నారు. దీనికి నల్గొండ ఎంపి వ్యాఖ్యలు చూస్తే అర్థమైపో తుందన్నారు. నువ్వుకొట్టినట్లు చేయ్, నేను తిట్టినట్లు చేస్తా అన్న చందాన ఈ రెండు పార్టీలు పరస్పరం విమర్శించుకుంటు న్నారయన్నారు. పైకి విమ ర్శించు కుంటున్నట్లు కనిపిస్తున్నా లోపల మాత్రం చేతులు కలిపాయన్నారు. ఇటీవల అసెంబ్లీ సమా వేశాల్లోనూ కాంగ్రెస్ పార్టీపై కెసిఆర్ ప్రశంసలు కురిపించారన్నారు. పార్లమెంటులోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎంపిలు కలిసే ఉన్నారని, ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలపై మొదటి నుంచి గట్టిగా పోరాటం చేస్తుందని బిజెపి అన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హోదాను సమర్థవంతంగా నిర్వహించలేక కెసిఆర్‌తో కాం గ్రెస్ లోపాయికారి ఒప్పందం చేసుకుందన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,559 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3914 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,51,710 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,421 మంది కోలుకోగా (99.51శాతం) మంగళవారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 27కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 4 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.



**పోలీసులకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేస్తున్న ఉస్మానియా ఆసుపత్రి జూనియర్ వైద్యులు, ఫార్మాసిస్టులు**

### దొంగతనం ఒప్పకోవాలంటూ

## టెక్నీషియన్‌ను చితకబాదిన పోలీసులు

### జూనియర్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ధర్నా

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఒకవైపు ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసులంటూ చెబుతుండగా మరోవైపు అందుకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. టెక్నీషియన్ చితకబాదపడటంతోపాటు ఓ వైద్యుని సదరు పోలీసులు దూషించారని జూనియర్ వైద్యులు, ఫార్మాసిస్టులు నిరసనకు దిగారు. సదరు మహిళ టెక్నీషియన్‌పై ఫిర్యాదు చేసినప్పుడు విచారణ చేసేముందు ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.నాగేందర్‌కుగాని, ఆర్.ఎం.ఒకు సమా చారం ఇవ్వకుండా ఎస్ఐ రామ్‌కిషన్ ఏకపక్షంగా వ్యవహరించారు. దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని డయాలసిస్ టెక్నీషియన్, పేషంట్ కేర్‌ను సిబ్బందిని కాళ్లు, చేతులు కట్టేసి చితక బాదినట్లు బాధితుడు వాపోయారు. ఈ సంఘటన అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఉస్మానియా ఆసుపత్రిలో ఫార్మాసిస్టులు, టెక్నీషియన్‌లు అఫ్జల్‌గంజ్ పోలీసులకు వ్యతిరేకంగా ఓపి విభాగంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం.. ఉస్మానియా ఆసుపత్రికి ఆదివారం ఓ మహిళ డయాలసిస్ కోసం వచ్చింది. పేషంట్ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు పోయిందని స్థానిక అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని డయాలసిస్ సమయంలో సదరు మహిళకు చికిత్స చేసిన సమయంలో ఉన్న టెక్నీషియన్, పేషంట్ కేర్ సిబ్బందిని ఎస్ఐ రామ్‌కిషన్ అఫ్జల్‌గంజ్ స్టేషన్‌కు పిలిపించారు.
ఎలాంటి విచారణ చేయకుండా ఎస్ఐ రామ్‌కిషన్ బలవంతంగా ఇద్దరిని బంగారు పుస్తెల తాడును తీసుకున్నామని ఒప్పుకోవాలని విచక్షణారహితంగా కొట్టారని జూనియర్ డాక్టర్ల అసోసియేషన్, పారామెడికల్ సిబ్బంది ఆరోపించారు. ఎలాంటి విచారణ చేయకుండా ఎస్ఐ రామ్‌కిషన్ కొట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని జూనియర్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ధర్నాకు దిగారు. ఈ సంఘటనపై ఈస్ట్‌జోన్ డిసిపికి ఫిర్యాదు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ తెలిపారు. ఆసుపత్రి ఆర్ఎంఒకు, సూపరింటెండెంట్‌కుగాని ముందుగా సమాచారం ఇవ్వకుండా టెక్నీషియన్‌ను చితకబాదడం ఎంతవరకు సమంజసమన్నారు.

### బిఆర్ఎస్ పొత్తుపై ఎవరు మాట్లాడినా

## అది వారి వ్యక్తిగతం.. పార్టీకి సంబంధం లేదు

- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌తో పొత్తు విషయం ఎవరూ మాట్లాడిన అది వారి వ్యక్తిగతం అని, తప్ప పార్టీకి సంబంధం లేదని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. ఓటమి అంచు కుందన్నారు. బిఆర్ఎస్‌ను ఓడించేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఓటమి అంచున ఉన్న బిఆర్ఎస్‌కు పొత్తులు అవసరం ఉండొచ్చు కానీ కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదన్నారు. గతంలోనే తెలంగాణ సభలో కాంగ్రెస్ పార్టీకి ఎవరితో పొత్తు ఉండదని రాహుల్‌గాంధీ స్పష్టం చేయడమే కాకుండా పొత్తు గురించి మాట్లాడితే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన పూర్తి మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు.

**ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: చామల కిరణ్‌రెడ్డి**

ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొత్తులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి అన్నారు. ఇది కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. కార్యకర్తలు హాథ్ సే హాత్ జోడో యాత్రలో ఎంతో శ్రమించి పనిచేస్తూపార్టీని బలోపేతం చేస్తున్న తరుణంలో ఇలాంటి మాటలు కార్యకర్తలను గందరగోళంలో పడేస్తాయన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపిగా పనిచేసిన కోమటిరెడ్డి ఇలా మాట్లా డటం సబబు కాదన్నారు. కార్యకర్తల మనోబలాన్ని దెబ్బతీసే చర్యలు మంచికి కావని, తొమ్మిది సంవత్సరాలుగా కార్యకర్తలు ఎంతో శ్రమిస్తున్నారన్నారు. పొత్తులు ఉండవని వరంగల్ సభలోనే రాహుల్‌గాంధీ మాట్లాడారన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి సందేహాలు లేకుండా ఎవరి పనులు వాళ్లు చేసుకుంటూ పార్టీని అధికారంలోకి తెచ్చేలా కృషి చేయాలన్నారు.

## హిండెన్‌బర్గ్‌పై ఇడి దాడులు చేయిస్తారా?

### మంత్రి కె.తారకరామారావు ప్రశ్న



**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఐటి, సిబిఐ, ఈడి సంస్థలు బిజెపి చేతుల్లో కీలు బొమ్మలుగా మారిందని, బిబిసిపై ఐటి దాడులు మంత్రి కె.తారకరామారావు తప్పుపట్టారు. మరి హిండెన్ బర్గ్‌పై ఇడి దాడి చేయిస్తారా అంటూ ట్విట్టర్‌లో ప్రశ్నించారు. బిబిసి ఆఫీసుపై మంగళవారం ఐటి శాఖ సోదాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ట్విట్టర్‌లో స్పందించారు. ఆ దాడుల పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేవారు. కొన్ని వారాల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోడిపై బిబిసిలో డాక్యుమెంటరీ ప్రసారం అయిందని, ఇప్పుడు భారత్‌లోని బిబిసి ఆఫీసులపై ఐటి దాడులు జరుగుతున్నాయన్నారు. ఐటి, సిబిఐ, ఈడి లాంటి ఏజెన్సీలు నవ్వులపాలు అవుతున్నాయని, ఆ సంస్థలు బిజెపికి కీలుబొమ్మలుగా మారినట్లు కెటిఆర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన మంత్రి కెటిఆర్ తరువాత ఎటువంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. ఆదానీ స్టాక్స్‌పై నివేదిక ఇచ్చిన హిండెన్‌బర్గ్ సంస్థపై ఐటి దాడి చేయిస్తారా అంటూ ప్రశ్నించారు. లేదంటే ఆ సంస్థనే టేకోవర్ చేసుకుంటారా అన్నారు. బిబిసిపై ఐటి దాడులకు సంస్థలు రాసిన కథనాలను తన ట్వీట్‌లో మంత్రి ట్యాగ్ చేశారు.

## నుమాయిష్‌లో రాష్ట్ర అటవీశాఖకు మొదటి బహుమతి

- పథకాల అమలు, ప్రదర్శన విభాగంలో బహుమతి దక్కించుకున్న అటవీశాఖ స్టాల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణాకు హరితహారం కింద గత ఎనిమిది సంవత్సరాలుగా అటవీశాఖ అమలు చేస్తున్న వినూత్న పథకాలు, వాటి ప్రదర్శనకు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్(నుమాయిష్)లో మొదటి బహుమతి లభించింది. ఎగ్జిబిషన్ -2023 ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన హోంమంత్రి మహముద్ అలీ చేతుల మీదుగా అటవీశాఖ అధికారులు ఈ బహుమతి అందుకున్నారు. ప్రభుత్వ శాఖలు, పథకాల అమలు ప్రదర్శన, మంచి అలంకరణ విభాగంలో తెలంగాణ అటవీశాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు బహుమతి దక్కింది. ప్రతి యేటా జరిగే ఎగ్జిబిషన్‌లో తెలంగాణ అటవీశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రదర్శన, మినీ జూతో కూడిన స్టాల్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ సారి అడవి, వన్యప్రాణుల థీమ్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఈప్రదర్శన సందర్శకులు




అందరిని బాగా ఆకట్టుకుంది. ఈ యేడు సమర్థవంతంగా స్టాల్‌ను నిర్వహించి బహుమతి గెలుచుకున్న అధికారులు, సిబ్బందిని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ ఓస్ఎస్‌డి ప్రియాంక వర్గీస్‌లు అభినందించారు.

## నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

### 2,201 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

### హాజరుకానున్న 3.55 లక్షల మంది విద్యార్థులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నేటి(బుధవారం) నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,201 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనరల్ విద్యార్థులకు 1,709 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఒకేషనల్ విద్యార్థులకు 492 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్‌లోని బైపీసీ, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతోపాటు.. ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,62,153 మంది జనరల్ విద్యార్థులు, 93,298 మంది ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు. జనరల్ విద్యార్థుల కోసం 1,709 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఒకేషనల్ విద్యార్థుల కోసం 492 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్న సెషన్ పరీక్షలు 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నాయి. నేటి నుంచి ప్రారంభమయ్యే ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 5 వరకు కొనసాగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**బోర్డులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

నేటి నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ బోర్డులో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ (సిఒఇ) జయప్రదబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్‌ను నేటినుంచి మార్చి 2 వరకు కొనసాగించనున్నట్టు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందన్నారు. హెల్ప్ లైన్ నంబర్ 040-24600110, హెల్ప్‌డెస్క్-ఐటి ఇ-మెయిల్‌లో సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ కేసుల్లో ప్రైవేటు న్యాయవాదుల సేవలు నిలిపివేయాలి

### గవర్నర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో రాష్ట్ర ప్రభుత్వ కేసుల్లో ప్రైవేటు న్యాయవాదుల సేవలను ఉపయోగించకుండా అడ్వకేట్ జనరల్ సేవలు వాడుకునేలా చర్యలు తీసుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి ఒక లేఖ రాశారు. ప్రభుత్వానికి కావాల్సిన న్యాయ సహాయం, సలహాలను అడ్వకేట్ జనరల్ (ఏజి) అందించాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏజికి సహకారంగా అడిషనల్ ఏజి కూడా నియమించారని చెప్పారు.
అంతే కాకుండా ఏజికి సహాయ, సహకారాలు అందించేందుకు 35 మంది ప్రభుత్వ న్యాయవాదులు (జిపి), 11 మంది స్టాండింగ్ కౌనిల్స్ ఉన్నారని, వీరందరికి వేతనాలు, అలవెన్సులు వంటి వాటిని ప్రభుత్వమే చెల్లిస్తోందని వివరించారు. అటువంటప్పుడు ఇటీవల కోర్టుల్లో వేసిన వివిధ కేసుల్లో తమ తరపున వాదనలు వినిపించేందుకు వారిని పక్కన పెట్టి ప్రైవేటు న్యాయవాదులను నియమించడం వల్ల కోట్లాది రూపాయల మేర ప్రజాధనం వృధా అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులకు అన్యాయం

### సర్పంచుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణం

### బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**జన్నారం, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతంలో వందల ఏళ్లుగా నివసిస్తున్న గిరిజనేతరులు అన్యాయానికి గురువుతున్నారని, ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో విఫలం అయిందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.



బహుజన రాజ్యాధికార రెండవ విడతలో భాగంగా 179వ రోజు మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సీ, బిసి, మైనారిటీల భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. వారు కూడా అడవిని నమ్ముకుని బతుకుతున్నారని పేర్కొన్నారు. బహుజన రాజ్యంలో గిరిజనేతరులకు గిరిజనులతో సమాన హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కార్పోరేషన్ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. లక్షలాది మంది దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరికి లోన్లు ఇవ్వకుండా, ఓట్ల కోసం దళిత బంధు వంటి పథకాలు పెట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్ల పాలనలో 5 లక్షల కోట్ల అప్పు చేసిందని, కానీ ఆ అప్పుతో ప్రజల బతుకులు మాత్రం మార్చడం లేదన్నారు. ప్రజలు జీవన ప్రమాణాలు మెరుగుపడలేదన్నారు. ఈ లక్షల కోట్లు దేనికోసం ఖర్చు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కట్టిన కొన్ని ప్రాజెక్టులన్ని ఆంధ్రులకు అప్పజెప్పారన్నారు. ఏసిడి పేరుతో అధికంగా విద్యుత్ చార్జీలు వసూలు చేయడాన్ని ఖండించారు.. 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడంతో ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో గత 25 ఏళ్ళుగా కరెంటు లేకుండా ప్రజలు బతుకుతున్నారని, ప్రభుత్వం టైగర్ రిజర్వ్ పేరుతో ఊర్లను ఖాళి చేయాలని చూస్తుందన్నారు. ఇళ్లు, భూమి ఇస్తామని సంతకాలు తీసుకోని ఆదివాసులను మోసం చేస్తుంటే స్థానిక మెమ్మెల్యే పట్టించుకొవడం లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఒక్కటి ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు న్యాయం జరగాలంటే పేద వర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కూర్చోవాలన్నారు. అందుకు ప్రజలంతా బిఎస్పి పార్టీని ఆదరించి ఏనుగు గుర్తును గెలిపించాలని కోరారు. యాత్రలో భాగంగా దంతన్ పల్లి, రాంపూర్, ఉడుంపూర్, మురిమడుగు, మందపల్లి, కామన్ పల్లి, జన్నారం గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, జిల్లా అధ్యక్షులు రాజేందర్, నిర్మల్ జిల్లా నాయకులు జగన్, ఖనాపూర్ అసెంబ్లీ నాయకులు బన్సీలాల్ రాథోడ్, రాజేష్, మహిళా నాయకురాలు లక్ష్మీ హారతి, మండల నాయకులు రమేష్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్తలు సమాజ మార్పునకు దోహదపడే రచనలు చేయాలి

- రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి
- ఉత్తమ గ్రంథాలకు ప్రతిష్టాత్మక తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాలు ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** సాహిత్య ప్రక్రియల ద్వారా సమాజ శ్రేయస్సును కాంక్షించి సాహితీవేత్తలు పురస్కారాలను ఆశించకుండా సమాజ మార్పుకు దోహదపడే స్ఫూర్తిదాయకమైన రచనలు చేయాలని, అప్పుడే పాఠకుల మనస్సును ఆకర్షించగలరని, అది సాహిత్యకారులకే సాధ్యపడుతుందని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2020 సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం సాయంత్రం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఘనంగా జరిగింది.
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. బి.జనార్ధన్‌రెడ్డి విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, విశ్వవిద్యాలయ విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జి రింగు రామమూర్తి తదితరులతో కలిసి తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో పురస్కారం పొందిన 11మంది సాహితీమూర్తులు పద్యకవితలో కుంతీపురం కౌండిన్య తిలక్-మహాపరిణయము; వచన కవిలో పురస్కారం పొందిన అఫ్సర్‌కు బదులుగా రెంటాల జయదేవ్-ఇంటివైపు; బాలసాహిత్యంలో పుప్పాల కృష్ణమూర్తి-వెన్నెల వాకిలి; కథా ప్రక్రియలో జి.వెంకట కృష్ణ- దేవరగట్టు; నవలలో నేరెల్ల శ్రీనివాస్‌గౌడ్-దుల్దుమ్మ; సాహిత్య విమర్శలో సంగిశెట్టి శ్రీనివాస్-దుర్భిణి; నాటకంలో అద్దేపల్లి భరత్‌కుమార్-నవ్వించే నాటికలు; అనువాదంలో ఎ.ఎం.అయోధ్యా రెడ్డి- ఏడవకు బిడ్డా; వచన రచనలో పి.భాస్కరయోగి-హిందూవుల పండుగలు; రచయిత్రి ఉత్తమగ్రంథం ప్రక్రియలో మందరపు హైమవతి-నీలిగోరింటలను ఘనంగా సత్కరించి ప్రతిష్టాత్మక తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి 20,116రూపాయల నగదు, ప్రశంసాపత్రాలను అందించారు. ముందుగా సభకు రింగు రామమూర్తి స్వాగతం పలుకగా,



**తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారగ్రహీతలతో జనార్దన్‌రెడ్డి, కిషన్‌రావు, రామమూర్తి తదితరులు**

తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రూపకర్త డా. ఎన్.టి.రామారావు శతజయంతి ఉత్సవాలను త్వరలో నిర్వహిస్తామన్నారు.
అనంతరం ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాహిత్యం జీవన గమనానికి దిక్సూచి వంటిదని, సాహిత్య రచనలు మానవ జీవితంతో ముడిపడి సామాజిక రుగ్మతలను రూపుమాపడమే కాకుండా కాలానుగుణంగా సాగే ఉద్యమాలకు ఊపు నిస్తాయన్నారు. సభకు ముందు విశ్వవిద్యాలయ జానపద కళలశాఖ విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగాన అలరించాయి.




# ఉమన్‌లీగ్ వేలంపై
# పాక్‌ఫ్యాన్స్ అక్కసు

**న్యూఢిల్లీ:** భారత్ వుమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో పాక్ మహిళాక్రికెటర్లను ఆడించకపోవడం ఎంపికచేసుకోకపోవడం, ప్రాధాన్యత నివ్వకపోవడంపై ఆదేశ క్రికెట్ ఫాన్స్ రగిలతిపోతున్నారు. తమ ఆటగాళ్లతోపోలిస్తే చాలా తక్కువ అన్నట్లు పోస్టులు ఎడుతున్నారు. పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్‌లో పెషావర్‌టీమ్‌కి ఆదేశ కెప్టెన్ బాబర్ ఆజమ్ ఆడుతున్నాడు. ప్లాటినమ్‌కేటగిరీలో ఉన్న ఆజమ్‌కు ఫ్రాంచైజీ ఒక్కోసీజన్‌కు భారత కరెన్సీలో 1.23కోట్లు మాత్రమే చెల్లిస్తోంది. స్మృతి మంధానకు వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబి 3.4 కోట్లు ఇస్తోందంటూ భారత్ ఫాన్స్ కౌంటర్ ఇచ్చారు. ఈ దెబ్బకి పాక్‌ఫ్యాన్స్ దిమ్మదిరిగి సైలెంట్ అయ్యారు. భారత్‌పాకిస్తాన్‌మధ్య నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల దృష్ట్యా ఐపిఎల్, డబ్ల్యుపిఎల్‌లలో పాక్‌ప్లేయర్లను బిసిసిఐ ఆడించడంలేదు. తమ దేశ క్రికెటర్లను ఆడించకపోవడంపై ఆదేశ ఫ్యాన్స్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌ను తక్కువచేస్తూ సోషల్‌మీడియాలో కామెంట్లు వెల్లువెత్తించారు. దీనితో భారత్ ఫ్యాన్స్ కూడా ఏమాత్రం తగ్గకుండా దిమ్మతిరిగే కౌంటర్లు ఇచ్చారు. పిపిఎల్, డబ్ల్యుపిఎల్‌మధ్య తేడాలను తెరపైకి తెచ్చారు. ఆదాయం, ఆదరణపరంగా కనీసపోటీని కూడా ఐపిఎల్‌కు పిఎస్‌ఎల్ ఇవ్వలేదని వారు ఎద్దేవాచేసారు.

## ప్రేమికుల దినోత్సవం రోజున ఆసీస్‌క్రికెటర్ల ముద్దులవాన



**న్యూఢిల్లీ:** ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆసీస్ స్టార్‌ప్లేయర్స్ ఆడమ్ జంపా మార్కస్ స్టొయినిస్‌ల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఇద్దరిమధ్య ఏదో ఉందని గతంలోనే పలు వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరూగేలు అని ప్రచారంకూడా జరిగింది. తాము గేలుకాదని ఇద్దరూ ప్రకటించారు. బిగ్‌బాష్ లీగ్ వాలంటైన్స్‌డే శుభాకాంఓలు చెపుతూ ఇద్దరిఫోటోలను షేర్‌చేయడం చర్చనీయాంశం అయింది. ఈఫోటోల్లో ఇద్దరూ రొమాన్స్‌చేసుకోడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఒక ఫోటోలో స్టొయినిస్ బుగ్గను ఆడమ్ జంపా కొరుకుతుండగా మరొకఫోటోలో ఒకరిబాటమ్ ఒకరు ఒత్తుకోవడం వంటిసంఘటనలుచూసి అందరూ విస్తుపోయారు. పరిమిత ఓవర్లస్పెషలిస్టులు అయిన మార్కస్ స్టొయినిస్ ఆడమ్ జంపా ఆస్ట్రేలియాలోనే ఉండగా ఆజట్టు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకోసం భారత్‌కు వచ్చింది. తొలిటెస్టును ఇన్నింగ్స్ 136 పరుగుల తేడాతో ఆసీస్ ఓటమి పాలయింది. భారత స్పిన్ ఉచ్చులో చిక్కుకున విలవిల్లాడిని ఆసీస్ పాఠాలు నేర్చుకుంటోంది.

# రెండో టెస్టుకు ఢిల్లీస్టేడియం టికెట్లు ఫుల్‌సేల్!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్ ఆస్ట్రేలియాల మధ్య శుక్రవారంనుంచి జరుగుతున్న రెండో టెస్టుకు ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. ఈ స్టేడియం సీటింగ్‌కెపాసిటీ 40 వేలు కాగాఇప్పటికే టికెట్లు అన్నీ అమ్ముడుపోయాయయని డిడిసిఎ వెల్లడించింది. నాగ్‌పూర్ స్టేడియంలో భారత్ జట్టు 132 పరుగుల తేడాతో ఆసీస్‌జట్టును ఓడించిన సంగతి తెలిసిందే. అరుణ్‌జైట్లీ స్టేడియం సీటింగ్ కెపాసిటీ 40వేలుకాగా 24 వేలు టికెట్లు మాత్రమే అమ్మకానికి పెట్టింది. అలాగే 8వేల టికెట్లు డిడిసిఎ సభ్యులకు కేటాయించారు.

ఇక మిగిలిన ఎనిమిదివేల టికెట్లను మ్యాచ్‌వీక్షణకు వచ్చే ప్రముఖులకు ఇవ్వాలనినిర్ణయిం చారు. టికెట్లు అమ్మకాలపై డిడిసిఎ జాయింట్ సెంక్రటరీ రజన్‌మాట్లాడుతూ టికెట్లు అన్నీ అమ్ముడుపోయాయయని రెండో టెస్టుకి స్టేడియం హౌస్‌ఫుల్‌గా దర్శనమివ్వబోతోందని, చాలారోజులతర్వాత ఢిల్లీలో టెస్టుమ్యాచ్ జరగబోతుండటంతో ఈమ్యాచ్‌పై అభిమానుల్లో అమితాసక్తి నెలకొందని రజన్ వెల్లడించారు. నాలుగు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం భారత్ జట్టు 1:0తో ఆధిక్యంలో ఉంది. 2004 తర్వాత భారత గడ్డపై ఆసీస్‌టీమ్ ఇప్పటివరకూ టెస్టు సిరీస్ గెలవలేదు. సిరీస్‌పై ఆశలు నిలవాలంటే ఆజట్టు ఈ ఢిల్లీ టెస్టులో గెలవాలి.






### వుమన్‌ప్రీమియర్ వేలం నిర్వాహకురాలు
# మల్లికాసాగర్‌కు ప్రశంసల వెల్లువ

ముంబయి: భారత మహిళాక్రికెట్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారంచుడుతూ మహిళాప్రీమియర్‌లీగ్ వేలం విజయవంతంచేసింది బిసిసిఐ. తొలిసారిగా జరిగిన ఈ వేలంలో మహిళాక్రికెటర్లకోసం ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. ఈ వేలంలో ఒక మహిళప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేలం నిర్వాహకురాలు మల్లికా సాగర్ దేశఫ్రాంచైజీ క్రికెట్ చరిత్రలోనే ఒక మహిళ వేలం నిర్వహించింది. అందుకే ఆమె ఎంతోమందిని ఆకట్టుకుంది. క్రికెటర్లుసైతం ఈమె వేలం నిర్వహించిన తీరునుప్రశంసించారు. ముంబయికి చెందిన మల్లికాసాగర్ ఓ ఆర్ట్ కలెక్టర్. ఆధునిక సమకాలీన భారత కళాకృతుల కన్సల్టెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నారు. 48 ఏళ్ల మల్లిక క్రిస్టీస్ ఆక్షన్ హౌస్‌లో వేలం నిర్వాహకురాఇగా తన కెరీర్ ప్రారంభించారు. 2001లో తొలిసారి న్యూయార్క్‌లో మెడ్రన్ ఇండిన్ ఆర్ట్ వేలం నిర్వహించారు. అక్కడ భారత సంతతికి చెందిన తొలి మహిళా ఆక్షనీర్ ఈమే. ప్రస్తుతం ఆర్ట్ ఇండియా కన్సల్టెంట్ సంస్థ భాగస్వామిగా ఉన్నారు. క్రీడల్లో మల్లిక వేలంనిర్వహించడం కొత్తేమీకాదు. 2021లో ప్రొకబడ్డీ లీగ్‌వేలం నిర్వహించి విశేష ప్రశంసలు అందుకున్నారు. చక్రికెట్‌కు సంబంధించి వేలం నిర్వహణ మల్లికకు ఇదే మొదటిసారి. భారత టి20 లీగ్‌చరిత్రలో వేలం నిర్వహించిన తొలి భారతీయురాలుకూడా ఈమే. గతంలో ఐపిఎల్ లీగ్ వేలాన్ని రిచర్డ్ మ్యాడ్లీ, హ్యూగ్ ఎడ్మిడెస్‌వంటిప్రముఖులు నిర్వహించారు. అనుభవం లేకపోయినా అద్భుతంగానిర్వహించిందని ప్రశంసలు వచ్చాయి. వేలానికి ముందు ఆమెమాట్లాడుతూ కళాకృతుల వేలం, క్రీడావేలం పూర్తిగా విభిన్నం. అందుకే ఈ వేలం ప్రక్రియకు ముందు హ్యూగ్ ఎడ్మిడెస్ విడియోలుచూసాను. ఎంతోకాలంగా ఆయన ఐపిఎల్‌వేలం నిర్వహిస్తున్నారు. ఈ విడియోలు చాలా ఉపకరించాయన్నారు. ఇక వుమన్‌లీగ్‌ఋంచి స్పందిస్తూ ఈనూతన అధ్యాయం చరిత్రసృష్టిస్తుందని చెప్పింది. ఈ లీగ్‌మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని ఆటలను కెరీర్‌గా ఎంచుకునే స్ఫూర్తిని రగిలిస్తుందన్నారు.

# ఫుట్‌బాల్‌మ్యాచ్‌లోనే ప్రాణాలొదిన గోల్‌కీపర్

**బ్రస్సెల్స్:** ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఘోరవిషాదం నెలకొంది. లైవ్‌మ్యాచ్‌లోనే గోల్‌కీపర్‌ప్రాణాలు వదిలాడు. పెనాల్టీకిక్‌ను సేవ్‌చేసిన గోల్‌కీపర్ ఆమరుక్షణమే ప్రాణాలు వదలడం అభిమానులను కలిచివేసింది. బెల్జియంలో జరిగిన ఈఘటన అత్యంత విషాదంగా ముగిసింది. బ్రెజిల్‌కు చెందిన సకండ్‌ప్రావిజినల్ డివిజన్ వెస్ట్‌బ్రాంబట్‌లో వింకిల్‌స్పోర్ట్‌బి జట్టుకు ఆర్నే ఎస్ప్లీల్‌గోల్‌కీపర్‌గా పనిచేస్తున్నాడు. వెస్ట్రోజెబ్కేతో మ్యాచ్‌లో వింకిల్‌స్పోర్ట్స్ జట్టు 2:1తో ఆధిక్యంలో ఉంది. రెండోసగం మరికాసేపట్లో ముగుస్తుందనడా వెస్ట్రోజెబ్కేకు పెనాల్టీకిక్ లభించింది. అయితే గోల్‌కీపర్‌గా తనబాధ్యతను సమర్థవంతంగానిర్వహించిన ఆర్నే స్పిల్ పెనాల్టీకిక్‌ను అడ్డుకున్నాడు. పెనాల్టీకిక్‌ను అడ్డుకున్న మరుక్షణమే గ్రౌండ్‌పై కుప్పకూలాడు. ఎమర్జన్సీ సర్వీస్‌సిబ్బంది ఆతడిని ఆసుపత్రికి తరలించినప్పటికీ హార్ట్ ఫెయిల్యూర్‌తో అప్పటికే మరణించినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ వార్త వింకిల్‌స్పోర్ట్స్‌క్లబ్‌లో విషాదం నింపింది.


## వందోటెస్టుకు అడుగుదూరంలో పుజారా



**ముంబయి:** టీమిండియా టెస్ట్‌క్రికెటర్ నయావాల్ ఛతేశ్వర్‌పుజారా అరుదైన క్లబ్‌లే చేరేందుకు అడుగుదూరంలోనే ఉన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోభాగంగాఈనెల 17నుంచి ఢిల్లీలోప్రారంభం కానున్న రెండో టెస్ట్ పుజారా కెరీర్‌లో వందో టెస్టు మ్యాచ్‌కానుంది. భారత్ తరపునఇప్టపివరకూ 100 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన ఘనత కేవలం 12మంది క్రికెటర్లకు మాత్రమే దక్కింది. ఆసీస్‌తో రెండో టెస్ట్‌లో పక్కాగాతుదిజట్టులో ఆడే పుజారా ఈ అరుదైన క్లబ్‌లోచేరే 13వ క్రికెటర్‌గా నమోదవుతున్నాడు. ప్రస్తుతంటెస్ట్‌క్రికెట్ ఆడుతున్న భారత ఆటగాళ్లలో కేవలం కోహ్లీ మాత్రమే 100 టెస్టుల మైలురాయిని అధిగమించాడు. ఇప్పటలివరకూ 105 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 99 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన పుజారా 44.16 సగటున 3 డబుల్‌సెంచరీలు, 19 సెంచరీలు, 34 అర్ధసెంచరీలసాయంతో 7021 పరుగులుచేసాడు. టెస్ట్‌లతోపాటు ఐదు వన్డేలు ఆడినపుజారా 10.2 సగటున 51 పరుగులుచేసాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆశాజనకంగా లేదు. ఐపిఎల్‌లాంటి పాపులర్‌లీగ్‌లోను అంతంతమాత్రంగానే సాగింది. 2010లో ఆస్ట్రేలియాపైనే అరంగేట్రంచేసిన పుజారా అదే జట్టుపై తన వందోటెస్టు ఆడటం కూడా యాధృచ్ఛికంగా జరుగుతోంది.

# అదానీ సంపదపై హిండెన్‌బర్గ్ ప్రకంపనలు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ప్రకంపనలతో అదానీ గ్రూప్ ఇన్వెస్టర్ల సంపద రోజురోజుకు ఆవిరైపోతూ వస్తోంది. జనవరి నుంచి అదానీ గ్రూప్ మార్కెట్ విలువలో 10 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. ఒక్కరోజే రూ.51,610 కోట్లను కోల్పోవడం విశేషం. సోమవారం ఒక్కరోజు పతనంతో గ్రూప్ మార్కెట్ విలువ 8.98 లక్షల కోట్ల రూపాయలకు పడిపోయింది. హిండెన్‌బెర్గ్ సంచలన ఆరోపణలతో జనవరి 24న ప్రారంభమైన మోల్ట్‌డౌన్, గ్రూప్ మార్కెట్ విలువ నుంచి 10.2 లక్షల కోట్ల రూపాయలు లేదా 53శాతం తుడిచి పెట్టుకు పోయింది. మరో వైపు అదానీ గ్రూప్ చైర్మన్, గౌతమ్ అదానీ ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 24వ స్థానానికి దిగజారారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ఫిబ్రవరి 14 నాటికి అదానీ నికర విలువ 52.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, నికర విలువ 53 బిలియన్ డాలర్లుగా ఉంది. గ్లోబల్ ఇండెక్స్ ప్రొవైడర్ ఎంఎస్‌సిఐ గత వారం చివరిలో దాని



## బిలియనీర్ ఇండెక్స్‌లో 24వ ర్యాంకు

గ్లోబల్ ఇండెక్స్‌లలో భాగమైన కొన్ని గ్రూప్ కంపెనీల వెయిటింగ్‌లను తగ్గించడం, అలాగే గ్రూప్ తన క్యాపెక్స్ ప్లాన్‌లను తగ్గించాలని యోచిస్తున్న తాజా నివేదికల తర్వాత ఈ నష్టాలు సంభవించాయి. ఇప్పటికే హిండెన్‌బర్గ్ ఆరోపణలను తిప్పి కొట్టిన అదానీ గ్రూప్ కొన్ని కంపెనీల స్వతంత్ర ఆడిట్‌ల కోసం అకౌంటెన్సీ సంస్థ గ్రాంట్ థోర్న్టన్‌ను నియమించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అదానీ మాత్రంఇన్వెస్టర్లకు భరోసా ఇస్తున్నారు. తమ వ్యాపార ప్రణాళికలకు అవసరమైన నిధులు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. వాటాదారులకు మంచి రాబడులే అందించగలమంటూ ధీమా వ్యక్తం చేసింది. వృద్ధి లక్ష్యాలు, పెట్టుబడులను కుదించుకుంటున్నట్లు వస్తున్నవార్తలను గ్రూప్ అధికార ప్రతినిధి ఖండించారు. ప్రస్తుత మార్కెట్ కుదుటపడిన తర్వాత గ్రూప్‌లోని ప్రతీ సంస్థ తన వ్యూహాల సమీక్ష చేపడుతుందని చెప్పారు.




# తగ్గిన టోకు ధరల ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** దేశంలో టోకు ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. డిసెంబర్‌లో 4.95 శాతంగా ఉన్న ఈ ద్రవ్యోల్బణం జనవరిలో 4.73 శాతానికి చేరింది. మినరల్ ఆయిల్స్, కెమికల్స్ అండ్ కెమికల్ ప్రొడక్ట్స్, టెక్స్‌టైల్స్, క్రూడాయిల్ పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్ ధరలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమైంది. గతేడాది జనవరిలో టోకు ద్రవ్యోల్బణం 13.68 శాతంగా ఉంది. ఈ మేరకు రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలను వెలువరించిన మరుసటి రోజే జాతీయ గణాంక కార్యాలయం ఈ గణాంకాలను వెల్లడించింది. ఓ వైపు రిటైల్ ద్రవ్యోల్బణం పెరగ్గా, టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టం విశేషం. అయితే జనవరిలో ఆహార పదార్థాల ధరలు మాత్రం డిసెంబర్‌లో మైనస్ 1.25 శాతం నుంచి 2.38శాతానికి పెరగడం విశేషం. పప్పుల ధరలు 2.41 శాతం పెరగ్గా, కూరగాయల ధరలు 26.48 శాతం, నూనె గింజల ధరలు 4.22 శాతం మేర పడిపోయాయి. ఇంధన, విద్యుత్ ద్రవ్యోల్బణం 18.09 శాతం నుంచి 15.15శాతానికి తగ్గుముఖం పట్టడం విశేషం. తయారీ వస్తువుల ధరలు కూడా 3.37 శాతం నుంచి 2.99 శాతానికి తగ్గుముఖం పట్టాయి. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ ఆర్‌బిఐ నియంత్రిత లక్ష్య శ్రేణి ఎగువకు చేరి జనవరిలో 6.52శాతంగా నమోదైంది. ఇది మూడు నెలల గరిష్టస్థాయి. 2022 అక్టోబర్‌లోని 6.77 శాతం తర్వాత ఇదే గరిష్టం.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 14:** రెండో రోజుల వరుస నష్టాలకు మంగళవారం బ్రేక్ పడింది. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే తీరును కనబరచి చివరికి లాభాల్లో ముగిసాయి. మరోవైపు గత నెల టోకు ద్రవ్యోల్బణం జనవరి 2021 నాటి స్థాయికి తగ్గడం కూడా సూచీల సెంటిమెంటును బలపర్చింది. ఉదయం సెన్సెక్స్ 60,550.25 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై చివరికి 600.42 పాయింట్లు పుంజుకొని 61,032.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,840.35 పాయింట్ల ప్రారంభమై చివరికి 158.95 పాయింట్లు పెరిగి 17,929.85 వద్ద నిలిచింది. ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, విప్రో, మహీంద్రా అండ్ మహీం ద్రా, భారతీ ఎయిర్ టెల్ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్ టి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. స్పైస్‌జెట్ షేరు మంగళవారం ఇంట్రాడేలో దాదాపు 5 శాతం మేర క్షీణించింది. కళానిధి మారన్‌కు రూ.270 కట్లు చెల్లించాలని సుప్రీంకోర్టు స్పైస్‌జెట్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు చివరికి 4.71శాతం క్షీణించి రూ.33.40 వద్ద నిలిచింది.



# నిధుల వేటతో అదానీ ఇన్వెస్టర్లకు భరోసా

**ముంబై, ఫిబ్రవరి 14:** హిండెన్‌బెర్గ్ సంస్థ ఆరోపణలతో కుదేలవుతున్న అదానీ గ్రూప్, ఇన్వెస్టర్లలో విశ్వాస పునరుద్ధరణపై దృష్టిసారించింది. ఈ మేరకు తమ గ్రూప్‌లోని కొన్ని కంపెనీల స్వతంత్ర ఆడిట్‌కోసం అకౌంటెన్సీ సంస్థ గ్రాంట్ థోర్టన్‌ను నియమించింది. తద్వారా పెట్టుబడిదారులు, నియంత్రణా సంస్థలకు భరోసా ఇవ్వాలని భావిస్తోంది. తమ కంపెనీలు ఏ విషయాన్ని దాచిపెట్టలేదని 'రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా' సహా నియంత్రణా సంస్థలకు చూపించటమే ఆడిట్ ప్రాథమిక లక్ష్యమని కంపెనీ వర్గాలు తెలిపాయి. అలాగే అన్ని నిబంధనలు పాటించినట్లు చూపించాలని కూడా సంస్థ భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. నిధుల దుర్వినియోగం, స్వదేశీ నిధుల దారి మళ్లింపు, రుణాలను ఇతర అవసరాలకు వినియోగించడం వంటి ఆరోపణలపై ఆడిట్ ప్రధానంగా దృష్టిసారించనున్నట్లు తెలిపాయి. ఇప్పటికే తాము తనఖా పెట్టిన షేర్లలో కొన్నింటిని గౌతమ్ అదానీ విడిపించుకున్నారు. తాజాగా మరిన్ని నిధులు తీసుకొచ్చే కార్యక్రమంలో తలమునకలైనట్లు తెలుస్తోంది. గౌతమ్ అదానీతో పాటు గ్రూప్ సిఎఫ్‌ఒ జుగ్ షిందర్ సింగ్, ఇతర ఉన్నత స్థాయి ప్రతినిధులు అబుదాబి చేరుకుని అబుదాబి ఇంటర్నేషనల్ హోల్డింగ్ కార్ప్‌తో చర్చలు నిర్వహిస్తున్నట్లు ఈ వ్యవహారం గురించిన తెలిసిన వర్గాలు వెల్లడించాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్‌లోకి పెట్టుబడులు రాబట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత నెలలో అదానీ ఎంటర్ ప్రైజెస్ రూ.20వేల కోట్ల నిధుల సమీకరణ కోసం ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ చేపటడం తెలిసిందే. పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయినప్పటికీ, షేరు ధర భారీగా పడిపోవడంతో దాన్ని రద్దు చేసుకుంది. హిండెన్‌బెర్గ్ ఆరోపణల నేపథ్యంలో తాజా నిధులు సమీకరించడం ద్వారా ఇన్వెస్టర్లలో కంపెనీ పట్ల నమ్మకాన్ని తిరిగి కల్పించేందుకు గౌతమ్ అదానీ చర్యలు ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఎంత మొత్తం పెట్టుబడులు రాబట్టేది ఇంకా తేలలేదని, చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపాయి. చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని, ఇవి పెట్టుబడుల సమీకరణకు దారితీయవచ్చు లేదా సఫలం కాకపోవచ్చని పేర్కొన్నాయి. ఇటీవల రద్దయిన అదానీ ఎంటర్ ప్రైజెస్ ఎఫ్‌పిఒలోనూ ఐఎహెచ్‌సి పాల్గొనడం విశేషం. ఇప్పటికే అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో ఈ సంస్థకు కొన్ని వాటాలు కూడా ఉన్నాయి. వృద్ధి లక్ష్యాలు, మూలధన వ్యయాల్లో కోత విధించొచ్చన్న వార్తలను అదానీ గ్రూప్ కొట్టిపారేసింది. ప్రాజెక్టులు ఆలస్యం అవ్వొచ్చు కానీ, వాయిదా పడడం లేదా విరమించుకోవడం జరగదని స్పష్టం చేసింది. సౌర విద్యుత్తు, హరిత హైడ్రోజన్, విమానాశ్రయాల విస్తరణ ప్రణాళికలు అనుకున్న సమయానికే పూర్తి అవుతాయని వివరించింది. అదానీ గ్రీన్‌కు తన మొత్తం రూ.22వేల కోట్ల బకాయిలను గడువు మార్చి 2025 లోగా తీర్చే సత్తా ఉందని బెర్న్‌స్టీన్ రీసెర్చ్ తెలిపింది.



# వాణిజ్యం

## క్షీణించిన నైకా నికర లాభం

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశంలో ఐపిఒగా వచ్చిన బ్యూటీ స్టార్టప్ నైకా చాలా సంచలనాలను సృష్టించింది. అయితే ఆ తర్వాత స్టాక్ విలువ క్షీణించడం గురించి ఇన్వెస్టర్లకు తెలిసిన విషయమే. ఈ క్రమంలో తాజాగా కంపెనీ తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఫల్గుణి నాయర్ నేతృత్వంలోని కంపెనీ మిశ్రమ త్రైమాసిక ఫలితాలను నివేదించడంతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో ఎఫ్ఎస్ఎన్ ఇ-కామర్స్ వెంచర్స్ షేర్లు 5శాతం పడిపోయాయి. ఈ త్రైమాసికంలో కంపెనీ రూ.8.19 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే కాలంలో పోలిస్తే ఇది 70.67 శాతం తక్కువ కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఫలితాల తర్వాత స్టాక్ స్వల్ప నష్టాల్లో ట్రేడవుతోంది. అయితే ఈ క్రమంలో చాలా బ్రోకరేజ్ కంపెనీలు స్టాక్ టార్గెట్ ధర అంచనాలను తగ్గించాయి. అయితే రాన్ను కాలంలో స్టాక్ రూ.250 మార్కును తాకవచ్చని వారు భావిస్తున్నారు. ప్రస్తుత ధర కంటే ఇది దాదాపు 75శాతం కంటే ఎక్కువని చెప్పుకోవాలి. చాలా బ్రోకరేజ్ కంపెనీలు స్టాక్‌కు బై రేటింగ్ ఇస్తున్నాయి.

## లింక్డిన్‌లోనూ ఉద్యోగుల కోత!

**ముంబై, ఫిబ్రవరి 14:** ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో జరుగుతున్న ఉద్యోగుల తొలగింపుల పరంపర ఇంకా కొనసాగుతోంది. మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ లింక్డిన్‌లోనూ ఉద్వాసనల ప్రక్రియ మొదలైంది. రిక్రూట్‌మెంట్ విభాగానికి చెందిన ఉద్యోగుల్లో కొందరిని ఇంటికి పంపినట్లు తెలిసింది. మైక్రోసాఫ్ట్ ప్రకటించిన లేఆఫ్‌ల ప్రణాళికలో లింక్డిన్ కూడా చేరినట్లు తెలిసింది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలిసింది. ఎంత మందిని తొలగించిందీ అందులో పేర్కొనలేదు. దీనికి సంబంధించి లింక్డిన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో ఆదాయం తగ్గడంతో ఖర్చులను తగ్గించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా 10వేల మందిని తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. మొత్తం ఉద్యోగుల్లో 5శాతం మందిని తొలగిస్తున్నట్లు జనవరిలో వెల్లడించింది.

## అదానీ ఎంటర్ ప్రైజెస్ నికర లాభం రూ.820.06 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 14:** అదానీగ్రూప్‌లో ఫ్లాట్‌షిప్ కంపెనీ అయిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కోల్ ట్రేడింగ్, ఎయిర్ పోర్టుల వ్యాపారాన్ని కంపెనీ దీని కింద నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ మూడవ త్రైమాసికంలో మంచి పనితీరును కనబరచింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడవ త్రైమాసిక నికరలాభం రూ.820.06 కోట్లుగా నమోదైంది. దీనికి ముందు సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.460 కోట్లుగా ఉంది. 2021 డిసెంబర్ త్రైమాసిక సమయంలో కంపెనీ రూ.11.63 కోట్ల నికర నష్టాలను నమోదు చేసింది. యేడాది ప్రాతిపదికన కంపెనీ వ్యాపార ఆదాయం 42శాతం పెరగి రూ.26,612.23 కోట్లకు చేరుకుంది. 2021లో ఇదే కాలానికి ఆదాయం రూ.18,757.87 కోట్లుగా ఉంది. ఆర్థిక సంవత్సరం గడచిన తొమ్మిది నెల కాలానికి అదానీ ఎంటర్ ప్రైజెస్ నికర లాభం ఏకంగా 271శాతం పెరిగింది. దీంతో మూడు త్రైమాసికాలకు కలిపి నికర లాభం రూ.1,750 కోట్లుగా నమోదైంది. మంచిరియల్ హెచ్ఎఎం ప్రాజెక్ట్ కోసం రోడ్‌బిజినెస్ మూడవతాత్కాలిక కోడ్‌ని సాధించగా, వాటర్ బిజినెస్‌రూ.3,246 కోట్ల విలువైన సిపిసి ప్రాజెక్ట్‌ను పొందినట్లు కంపెనీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో స్వల్ప లాభాల్లో ఈ షేరు ట్రేడయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14